


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :88 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 20 - నవంబర్- 2025

## హిడ్మా కోరితే నేనే సరెండర్ చేయించేవాడిని



- హిడ్మాను చంపి ఎన్‌కౌంటర్ అంటున్నారు... ఎమ్మెల్యే కూనంనేని సంచలన ఆరోపణ
- మావోయిస్టు ఎన్‌కౌంటర్లపై న్యాయపోరాటం చేస్తామని వెల్లడి
- దండకారణ్యంలోని ఖనిజాల కోసమే ఈ హత్యలు అని ఆరోపణ

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత... బంగ్లాదేశ్ కీలక నిర్ణయం

- షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన ట్రైబ్యునల్
- రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేలా సన్నాహాలు చేపట్టిన బంగ్లాదేశ్
- బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు



ఢిల్లీ: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. మానవత్వం మరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది

### కోయంబత్తూరులో ప్రధాని మోదీ

- కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ భావోద్వేగం
- పీఎం కిసాన్ నిధులు విడుదల
- తమిళ భాషను ప్రశంసించిన ప్రధాని



ఢిల్లీ : తాను చిన్నతనంలోనే తమిళ భాష నేర్చుకుని ఉండాల్సింది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో బుధవారం జరిగిన దక్షిణ భారత సేంద్రియ రైతుల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఓ రైతు నాయకుడి తమిళ ప్రసంగం తనను ఎంతగానో ఆకట్టుకుందని, మిగతా..2లో

## సౌదీ మృతుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలి



- సౌదీ బాధితుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్
- ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా వెంటనే అందించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ : సౌదీ అరేబియాలో జరిగిన దురదృష్టకర ఘటనలో మరణించిన వారి కుటుంబాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈరోజు పరామర్శించారు. హైదరాబాద్ జిల్లా నటరాజ

## మహిళల ఆత్మగౌరవానికి కోటి చీరలు

- మహిళల ఆత్మగౌరవానికి కోటి చీరలు అందజేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.
- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విడతల వారీగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తామని తెలిపారు.
- దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని
- కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం.



హైదరాబాద్, నవంబరు18 : కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలను అందజేస్తామని పేర్కొన్నారు. దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇవాళ(బుధవారం) ఇందిరమ్మ చీరల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు చీరలను అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**ఇందిరమ్మకే సాధ్యం..**

బ్యాంకుల జాతీయకరణ, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తీసుకువచ్చి పేదలకు భూములు పంచినా, పేదలకు ఇండ్లు కట్టించినా మిగతా..2లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసు



- తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జ్‌లతో సమావేశం
- కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు.

## విశాఖపట్నం సమీపంలో ఎక్స్‌ప్రెస్ రైలుకు తప్పిన ప్రమాదం

- పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన
- విద్యుత్ లైన్ పనులు జరుగుతుండగా పక్కకు ఒరిగిన స్తంభం
- పైలట్ అప్రమత్తమై రైలు నిలిపివేయడంతో తప్పిన ప్రమాదం
- స్తంభం ఒరిగిన ఘటనలో పలువురికి గాయాలు



విశాఖపట్నం : విశాఖపట్నం సమీపంలో టాటానగర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలోకి రాగానే, విద్యుత్ లైన్ పనులు జరుగుతుండగా ఒక కరెంట్ పోల్ ఒక్కసారిగా పక్కకు ఒరిగింది. అదే సమయంలో ఆ ట్రాక్‌పైకి టాటానగర్ ఎక్స్‌ప్రెస్ వస్తుండటంతో, లోకో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి రైలును నిలిపివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. మిగతా..2లో

## ఈసీపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖుల లేఖ

- లేఖపై సంతకం చేసిన వారిలో రిటైర్డ్ న్యాయమూర్తులు,
- మాజీ అధికారులు, సైనికాధికారులు, రాయబారులు
- సొంత రాజకీయాల కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం
- అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్న ప్రముఖులు

ఢిల్లీ : భారత ప్రజాస్వామ్యం, దాని మూల స్తంభాలపై దాడి జరుగుతోందంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖులు లేఖ రాశారు. ఓట్ల చోరీ జరుగుతోందని కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆయన విధానాలను విమర్శిస్తూ ఈ లేఖ వెలువడింది. ఈ లేఖపై 16 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 123 మంది మాజీ అధికారులు, 133 మంది మాజీ సైనికాధికారులు, 14 మంది మాజీ రాయబారులు సంతకాలు చేశారు. ప్రజాస్వామ్యం, మిగతా..2లో



## 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లే లక్ష్యం



- రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.
- రైతులు కష్టించి పండించిన ప్రతి గింజను కొంటామని స్పష్టం చేశారు.


కృష్ణా జిల్లా, నవంబర్ 19: జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరంలోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్ ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. మిగతా..2లో

## భారత్, రష్యాలది దశాబ్దాల స్నేహం

భారత్, రష్యా దేశాల మధ్య దశాబ్దాలుగా స్నేహబంధం కొనసాగుతున్నదని... తెలంగాణలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు రష్యా బృందం ఆసక్తి చూపడాన్ని తమ ప్రభుత్వం మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం సాయంత్రం ప్రజాభవన్ లో గ్లోబల్ ట్రేడ్, టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (జీటీటీసీఐ), వీటీబీ రష్యన్ బ్యాంక్ ప్రతినిధులతో చర్చించారు. వ్యవసాయం, విద్యుత్తు, టెక్నాలజీ రంగాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ఎంతో ముందంజలో ఉందని డిప్యూటీ సీఎం రష్యా ప్రతినిధి బృందానికి తెలిపారు.

సోయాబీన్ పంట కొనడంలేదని కన్నీరు పెట్టుకున్న రైతన్న !

ఒక సీజన్లో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో నిలిచిందన్నారు. ఫార్మా, ఐటీ రంగాలకు రాష్ట్రం హబ్ గా నిలిచిన విషయాన్ని లెక్కలతో సహా డిప్యూటీ సీఎం వివరించారు. మైనింగ్ రంగంలోనూ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. వందేళ్ల చరిత్ర ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి... 45 వేల మంది ఉద్యోగులతో కొనసాగుతోందన్నారు. సింగరేణి సంస్థ



విస్తరణలో భాగంగా క్రిటికల్ మినరల్ మైనింగ్ దిశగా ముందుకు సాగుతున్న విషయాన్ని వివరించారు.

ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం నొక్కేస్తోంది.. కల్వకుంట్ల కవిత ఫైర్

డిఫెన్స్ రంగంలో హైదరాబాద్ టాప్ లో ఉంది

డిఫెన్స్ రంగంలోనూ హైదరాబాద్ దేశంలోనే ముందంజలో ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామం లాంటిదని వెల్లడించారు. వ్యవసాయం, విద్యుత్, డిఫెన్స్, సహకారం బ్యాంకు రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని రష్యా బృందానికి వెల్లడించారు. రాష్ట్రంలో మంచి వాతావరణం, పరిశ్రమలు నెలకొల్పడానికి అవసరమైన భూమి, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, పెద్ద సంఖ్యలో ఇంజనీరింగ్ కళాశాలలు, మంచి నైపుణ్యం ఉన్న చౌకగా లభించే మానవ వనరులు ప్రత్యేకమన్నారు. 1940 నుంచి ప్రభుత్వ రంగ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా కొనసాగుతుందని, వ్యూహాత్మకంగా హైదరాబాద్ సురక్షిత ప్రాంతమని వెల్లడించారు. దృఢమైన సహకార బ్యాంకు వ్యవస్థలో టెక్నాలజీ, పెట్టుబడులకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.

మారుతున్న జీవన శైలికి అనుగుణంగా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ

వివిధ శాఖల అధికారులతో కూర్చుని చర్చించి మెరుగైన ఒప్పందాలు జరిగేలా ముందుకు వెళ్లాలని,

## పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాలు పాల్గొన్న చంద్రబాబు, పవన్

- భూమిపై మనం చూసిన దైవ స్వరూపం సత్యసాయి బాబా అని కొనియాడిన చంద్రబాబు
- ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడని పేర్కొన్న పవన్



అమరావతి: విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన మనం చూసిన దైవస్వరూపం ఆయనని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. మానవసేవే మాధవసేవ అని

మొదటి పేజి తరువాయి

## అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు...
## రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అయిన నిధులు

ప్రతి రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ అయినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో, ఈ పథకంలోని కేంద్ర ప్రభుత్వ వాటా అయిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూర్ నుంచి విడుదల చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది. అప్పట్లోనే అన్ని ఏర్పాట్లను చేశారు. అలాంటి సేవా తత్పరత ఆయనది. సచిన్ తెందూల్కర్‌తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్రభావితం చేశారు. వారిలో ఐఏఎస్‌లు కూడా ఉండటం గమనార్హం. భవిష్యత్తులో సత్యసాయి స్ఫూర్తిని కొనసాగిస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. "అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో సత్యసాయిబాబా జన్మించడం ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. విదేశాల్లో చాలా మంది సత్యసాయి భక్తులను నేను చూశాను. సామాన్యుడికి తాగునీరు అందివ్వాలని సత్యసాయి ఎప్పుడూ ఆలోచించేవారు. ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడు సత్యసాయిబాబా. సచిన్ తెందూల్కర్‌తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్రభావితం చేశారు. భవిష్యత్తులో సత్యసాయి స్ఫూర్తిని కొనసాగిస్తాం"

## నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది

కానీ అది పూర్తిగా అర్థం కాకపోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. సదస్సులో రైతు నాయకుడు పీఆర్ పాండియన్ తమిళంలో ప్రసంగించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, "పాండియన్ ప్రసంగం తమిళంలో ఉండటం వల్ల అద్భుతంగా ఉంది. కానీ, అది నాకు పూర్తిగా అర్థం కాలేదు. ఇది చూశాక, చిన్నప్పుడే నేను తమిళం నేర్చుకుని ఉంటే బాగుండేదనిపించింది" అని పేర్కొన్నారు. ప్రధాని వ్యాఖ్యలకు సభకు హాజరైన రైతుల నుంచి పెద్దయెత్తున చప్పట్లు లభించాయి. పాండియన్ ప్రసంగాన్ని తనకు హిందీ లేదా ఇంగ్లీషులోకి అనువదించి ఇవ్వాలని గవర్నర్ ఆర్.ఎన్. రవిని కోరినట్లు తెలిపారు. ఇదే వేదికపై నుంచి ప్రధాని మోదీ 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' తాజా విడత నిధులను విడుదల చేశారు. "ఈ రోజు, దేశవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.18,000 కోట్లు జమ చేశాం. ఈ పథకం కింద ఇప్పటివరకు రూ.4 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతులకు అందించాం" అని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన కోయంబత్తూరు, ఇప్పుడు ప్రకృతి వ్యవసాయంలో నాయకత్వ స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రధాని ప్రశంసించారు. అనంతరం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా ఈ ఏడాది రైతులకు రూ.10,000 కోట్ల ప్రయోజనం చేకూరిందని, పశుపోషకులు, మత్స్యకారులు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో సాంకేతిక సమావేశాలు, ప్రదర్శనలు ఉంటాయి.

## విశాఖపట్నం సమీపంలో ఎక్స్‌ప్రెస్ రైలుకు తప్పిన ప్రమాదం

ఈ ఘటనలో విద్యుత్ స్తంభం పక్కకు ఒరిగిపోవడంతో అక్కడ పని చేస్తున్న నలుగురు కార్మికులు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైల్వే శాఖ వెంటనే స్పందించి పునరుద్ధరణ పనులు చేపట్టింది.

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత...
## బంగ్లాదేశ్ కీలక నిర్ణయం

గత సంవత్సరం దేశం విడిచిన షేక్ హసీనా, మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌ను అభ్యర్థించడానికి బంగ్లాదేశ్ ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేస్తున్నారని బంగ్లాదేశ్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' నివేదించింది. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇదివరకే ఇంటర్‌పోల్‌కు అరెస్టు వారెంటుతో పాటు దరఖాస్తు సమర్పించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. గత సంవత్సరం జరిగిన రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి వచ్చి ఢిల్లీలో గుర్తు తెలియని ప్రాంతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది.

## హిడ్మా కోరితే నేనే సరెండర్ చేయించేవాడిని

ఢిల్లీ : మావోయిస్టు నేత హిడ్మాను చంపి, దానిని ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తున్నారని తెలంగాణ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంచలన ఆరోపణలు చేశారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు. "హిడ్మా కోరి ఉంటే నేనే స్వయంగా డీజీపీకి సరెండర్ చేయించేవాడిని. కానీ అతన్ని చంపేసి ఎన్‌కౌంటర్ అంటున్నారు" అని కూనంనేని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల పక్షాన న్యాయపోరాటం చేస్తామని, ఈ అంశంపై చర్చించేందుకు గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలు తెలుసుకోవాలి కానీ, ఇలా చంపడం సరికాదని విమర్శించారు. 2026 మార్చి నాటికి మావోయిజం లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడాన్ని తప్పుబట్టారు. "ఇదేమైనా యుద్ధమా?" అని ప్రశ్నించారు. దండకారణ్యంలోని విలువైన ఖనిజ సంపద కోసమే ప్రభుత్వం మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని హతమారుస్తోందని ఆయన ఆరోపించారు. ఏకపక్ష కాల్పులను కూడా బండి సంజయ్ ఎన్‌కౌంటర్‌గా చెప్పడం దారుణమని మండిపడ్డారు. హింసను వీడి, శాంతియుత పరిష్కారాల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని కూనంనేని సూచించారు.

## 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లే లక్ష్యం

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తున్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు. దీని వల్ల రైతులను దళారీ వ్యవస్థను కాపాడగలుగుతున్నామని వెల్లడించారు. అకాల వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## సౌదీ మృతుల కుటుంబ సభ్యుల కోసం
## ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలి

నగర్‌లోని బాధితుల ఇళ్లకు వెళ్లి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, సౌదీ ఘటన అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధితుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మృతుల కుటుంబ సభ్యులు సౌదీ అరేబియాకు వెళ్లాల్సిన అవసరం ఉన్నందున, వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని వీలైనంత త్వరగా బాధితుల కుటుంబాలకు అందజేయాలని కవిత విజ్ఞప్తి చేశారు. బాధితులకు అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆమె అన్నారు.

## మహిళల ఆత్మగౌరవానికి కోటి చీరలు

అది ఇందిరమ్మకే సాధ్యమైందని గుర్తుచేశారు. పాకిస్థాన్‌తో భారతదేశానికి యుద్ధం జరిగిన సమయంలో ధీటుగా నిలబడి ఎదుర్కొన్న ధీశాలి ఇందిరమ్మ అని కీర్తించారు. దేశానికి బలమైన నాయకత్వం అందించిన ఘనత ఇందిరాగాంధీదని ప్రశంసించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. మహిళలకు పెట్రోల్ బంకులు ఇచ్చి ప్రోత్సహించామని వివరించారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

### ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇళ్లు..

'మా ప్రభుత్వంలో మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. ఇందిరమ్మ జయంతి రోజున ప్రారంభించిన ఈ కార్యక్రమం డిసెంబర్ 9వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తాం. అలాగే, మార్చి 1వ తేదీ నుంచి 8వ తేదీ మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేస్తాం. ఈ విషయంలో మహిళలు ఆందోళన చెందొద్దు.. ప్రతీ ఆడబిడ్డకు చీరను అందిస్తాం. మొదటి విడతలో 65 లక్షల చీరలు పంపిణీ చేస్తాం. చీరల ఉత్పత్తికి సమయం పడుతున్న నేపథ్యంలో రెండు విడతలుగా చీరలను పంపిణీ చేస్తున్నాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాలు - పాల్గొన్న చంద్రబాబు, పవన్

మొదటి పేజి తరువాయి

ప్రపంచమంతా ప్రేమను పంచిన మహానుభావుడు సత్యసాయి బాబా అని తెలిపారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. దాదాపు 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలి: అంతేకాకుండా దాదాపు 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని చంద్రబాబు తెలియజేశారు. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు అన్నారు.



బాబా శతజయంత్యుత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు, పవన్

"మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. దాదాపు 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. దాదాపు 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. భూమిపై మనకు తెలిసిన మనం చూసిన దైవస్వరూపం సత్యసాయి. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి.సత్యసాయి చూపిన మార్గంలో అందరూ ముందుకెళ్లాలి". -చంద్రబాబు,సీఎం విదేశాల్లో సైతం సత్యసాయి భక్తులను చూశానన్న పవన్: ప్రపంచానికి వెలుగులిచ్చే అరుదైన, ఆధ్యాత్మిక శక్తి సత్యసాయి అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అత్యంత వెనకబడిన అనంతపురం జిల్లాలో ఆయన పుట్టడం ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. విదేశాల్లో చాలా మంది సత్యసాయి భక్తులను చూశానని పవన్ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడని పవన్ వెల్లడించారు. సామాన్యుడికి తాగునీరు అందివ్వాలని సత్యసాయి ఆలోచించారని పవన్ గుర్తు చేశారు. జల్‌జీవన్ మిషన్ తరహాలో ఆయన

## ప్రకృతి వ్యవసాయంలో గ్లోబల్ హబ్‌గా భారత్

### తమిళనాడు పర్యటనలో ప్రధాని మోదీ- 21వ విడుత పీఎం కిసాన్ నిధులను విడుదల

ఢిల్లీ : ప్రకృతి వ్యవసాయంలో భారత్ ప్రపంచానికి హబ్‌గా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది స్వదేశీ విధానమని, సంప్రదాయంగా వస్తోందని మోదీ వివరించారు. రైతులు ఏడాదికి ఒక ఎకరం చొప్పున క్రమంగా ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని పిలుపునిచ్చారు. అలాగే రైతులు చేతులెత్తి తమ టవల్?ను ఊపుడం చూస్తే బిహార్? గాలులు తన కంటే ముందే తమిళనాడులో వీచినట్లుగా ఉందని అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ, పీఎం- కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేశారు. దీంతో దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమకానున్నాయి. 'వాతావరణ మార్పులు, నేల సారం సమస్యలకు ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడే పరిష్కారం. అధిక రసాయనాలు, పురుగుమందుల వాడకంతో నేలసారం బాగా దెబ్బతింటోంది. మిల్లెట్స్ సూపర్ ఫుడ్. వాటిని రైతులు సాగు చేయాలి. గత 11 ఏళ్లలో వ్యవసాయ రంగంలో భారీగా మార్పులు జరిగాయి. వ్యవసాయ ఎగుమతులు దాదాపు రెండింతలయ్యాయి. వ్యవసాయాన్ని ఆధునికత దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రైతులకు సహాయం చేయడానికి అన్ని మార్గాలను విస్తృతంగా ప్రారంభించింది. రాబోవు సంవత్సరాల్లో భారత




వ్యవసాయ రంగంలో అనేక భారీ మార్పులను చూడనున్నాం. ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ హబ్‌గా మారే దిశలో భారత్ పయనిస్తోంది. మన జీవవైవిధ్యం కొత్త రూపు సంతరించుకుంటోంది. దేశ యువత వ్యవసాయాన్ని ఆధునికమైన, విస్తృతి కలిగిన అవకాశంగా చూస్తున్నారు. దీనివల్ల దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుంది.' అని ప్రధాని మోదీ అన్నారు. దక్షిణ భారత సహజ వ్యవసాయ సమ్మిట్‌ను అద్భుతంగా నిర్వహించినందుకు తమిళనాడు రైతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ప్రధాని మోదీ. 'ప్రదర్శనను చూశా. అనేక మంది రైతులతో మాట్లాడే అవకాశం వచ్చింది. మెకానికల్ ఇంజినీరింగ్, పిహెచ్‌డీ పూర్తి చేసి వ్యవసాయం చేస్తున్నవారు, నాసా నుంచి బయటకు వచ్చి వ్యవసాయం చేస్తున్నవార. అందరూ యువతను శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాలేకపోయి ఉంటే నా జీవితంలో చాలా విషయాలు కోల్పోయే ఉంటాను. ఇక్కడికివచ్చి ఎంతో నేర్చుకున్నాను. తమిళనాడు రైతుల ధైర్యానికి, మార్పును స్వీకరించే శక్తికి సెల్యూట్ చేస్తున్నా' అని ప్రధాని మోదీ అన్నారు. అంతకుముందు కోయంబత్తూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలుత రోడ్ షో నిర్వహించారు. అనంతరం దక్షిణ భారతదేశ ప్రకృతి వ్యవసాయ సదస్సును ఆయన ప్రారంభించారు. సదస్సులో స్టాళ్లను పరిశీలించిన మోదీ, రైతులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులు, పండించిన పంటలను పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడిన ఆయన ప్రకృతి వ్యవసాయం గురించి ఆరా తీశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పీఎం కిసాన్ 21వ ఇన్‌స్టాల్‌మెంట్ నిధులను ప్రధాని విడుదల చేశారు. 2019 ఫిబ్రవరి 24న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ప్రారంభమైంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతులకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో నిధులు విడుదలయ్యాయి. రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు ఈ పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

## ఈసీపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖుల లేఖ

మొదటి పేజి తరువాయి

దాని పునాదులపై దాడి జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్‌పై పదేపదే దాడి చేస్తూ, ఓట్ల చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెబుతూ నమ్మశక్యం కాని, అభ్యంతరకర భాషను ఉపయోగిస్తున్నారని వారు విమర్శించారు. ఈసీలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరినీ వదిలిపెట్టబోమని బెదిరింపులకు పాల్పడటం సరికాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను విమర్శించడాన్ని వారు ఖండించారు. ఎస్ఐఆర్?పై ఈసీ ఇప్పటికే వివరణ ఇచ్చిందని, సుప్రీంకోర్టు కూడా దీనిపై మార్గదర్శకాలు జారీ చేసిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రక్రియలో అనర్హులను తొలగించి, కొత్తగా అర్హత కలిగిన ఓటర్లను చేర్చడం మాత్రమే జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వస్తే రాహుల్ గాంధీ ఈసీపై ఆరోపణలు చేయడం లేదని, వ్యతిరేకంగా వస్తే మాత్రం ఈసీని విలన్‌గా చిత్రీకరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు రాజ్యాంగ ప్రక్రియను గౌరవించాలని, నిరాధారమైన



ఆరోపణలు చేయడం మానుకుని, విధానపరమైన ప్రకటనలతో పోటీ పడాలని వారు ఆ లేఖలో సూచించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఎలా గెలిచిందో
## రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్




సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు.

### మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారు : హరీశ్‌రావు

హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోయినా తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. త్వరలోనే మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కేటీఆర్, తలసాని సహా తామంతా కలిసి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జీహెచ్‌ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## పాల వ్యాపారంతో ఏటా రూ.1.5 కోట్లు సంపాదన- ఆ రైతు కుటుంబం ఎలా సక్సెస్ సాధించిందంటే?

ప్రేమతో ఇంటిపై గోమాత విగ్రహం ఏర్పాటు- పాడి రైతులకు ఆదర్శంగా సావంత్ ఫ్యామిలీ!

కొల్హాపూర్‌లోని ఓ కుటుంబం పాడి పరిశ్రమ ద్వారా ఏటా రూ.1.5 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని ఆర్జిస్తోంది. ఇలా తమ ఇంట లక్ష్మీదేవి కొలువు దీరి ఉండటానికి గోవులే కారణమని నమ్మిన ఆ కుటుంబం, వాటి మీద ప్రేమతో తమ ఇంటిపై గోమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుంది. కఠిన శ్రమ, దృఢ సంకల్పం, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విలువల మిళితమైన ఈ సక్సెస్ స్టోరీ మీ కోసం.

కూరగాయల వ్యాపారంలో నష్టం

మహారాష్ట్ర, కొల్హాపూర్?లోని నూల్?కు చెందిన అన్నదమ్ములు ప్రకాశ్ సావంత్?, బాలాసాహెబ్? సావంత్?. వీరిది ఉమ్మడి కుటుంబం. వీరికి కుటుంబ ఆస్తిగా 3 ఎకరాల పొలం వచ్చింది. దానిలో కూరగాయలు పండిస్తూ జీవనం సాగించేవారు. అయితే కాలం కలిసిరాక వారు కూరగాయల వ్యాపారంలో తీవ్రంగా నష్టపోయారు. దీనితో అప్పుల ఊబిలో పడి చాలా ఇబ్బందులు పడ్డారు. కానీ వారు ధైర్యాన్ని కోల్పోలేదు.

ఏటా రూ.1.5 కోట్ల ఆదాయం

2004లో కొంత డబ్బు అప్పుగా తీసుకుని 2 ఆవులను కొనుగోలు చేసి వ్యాపారం ప్రారంభించారు. మొదట్లో వారికి ఇది చాలా కష్టంగా అనిపించింది కానీ వెనుకడుగు వేయలేదు. 2010లో బ్యాంకు ఫైనాన్సింగ్? సహాయంతో వారు మరో 45 ఆవులను కొనుగోలు చేశారు. ఆధునిక గోశాలను నిర్మించారు. దృఢమైన సంకల్పంతో, శ్రమతో క్రమంగా అన్ని కష్టాలను అధిగమించి, వ్యాపారాన్ని అభివృద్ధి చేశారు. ఇప్పుడు వారి దగ్గర 108 జీవులు ఉన్నాయి. అందులో 80 ఆవులు, 20 దూడలు, 8 గేదెలు ఉన్నాయి. వారు రోజుకు 700 నుంచి 800 లీటర్ల పాలను సరఫరా చేస్తున్నారు. అది కూడా తమ సొంత



గజానన్ సహకార పాల సంస్థ ద్వారా కొల్హాపూర్? జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం(గోకుల్?)కు విక్రయిస్తున్నారు. మొత్తంగా చూసుకుంటే, ఏటా రూ.1.5 కోట్ల మేర సంపాదిస్తున్నారు. అంతేకాదు తమ విజయానికి కారణం గోమాతేనని వారు బలంగా నమ్ముతున్నారు.

సావంత్ కుటుంబానికి చెందిన డెయిరీ ఫామ్?

వీరిది ఉమ్మడి? కుటుంబం. సావంత్ ఫ్యామిలీలో మొత్తం 18 మంది సభ్యులు ఉన్నారు. అందరూ కలిసి తమ గోశాలలో పనిచేస్తారు. బయటి వ్యక్తులను ఎవరినీ వాళ్లు కూలీలుగా తీసుకోలేదు. ప్రకాశ్, బాలాసాహెబ్ సావంత్?లతో సహా వారి కుమారులు సంతోష్?, రిశికేశ్?, సుశాంత్, ప్రశాంత్? వారి భార్యలు రేవతి, శివానీ, ఐశ్వర్య, రాజశ్రీ అందరూ తెల్లవారు జూము నుంచి సాయంత్రం వరకు కలిసి పనిచేస్తారు. వాస్తవానికి సావంత్ అన్నదమ్ముల పిల్లలు అందరూ చదువుకున్నప్పటికీ, వారెవరూ బయట ఉద్యోగాలకు వెళ్లలేదు. కుటుంబం చేస్తున్న పాల వ్యాపారంలోనే వారూ కొనసాగుతున్నారు. వీరందరూ ఐక్యంగా పనిచేస్తుండడం వల్లనే పాల వ్యాపారంలో వారు గొప్పగా రాణిస్తూ ఏటా కోట్ల రూపాయలు గడిస్తున్నారు. పాల వ్యాపారంలో స్వావలంబనకు చిహ్నంగా నిలుస్తున్నారు.

సావంత్ కుటుంబం

భవనంపై గోమాత విగ్రహం ఏర్పాట

పాడి వ్యాపారంలో మంచి లాభాలు రావడంతో వారు ఇటీవలే విలాసవంతమైన పెద్ద భవనాన్ని నిర్మించారు. అంతేకాదు భవనంపై 6 అడుగులు ఎత్తు, 8 అడుగుల పొడవైన గోమాత విగ్రహాన్ని, పాల డబ్బాను ఏర్పాటు చేశారు. గోకుల్ షిర్గావ్?కు చెందిన ఓ కళాకారుడితో ఈ గోమాత ప్రతిరూపం ఏర్పాటు చేయించారు. తమకు అదృష్టాన్ని తెచ్చిన గోమాతకు కృతజ్ఞతగానే ఇలా చేసినట్లు సావంత్ అన్నదమ్ములు చెబుతున్నారు.

సొంత ఇంటిపై గోమాత విగ్రహం ఏర్పాటు

సావంత్ సోదరులు ఆధునిక పద్ధతిలో డెయిరీ నడిపిస్తున్నారు. గోశాలలో పాలు పితికే యంత్రాలను ఏర్పాటు చేశారు. అలాగే గోవుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచారు. గతంలో 25 లీటర్ల పాలు ఇచ్చే ఆవులు ఇప్పుడు ఏకంగా 40 లీటర్ల వరకు పాలు ఇస్తున్నాయని వారు చెబుతున్నారు. గోకుల్? దూద్? సంఘ్?తో వ్యాపార సంబంధాలు నెరపుతున్నారు. అంతేకాదు ఆవు పేడను కూడా అమ్ముతూ అదనపు ఆదాయం సంపాదిస్తున్నారు. అంతేకాదు ఎక్కువ పాలు ఇచ్చే ఆవుల నుంచి సంతానోత్పత్తి చేయించి, తమ గోశాలలోని జీవుల సంఖ్యను పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. పాల వ్యాపారంలో తమదైన రీతిలో దూసుకుపోతున్న సావంత్ కుటుంబానికి అనేక పురస్కారాలు లభించాయి. గోకుల దూద్? సంఘ్, జిల్లా పరిషత్ పశువర్ధక శాఖ, లయన్స్ క్లబ్, స్థానిక సంస్థల నుంచి వారు 'ఆదర్శ గోత', 'ఆదర్శ షేత్కారి', 'జిద్? పురస్కార్' మొదలై గౌరవ పురస్కారాలు పొందారు. ఈ విధంగా ఈ ఆదర్శ రైతు కుటుంబం పాడి రైతులందరికీ ఆదర్శప్రాయంగా, ప్రేరణగా నిలుస్తోంది.

అక్షర విజేత

గురువారం-20-నవంబర్- 2025

## పొదిల వారి వివాహ వేడుకకు డిప్యూటీ సీఎం కి ఆహ్వానం



**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్- శశికళ దంపతులు కుమార్తె వివాహ వేడుకకు రావలసిందిగా తెలంగాణ డిప్యూటీ సిఎమ్ దంపతులు మల్లు భట్టి విక్రమార్క- నందిని వార ల ను స్వయంగా హైదరాబాద్ ప్రజా భవన్ కు వెళ్లి కలిసి వివాహ వేడుకకు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించిన పొదిల రవికుమార్. ఈ నెల 26న లక్ష్మి గార్డెన్ ఖమ్మం లో జరిగే తన కూతురు వివాహ వేడుకకు తప్పనిసరిగా వచ్చి నూతన వధూవరులకు ఆశీస్సులు అందచేయవలసిందిగా మల్లు భట్టి విక్రమార్క దంపతులకు శుభలేఖ అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేందర్ మరియు ముదిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ పాల్గొన్నారు.

## 24న రామాలయం లో పూజా సామాగ్రి దుకాణం బహిరంగ వేలం

**అక్షర విజేత ఖమ్మం:-**ఖమ్మం నగరం ఇందిరానగర్ కాలనీ శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానం లో కొబ్బరి కాయలు, పూజసామాగ్రి అమ్ముకునే హక్కు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కు కోసం ఈ నెల 24 సోమవారం ఉదయం 10గంటలకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఈ. ఓ. వనం వెంకట నరసింహ రావు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనుటకు గాను, కొబ్బరికాయ లు అమ్ముకొను హక్కుపూజా సామాగ్రి అమ్ముకొను హక్కు కోసం రూ. 10,000/లు, కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకునే హక్కు కోసం రూ. 5000/ ( ధరావత్ ) చెల్లించాలన్నారు. బకాయిదారులు పాటలో పాల్గొనుటకు అనర్హులు అన్నారు. మిగిలిన షరతుల వివరాలకు ఆలయంలో సంప్రదించాలన్నారు. ఈ వేలం పాటను వాయిదా వేయుటకుగాని, రద్దు చేయుటకుగాని, లేదా నిలుపుదల చేయుటకు గాని దేవస్థానం వారికి అధికారం ఉందని పేర్కొన్నారు.

## భారత ఉక్కు మహిళ ఇందిరాగాంధీ : ఎమ్మెల్యే శ్రీగణేష్






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** భారతదేశానికి ఉక్కు మహిళగా,తొలి మహిళా ప్రధానిగా గుర్తింపు పొందిన నాయకురాలు ఇందిరా గాంధీ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలవేసి నివాళ్ళు అర్పించారు. ప్రధానమంత్రిగా ఈ దేశానికి ఎన్నో సేవలు చేశారని, భారతదేశం ఆహారాన్ని దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే లా తీర్చిదిద్దారని కొనియాడారు. పాకిస్తాన్ పై యుద్ధం చేసి బంగ్లాదేశ్ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించారని వెల్లడించారు. బ్యాంకులను జాతికి అంకితం చేసిన ఆమె పేద ప్రజలు బ్యాంకింగ్ సౌకర్యం కల్పించారాని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని వివరించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఫోర్ అధ్యక్షుడు సత్యనారాయణ, మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు భవాని, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, వార్డ్ 1 అధ్యక్షుడు మారుతి గౌడ్, వార్డ్ వన్ మహిళా అధ్యక్షురాలు గోమతి, వార్డ్ 4 అధ్యక్షుడు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్, బచ్చన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం- ఎమ్మెల్యే శ్రీగణేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఆటోలో ఆధారం చేసుకుని జీవనం సాగిస్తున్న డ్రైవర్లకు పరి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ నియోజకవర్గం జూబ్లీ బస్టాండ్ వద్ద దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతోత్సవాల పాల్గొన్న అనంతరం, ఆయన స్థానిక ఆటో డ్రైవర్లతో కాసేపు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి గూడును ఆయనకు వెల్లబోసుకోగా అండగా నిలుస్తాని హామీ ఇచ్చినట్లు ఆటో డ్రైవర్లు తెలిపారు. ప్రభుత్వమిచ్చిన హామీని నిలబెట్టుకొని తమను ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఉచిత బస్సు పథకంతో ఆటో సవారి నడవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాల నుండి వచ్చే ఆటలు సైతం తమ పొట్టను కొడుతున్న అని చెప్పి బోరున విలపించారు. ఓలా ఉబర్ క్యాబ్ సేవలు అందుబాటులోకి రావడంతో ఇబ్బందులు తప్పడం లేదని వారు వివరించారు. ఇక తమ సమస్యలకు పరిష్కారం చూపి తమను ఆదుకోవాలని చెప్పి ఆయనకు విజ్ఞప్తి చేశారు.

## దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కుమహిళ ఇందిరాగాంధీ

కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కుమహిళ ఇందిరాగాంధీ అని ఆమె ఆశయాలను ప్రతీఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. పేదరిక నిర్మూలనకు, మహిళల సంక్షేమానికి ఆమె తీసుకున్న నిర్ణయాలను వివరించారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల మధ్యే కన్ను మూశారని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ లు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, సుంకరి పండరీనాథ్, అనంగల్ల యాదయ్య, మేగవత్ మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చర్ల వెంకటేష్, కావలి బుగ్గరాములు, గుడిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, అంతటి రాజుగౌడ్, మాధగోని జంగయ్య గౌడ్, వెదిరే సికిందర్ రెడ్డి, రావుల రాఘవ, దాసరమోని అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, కంబాలపల్లి బుగ్గరాములు, బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, బుట్టి జంగయ్య, హెూటల్ శ్రీనివాస్, ఆర్ల శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ లో ఇందిరా గాంధీజయంతి వేడుకలు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.

ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి పాల్గొన్నారు.





**అక్షర విజేత ఖమ్మం:-** భారత దేశంలో తొలి మహిళా ప్రధాని గా ఇందిరా గాంధీ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ సేవలను కొనియాడారు. నాటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని అందులో భాగంగానే నేడు మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలకు మహిళా పేరుతోనే పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా ఇందిరమ్మ జయంతి సందర్భంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ,నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు,పుచ్చకాయల వీరభద్రం, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, జిల్లా కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,నగర కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్,గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, నూకారపు వేంకటేశ్వరరావు, కాళంగి కనకరాజు, జహీర్,జాకీర్ హుస్సేన్,యాసబోయిన శ్రీశైలం,రాంబాబు, కొంటెముక్కల నాగేశ్వరరావు, కిలారి అనిల్, భూక్యా సురేష్ నాయక్, వసీం,మహమూద్,బెజ్జం గంగాధర్, లింగాల రవికుమార్,జాని, ఫరీద్ ఖాద్రి, భవానీ, సుకన్య, లక్ష్మీ, ఉమాదేవి, శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి:ఎంపీడీవో శ్రీనివాస్,ఎంఈఓ మల్లేశం





**అక్షర విజేత బెల్లంపల్లి :** ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ మండల విద్యాధికారి మల్లేశం లు కోరారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయి 197వ జయంతి పురస్కరించుకొని నారీ యువశక్తి ఫోరం ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు ఝాన్సీ లక్ష్మీబాయి చరిత్రను తెలుసుకోవాలని,చరవాణికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం వైపు అడుగులు వేయాలని అన్నారు.ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ తంగళ్ళపల్లి పాఠశాలలో మండల స్థాయిలో హై స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన ఉపన్యాస పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఉపన్యాసం అంశం:డిజిటల్ యుగంలో మహిళ రక్షణ ప్రథమ బహుమతి సిహెచ్.అంజన శ్రీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ద్వితీయ బహుమతి ఫర్హానజి జడ్పిహెచ్ఎస్ తంగళ్ళపల్లి తృతీయ బహుమతి బి.సంజన సెయింట్ థెరిస్సా హై స్కూల్ వ్యాసరచనజి అంశం:ఆధునిక భారతదేశంలో మహిళల పాత్ర ప్రథమ బహుమతి ఈ.తేజస్విని జడ్పిహెచ్ఎస్ తాండూర్ ద్వితీయ బహుమతి సిహెచ్.గురుప్రియ జడ్పీహెచ్ఎస్ అచులాపూర్ తృతీయ బహుమతి బి.శ్రీజ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాక బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుష్మ,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ కవిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరం రవీందర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్కరాంచందర్, ఉపాధ్యాయులు జి.ప్రకాష్, జి.మీనా, పి.స్వప్న అశోక్, సాంబమూర్తి, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిర్లక్ష్యం కుల దురహంకారం వల్లే రాజశేఖర్ హత్య

కులాంతర వివాహ రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలి.

మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.

కేవీపీఎస్ జిల్లా వ్యాప్త ఆందోళనలు.

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్.



**అక్షర విజేత ఖమ్మం :** మొయినాబాద్, షాద్ నగర్ పోలీసుల నిర్లక్ష్యం కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయ క్రూరత్వానికి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్య జరిగిందనీ తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నిందితులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఒక ప్రకటనలో మనోహర్ మాట్లాడుతూ దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా సజీవదహనం చేయడం ఘోరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసులు దృష్టిలో ఉన్నప్పటికీ బాధితుడి కుటుంబాన్నే మోయినాబాద్ షాద్ నగర్ పోలీసులు బాధితులను బెదిరించడం, పెళ్లికి నిరాకరించడం జరిగిందన్నారు. వెంకటేష్(అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆసిఫాబాద్ లో శ్రావణి హత్య కూడా జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గాని ఈ వ్యవహారంపై స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిందితులను కఠినంగా శిక్షించకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడించడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రత్యేకంగా కులాంతర వివాహిత రక్షణ చట్టం కోసం నిర్వహించాలని డిమాండ్ చేశారు. హిందూ ధర్మం పేరుతో ప్రతీ రోజు మత విద్వేషాలు రెచ్చగొట్టే కేంద్రమంత్రి బండి సంజయ్ ఎల్లంపల్లిలో ఎర్ర రాజశేఖర్ ను ముస్లింలు క్రైస్తవులు చంపలేదని అగ్రకుల హిందువులు చంపితే దళితుడు మరణించారని చెప్పారు 142 కుల దురహంకార హత్యల్లో బిజెపి కేవలం ఒకే చోట మాత్రమే స్పందించిందన్నారు అక్కడ కూడా తమ రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టడం కోసమే ప్రయత్నం చేసిందని మిగతా 141 కుల దురహంకార హత్యల్లో నిందితుల తరపున బిజెపి నిలబడిందన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టును వెంటనే ఏర్పాటు చేసి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజువారీగా కుల దురహంకార హత్యలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. చట్టబద్ధంగా మేజర్ అయిన వారు వివాహం చేసుకుంటే కుల దురహంకారంతో హత్యలు చేయడమేమిటని ప్రశ్నించారు. అసిఫాబాద్ లో నిండు గర్భవతిని హత్య చేయటం, ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు షాద్ నగర్ లో సోదరుడిని చంపడం ఈ క్రూరత్వానికి ప్రభుత్వం పులిస్టాప్ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారం









**అక్షర విజేత గజ్వేల్ :** ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు. దోమలు, ఈగల విజృంభణ. మురుగు వాసన. విష కీటకాలు, సర్పాల సంచారం.ఇళ్ల ఎదుటే నిలుస్తున్న డ్రెయినేజీ నీరు. అందులో నిత్యం సంచరించే కుక్కలు,పందులు. వీటన్నింటి మధ్య కాలం వెళ్లదీస్తున్నారు. స్థానికులు ఈపరిస్థితి ఏ మారుమూల పల్లెటూరిదో కాదు. జగదేవపూర్ మండల కేంద్రంలోని 1,వ వార్డు 2 ,వ వార్డు లోనిధి. జగదేవపూర్ మండల కేంద్రంలోని 1,వ వార్డు 2 ,వ వార్డు లోనిధి పారిశుద్ధ్యం లోపించింది. గత 2 నెలల నుంచి పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో డ్రైనేజీ లో మురుగు నీటి నిల్వతో పాటు చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దోమల వృద్ధి చెంది స్థానిక ప్రజలు విష జ్వరంతో ఆస్పత్రి పాలవుతున్నారు. 1 వ వార్డు, 2 వ వార్డు కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం తో కాలువల్లో మురుగు నీరు నిల్వ పెరిగి అధ్వాన్నంగా మారాయి. వారం పది రోజుల ఒక్కసారి డ్రైనేజీలను శుభ్రం చేయాల్సి ఉన్నా.గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జీపీ అధికారులు స్పందించి కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కాలనీలో వేసిన చెత్త కుప్పలను పరిశుద్ధ్య కార్మికులు ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించాల్సి ఉంది. ప్రధాన కూడలిలలో పారిశుద్ధ్య కార్మికులు ట్రాక్టర్లతో చెత్తాచెదారాన్ని తీసుకెళు న్నారు. కానీ చిన్నచిన్న కాలనీలలో అంతంత మాత్రంగానే నిర్లక్ష్యంగా పంచాయతీ సిబ్బంది వదిలేస్తున్నారు. రోడ్డుపై చెత్తాచెదారాన్ని శుభ్రం చేసి డంపింగ్ యార్డ్ కు తరలించిన దాఖలు లేవు.ఈ కాలనీలో ప్రత్యేక అధికారి,పంచాయతీ కార్యదర్శులు సమయం కేటాయించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# యువత మాదక ద్రావ్యాల మత్తులో జీవితాన్ని చిత్తూ చేసుకుంటున్నారు

## డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్ ఇంచార్జి మిడతపల్లి గణపతి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశ భవిష్యత్ కు పునాదిగా నిలవాల్సిన యువత ఆల్కహాల్, మాదక ద్రావ్యాల మత్తులో జీవితాన్ని చిత్తూ చేసుకుంటున్నారని డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్ ఇంచార్జి మిడతపల్లి గణపతి అన్నారు. నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హెూలీ క్రాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో బుధవారం మాదకద్రావ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్ ఇంచార్జి మిడతపల్లి గణపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మధ్యపానం వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా రూపుమాపేందుకు ఉద్యమంలా ప్రతీ ఒక్కరూ కదిలి రావాలన్నారు. ఒత్తిడికి లోనై సినిమాలు, ఇతర ప్రచార మాధ్యమాల ప్రభావంతో డ్రగ్స్‌కు అలవాటు పడటం విచారకరమన్నారు. ఒత్తిడిని జయించేందుకు యోగా, ధ్యానం, క్రీడలపై దృష్టి సారించాలన్నారు. కళాశాలల యాజమాన్యాలు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. మత్తుపదార్థాల భారిన పడిన వారికి భరోసాగా ఐలాపురంలో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్యం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు మాదకద్రవ్య ముక్త సమాజం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్ కో ఆర్డినేటర్స్ నల్లగట్టు ఉపేందర్, కంది కావేరి, హెూలీక్రాస్ ప్రతినిధులు ఎరకలి జ్యోతి, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇండ్ల ఎంపిక







## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**అక్షర విజేత, గణపురం:** అర్హులైన నిరుపేదలను పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇండ్లు ఎంపిక చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో భాస్కరగడ్డ వద్ద నిర్మించిన 416 రెండుపడకల ఇళ్లకు 409 లబ్ధిదారుల ఎంపికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి డ్రా నిర్వహించిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ రెండు పడకల ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్లు అందించాలనే దృఢ సంకల్పంతో అర్హులైన లబ్ధిదారుకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను ఎంపిక చేయడం జరిగిందనితెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒత్తిడులకు లొంగకుండా ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడకల ఇళ్లను అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఈ నియోజక వర్గంలో ఇళ్ళ నిర్మాణాలు మొదలెట్టి మధ్యలో వదిలేసిన 1800 ఇళ్లకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ప్రత్యేక అనుమతి తో సుమారు 170 కోట్ల రూపాయలు నిధులతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి స్థాయి లో నిర్మించి అర్హులైన నిరుపేదలకు అందచేస్తామని తెలిపారు. ఇంకా నిధులు అవసరమైతే డియంఎఫ్టి నిధుల ద్వారా పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి నాలుగు దశలలో విచారణ చేపట్టిన తరువాతనే పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. బుధవారం 408 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో 390 మందికి కేటాయించామని, 13 మంది గైర్హాజరయ్యారని, ఇద్దరిని అనర్హులుగా గుర్తించామని, ముగ్గురు మరణించారని తెలిపారు. ఇండ్లు నిర్మాణం జరిగి సంవత్సరాలు గడుస్తున్నందున అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సరఫరా, ఇతరత్రా పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

### టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం...

### ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి...

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జర్నలిస్టులకు స్పష్టమైన హామీ.

### త్వరలో డిఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం.



**అక్షర విజేత షాద్నగర్ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పోరేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మణి కుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహ్మ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా, శ్రీనివాస్, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు స్థలాలు హెల్త్ కార్డులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించారు. ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి... జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.. రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తు అక్రిడేషన్ కలిగివున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50% ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే డిఇఓతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్లలో ఫీజు రాయితీ ఇవ్వటానికి నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ దక్కని పక్షంలో నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాయితీ నిరాకరించిన పాఠశాలలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడేషన్ల అంశానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నూతన అక్కడేషన్ కార్డులు జారీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్, గౌడ్ నరేష్, చేవెళ్ల అధ్యక్షులు రాజు, మహేశ్వరం అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహా, సురేందర్, రాజేందర్ నగర్ అధ్యక్షులు గోపాల్, ఎల్ బి నగర్ అధ్యక్షులు శ్రీ రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్ , సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ గురుకులల్లో వినూత్న మార్పులు..

### రేవంత్ ప్రభుత్వంలో పెరిగిన గురుకుల విద్యార్థులకు మెస్, కాస్మెటిక్స్ చార్జీల పెంపు..

### గురుకులాలలో ఫుడ్ కమిషన్ ఏర్పాటు చేయాలి..

### గురుకులల్లో స్థానిక అధికారులు పర్యవేక్షణ చేయాలి..

### ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్లకు దీటుగా గురుకులాల్లో విద్యాబోధన..

### గురుకుల విద్యార్థులకు పౌష్టికాహారం

### మధిర ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా లోకేష్, జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు.




**అక్షరవిజేత, మధిర :** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కారు వచ్చిన తర్వాత గురుకులాల్లో విన్నుత్నమైన మార్పులు చోటు చేసుకున్నాయని విద్యార్థులకు కాస్మోటిక్స్ మిస్ చార్జీలు పెంచారని గురుకులాలపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందని గురుకుల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా లోకేష్, జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం మధిర ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ పేరెంట్స్ కమిటీ అసోసిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ జిల్లా అధ్యక్షులు గొల్లమందుల శ్రీనివాసరావు. మాట్లాడుతూ గురుకులల్లో చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున మెస్ చార్జీలు కాస్మటిక్ చాట్ పెంచడం జరిగిందని పేర్కొన్నారు. రోజుకు 25 మంది విద్యార్థులను మెస్ దగ్గర ఒకరిని పనిలో ఉంచడం వలన వారి చదువుపై తీవ్రమైన ప్రభావం పడుతోందని, వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి విద్యార్థుల స్థానంలో ఇతర సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు. పిల్లలు మానసిక ఒత్తిడికి గురికాకుండా వారిని పర్యాటక ప్రాంతాలకు తీసుకువెళ్లి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. పి ఎం సి నిధులను నిజంగా వినియోగిస్తున్నారా..? లేదో? అధికారులు పరీక్షించాలన్నారు. జిల్లా వారీగా ఒక ఆర్ సి ఓ ని నియమిస్తే పర్యవేక్షణ మరింత బలపడుతుందని సూచించారు. ప్రతి స్కూల్‌ను రోజూ ఒక అధికారి సందర్శించే విధానం అమలులోకి వస్తే తెలంగాణ గురుకులాలు దేశంలోనే ఉత్తమ స్థాయికి చేరతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే ఎస్సీ ఎస్టీ, బిసి గురుకుల స్టేట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట లోకేష్ మాట్లాడుతూ తెలంగాణలో గురుకులాల పరిస్థితి తీవ్ర దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనిఫాంలు, ఆహార సరఫరా వంటి మౌలిక అవసరాలు సక్రమంగా అందక, అనేక చోట్ల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. అధికారుల పర్యవేక్షణను కఠినంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. గతంలో గురుకులాల స్థితి చాలా మెరుగ్గా ఉండేదని, అలుగునూరు వంటి పాఠశాలల్లో ఎన్ఈఈటి విద్యార్థులకు ప్రత్యేక పర్యవేక్షణ ఉండేదని ఆయన గుర్తు చేశారు. పిల్లల నైపుణ్యాన్ని గుర్తించి వారికి అవసరమైనవసతులుకల్పించాలని కోరారు. పేరెంట్స్ అసోసియేషన్ పిల్లలసంక్షేమంకోసంపనిచేస్తుందని, ప్రతి నియోజకవర్గంలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. గురుకుల పాఠశాలలను అధికారికంగా ఒక ప్రభుత్వ శాఖగా ప్రకటించాల్సిన అవసరం ఉందని కోట లోకేష్, గొల్లమందల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో గురుకుల పేరెంట్స్ కమిటీ మధిర మండల అధ్యక్షులు కనకపుడి రాము, దర్శి కిరణ్ పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తుల సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేస్తున్న మండల సర్వేయర్లు



**అక్షర విజేత నర్సింహులపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పోర్టల్ తో భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపించాలనే సదుద్దేశంతో ప్రతి మండలానికి అదనంగా నలుగురు చొప్పున ట్రైని సర్వేయర్లను నియమించగా బుధవారం రోజున మండల కేంద్రంలో పెండింగ్ లో ఉన్నటువంటి భూమి హద్దురాళ్లను గుర్తించుటకు నర్సింహులపేట మండల సర్వేయర్ శ్రీ నిత్యతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలనకువెల్లగా ట్రైనీ సర్వేయర్లకు నక్షలో ఉన్నటువంటి సర్వే నెంబర్లకు భూమిని గుర్తించుట, భూమి హద్దురాళ్లను గుర్తించుట, భూమిని కొలిచే విధానం మెలుకువలు నేర్పుతూ సమస్యకు సత్వరమే పరిష్కారం చూపించే విధంగా మండల సర్వేయర్ శ్రీ నిత్య పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది నర్సింహులపేట జి.పి.ఓ పాషా, వెంకట నారాయణ, ట్రైని సర్వేయర్లు, రైతులు మొదలగువారు పాల్గొన్నారు.



# సొంత గూటికి బచ్చన్ రాజు..

# శ్రీ గణేష్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులు కొన్ని కారణాలవల్ల పార్టీని వీడి కారు పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఒకటో వార్డు నేత బచ్చన్ రాజు తెలిపారు. ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేయడం సంతోషంగా ఉందని ఆయన వెల్లడించారు. నియోజక వర్గంలోని నాలుగో వార్డు జేబీఎస్ వద్ద ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే శ్రీ గణేష్ పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. దీంతో ఒకటో వార్డులో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలోపేతం అయిందన్నారు. ఇలా ఉంటే గడిచిన 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీతో బచ్చన్ రాజ్కు అనుబంధం ఉందని నేతలు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న సంక్షేమ పథకాలు, నిర్ణయాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు,నాలుగవ వార్డు కాంగ్రెస్ నేతలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నోములలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలం నోముల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పల్లటి రవీందర్, కందకట్ల ఇంద్రరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం భారతదేశపు మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వల్లూరి ముత్తమయ్య, ఎంపీటీసీ జయనందం, ఉపాధ్యక్షులు దూసరి శ్రీనివాస్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ గంట కృష్ణ, పల్లటి జంగయ్య, రియాజ్, ఉపేందర్ రెడ్డి, వల్లూరి ఆంజనేయులు, మంగళరం మహేష్, ఎర్ర శివకుమార్, కసరమోని రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# "రాణి రాణి ఝాన్సీ రాణి" నినాదంతో జోష్ నింపిన ఏబీవీపీ సెమినార్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ చింతల్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సెమినార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సెయింట్ మార్టిన్స్ స్కూల్ ప్రిన్సిపల్ స్వప్న రెడ్డి మరియు కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ నగేశ్ హాజరయ్యారు. 197వ ఝాన్సీ రాణి లక్ష్మీభాయ్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని, ఆమె వీరత్వం, ధైర్యసాహసాలు, స్వాతంత్ర్య సమరంలో చేసిన త్యాగాలను విద్యార్థులకు వివరించారు. చిన్న వయసులోనే వివాహం జరిగి కుటుంబ బాధ్యతలు చూసుకుంటూనే, సమాజంలో బ్రిటిష్ పాలనలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి పోరాడిన గొప్ప స్త్రీగా ఆమెను అభివర్ణించారు. ప్రిన్సిపల్ స్వప్న రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని, అమ్మాయి అనే తేడా లేకుండా ప్రతి రంగంలో ధైర్యంగా ముందుకు రావాలని హితవు పలికారు. స్త్రీ అంటేనే ఓపిక, శక్తి, సాధికారతకు ప్రతీక అని, పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ మృత్యుంజయ, శివ, సన్నీ, అంజలి, శివాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**అక్షర విజేత, గణపురం :** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ 150 యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియం నుండి జయశంకర్ సెంటర్ వరకు మేరా యువ భారత్ పోర్టల్ నేతృత్వంలో నిర్వహించిన సర్దార్150 యూనిటీ మార్చ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి మార్చ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనిస్వార్థ సేవ, ఏకత, దేశ నిర్మాణం వంటి ఆదర్శ భావనలకు సర్దార్ పటేల్ మార్గ దర్శకత్వం వహించారని అన్నారు. ఈ భావనలకు ప్రతీకగా జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో యువత ముందు వరుసలో నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం,ఆయన నాయకత్వం అందించిన స్ఫూర్తితో జాతీయ సమగ్రత, ఏకత, యువజన భాగస్వామ్యం వంటి ఆదర్శ భావనలను ఒక ఉత్సవంగా జరుపుకునే కార్యక్రమమని అన్నారు.

# లచ్చంపేట్ పాఠశాలను సందర్శించిన

## బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.

**అక్షర విజేత షాద్నగర్ :** చౌదరిగూడ మండలం లచ్చంపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులతో ముచ్చటించి చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అలాగే ఇటీవల విద్యార్థులకు పంపిన నోటు పుస్తకాలు అందినవా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు..

# భారత వీరనారి, అసమాన ధైర్యసాహసాల ప్రతీక రాణి ఝాన్సీ లక్ష్మీబాయి

ఝాన్సీ రాణి అడుగుజాడల్లో నడిచే అమ్మాయిలే నేటి నిజమైన శక్తి

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్





**అక్షర విజేత, చేవెళ్ల :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో 'స్త్రీ శక్తి దివస్' ను కృష్ణవేణి హై స్కూల్లో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ. భారత వీరనారి, అసమాన ధైర్యసాహసాల ప్రతీక రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం, ఆమె నాయకత్వం, త్యాగం, మాతృభూమి పట్ల ఉన్న అపార భక్తిని స్మరించుకున్నారు. అమ్మాయిలలో ఉన్న ధైర్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాలను వెలికితీయడం సమాజం బాధ్యతగా పేర్కొన్నారు. ప్రతి అమ్మాయి రుద్రమాదేవిలా ముందడుగు వేస్తే అణచివేత, వివక్ష, అన్యాయం అన్నీ తుడిచిపెట్టుకుపోతాయని తెలిపారు. భారతదేశం ఎందరో వీరులను, వీరమాతలను ప్రసవించిన పవిత్ర భూమి అని, ఆ గౌరవనీయులలో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి అత్యున్నత స్థానంలో నిలిచిన వీరనారి అని పేర్కొన్నారు. 1857 స్వాతంత్ర్య సమరంలో ఆమె పోషించిన పాత్ర, బ్రిటిష్ అణచివేతకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన త్యాగం నేటి యువతకు శాశ్వత స్ఫూర్తి అన్నారు. రాణి లక్ష్మీబాయి ధైర్యం, నాయకత్వం, దేశభక్తి ప్రతి భారత యువతి%-%యువకుడు ఆకళింపు చేసుకోవాల్సిన విలువలు అని, స్వీయ బలం, స్వీయ రక్షణ, సమాజ సేవ పట్ల అవగాహన పెంపొందించడం స్త్రీ శక్తి దివస్ యొక్క ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. భారత సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపురూపమైందని, రుద్రమదేవి, చెన్నమ్మ, అహల్యాబాయి హోల్కర్, రాణి దుర్గావతి వంటి వీరనారులను స్మరించుకుంటూ మహిళా శక్తి అపారమని అమ్మాయిలు రుద్రమాదేవిలా ఎదిగితే అణచివేత కు ఎక్కడ చోటు వుండదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, హరికృష్ణ, మణిదీప్, శివ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలి



**అక్షర విజేత నర్సింహులపేట :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇల్లు నిర్మించుకుంటే అంతే తొందరగా బిల్లు మంజూరు చేయబడుతుందని హౌసింగ్ ఏఈ హేమ తెలిపారు, అదేవిధంగా మండలంలో మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరై ఇంకా ఇల్లు నిర్మాణం మొదలు పెట్టని గృహ లబ్ధిదారులు, నిర్మాణం మొదలుపెట్టాలని వారిని ప్రోత్సహిస్తూ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేస్తున్నారు, నిర్మాణం మొదలుపెట్టని ఎడల సంబంధిత గ్రామపంచాయతీచే నోటీసులు జారీ చేసి రద్దు చేయబడుతుందని, మరలా ఇల్లు మంజూరు కావాలన్నా ప్రభుత్వం తరఫున మంజూరు కాదని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో గృహ లబ్ధిదారిని పరిదల మంగమ్మ, గ్రామపంచాయతీ కారోబార్ బేతమల్ల రమేష్ పాల్గొన్నారు.

# ఇరుగు -పొరుగు వారి హక్కులు




**అక్షర విజేత ఖమ్మం:-** పొరుగున ఉన్న బంధువులు, అపరిచితులైన పొరుగువారు, పక్కనున్న మిత్రులు, బాటసారులు, మీ అధీనంలో ఉన్న దాసదాసీ జనం పట్ల ఉదారబు ద్ధితో వ్యవహరించండి' అంటుంది ఖురాన్. ఈ వాక్యం మన పొరుగువారితో సాన్నిహిత్యంగా, సత్సంబంధాలను కలిగి ఉండాలని బోధిస్తుంది. ఇరుగుపొరుగు వారు ఏ మతానికి చెందినవారైనా సత్సంబంధాలు కలిగి ఉండాలని ఖురాన్ ఉద్బోధ. 'అతను విశ్వాసి కాదు, దైవసాక్షిగా అతను విశ్వాసి కాదు' అన్నారు దైవప్రవక్త. 'ఎవరు?' అని అడి గారు అక్కడున్నవారు. 'పొరుగువారికి అశాంతి కలి గించే వారు' అని ప్రవచించారు. 'జిబ్రీల్ (అస్సలాం) పొరుగు వారిపట్ల మంచిగా ప్రవర్తించాలని ప్రతినిత్యం నాకు తాకీదు చేసేవారు. చివరికి ఇరుగుపొరుగు వారిని పరస్పరం వారసు లుగా ప్రకటిస్తారేమో అని నాకు అనుమానం కలగేది' అని ముహమ్మద్ ప్రవక్త చెప్పారు. 'అబూజర్ నువ్వు ఏదైనా కూర వండినప్పుడు అందులో కాస్త నీళ్లు ఎక్కువ పొయ్యి, పొరుగువారిని కూడా కనిపె డుతూ ఉండు' అని పేర్కొన్నారు. ఒకవ్యక్తి ముహ మ్మద్ (స) దగ్గరికి వచ్చి 'ఫలానా స్త్రీ ఎన్నెన్నో సమా జులు చేస్తుంది. ఉపవాసాలు పాటిస్తుంది. దానధ ర్మాలు చేస్తుంది. చాలా ఖ్యాతి పొందింది కూడా, అయితే ఆమె నోటి మాట ద్వారా పొరుగు వారిని కష్టపెడుతుంది' అని చెప్పాడు. దానికి మహాప్రవక్త (సఅసం) 'ఆమె నరకానికే పోతుంది' అని పలికారు. తిరిగి ఆ వ్యక్తి 'దైవప్రవక్తా, మరో మహిళ బహు అరు దుగా నఫిల్ రోజాలు పాటి స్తుంది. అతి స్వల్పంగానే నఫిల్ నమాజులు ఆచరి స్తుంది. పాలజున్ను ముక్కలు కొన్ని మాత్రం దానం చేస్తుంది. కానీ, తన మాటతో పొరుగువారిని ఏనాడూ కష్టపె ట్టదు అని చెప్పుకొంటారు' అన్నాడు. ఇది విని మహాప్రవక్త (సఅసం) 'ఈమె స్వర్గ నివాసి' అని సెలవిచ్చారు. ఒకవేళ ఇరుగుపొరుగుతో సంబం ధాలు చెడితే వెంటనే వాటిని సరిదిద్దుకోవాలి. వాటిని పునరుద్ధరించుకోవాలి. ఇరుగుపొరుగు విష యంలో తమవల్ల జరిగిన పొరపాట్లకు, తప్పులకు వారిని క్షమాపణ కోరాలి. జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నవంబర్ 21-30 వరకు నైబర్స్ రైట్స్ క్యాంపెయిన్ జమాఅతె ఇస్లామీ హింద్ దేశవ్యాప్తంగా నవంబర్ 21-30 వరకు నైబర్స్ రైట్స్ క్యాంపెయిన్ (పొరుగు వారి హక్కులు) నిర్వహిస్తుంది. పొరుగువారు ఒకరితో ఒకరు సంబంధాలను చక్కదిద్దుకోవడానికి మరియు స్నేహపూర్వక మరియు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి ఈ ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశం.

# నిరుపేదల అభ్యున్నతికి పాటుపడిన ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి నిరుపేదల అభ్యున్నతికి వెన్ను దన్నుగా నిలిచి ఉక్కు మహిళగా పేరుగాంచారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి పట్టణం ఇందిరా పార్క్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గరీబి హటావో అని నినందించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులో తెచ్చారన్నారు. హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని ఆయన అన్నారు. ధీరశాలి అయిన ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిబి

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ










అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఉమ్మడి జిల్లా అభివృద్ధి నా లక్ష్యం

మెదక్ లో త్వరలో క్యాన్సర్ ఆస్పత్రి

69 లక్షల 59 వేలతో బస్సులు ఏర్పాటు చేసి

జిల్లా వ్యాప్తంగా ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలు

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

**అక్షర విజేత మెదక్ :** మెదక్ జిల్లా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్య, రహదారులు, తాగునీరు, గ్రామీణాభివృద్ధి వంటి అంశాల్లో ఎలాంటి లోటు ఉండకుండా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఎంపీ రఘునందన్ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ప్రతి చిన్న%-%పెద్ద పనిని పర్యవేక్షించడానికి దిశ కమిటీ అత్యంత కీలక వేదికగా మారిందని, ఈ సమావేశాల ద్వారా శాఖల మధ్య సమన్వయం పెరగడంతో అభివృద్ధి పనుల్లో వేగం పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వ పథకాలను తీరిగ్గా, క్రమబద్ధంగా, ప్రజలకు స్పష్టంగా చేరేలా చేయడం అధికారులు అత్యంత ప్రాముఖ్యతగా చూడాలని సూచించారు. జిల్లాలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాల ప్రయోజనాలు చేరాలంటే జిల్లా స్థాయిలో పనిచేసే సిబ్బంది శ్రమ, పారదర్శకత, బాధ్యతాయుతమైన దృక్పథం అత్యవసరమని ఎంపీ పేర్కొన్నారు. పథకాల అమలులో ఆటంకాలు ఎదురైతే వెంటనే కమిటీ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకూడదని ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అడ్డంకిగా మారుతున్న స్థల సమస్యలు, అటవీ శాఖ అనుమతులు, ల్యాండ్ అక్విజిషన్ లాంటి విషయాలపై కూడా సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. ఎంపీ మాట్లాడుతూ "అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, క్లియరెన్సులు ఎంత త్వరగా వస్తాయో, పనులు అంత త్వరగా పూర్తి అవుతాయి. అందుకే ప్రతి శాఖ తమ పనులను ప్రాధాన్యతతో చూడాలి" అన్నారు. క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం, క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు వంటి కార్యక్రమాలు మెదక్ జిల్లా ఆరోగ్య రంగానికి పెద్ద మైలురాయిగా నిలుస్తాయని ఎంపీ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు లేని సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం, జిల్లా పరిపాలన, సి ఎస్ ఆర్ సంస్థలు కలిసి పనిచేయడం మెదక్‌కు పెద్ద అదృష్టం అని చెప్పారు. భవిష్యత్తులో హాస్పిటల్‌లో ఆధునిక వైద్య పరికరాలు, ప్రత్యేక ఆంకాలజీ విభాగాలు, శస్త్రచికిత్స సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించకపోవడం వల్ల సమస్యలు తీవ్రమవుతాయని, అందుకే ముందుగానే స్క్రీనింగ్ చేయడం అత్యంత కీలకమని ఎంపీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రతి మండలంలో క్యాన్సర్ అవగాహన శిబిరాలు, తక్షణ పరీక్షలు, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. %జూ=% నిధులతో ఏర్పాటు చేసిన ఈ బస్సు రెగ్యులర్‌గా గ్రామాలను సందర్శించేలా ఆరోగ్య శాఖ ప్రత్యేక షెడ్యూల్ రూపొందించనుంది. అదే విధంగా, మెదక్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రత్యేకించి నగర%-%గ్రామీణ రహదారుల పనులపై దిశ సమావేశంలో అధికారులు వివరణ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు, గుంతల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఎంపీ కఠిన సూచనలు జారీ చేశారు. "ప్రజలు ఉపయోగించే రహదారులు ఎలాంటి ప్రమాదకర స్థితిలో ఉండకూడదు. సంబంధిత శాఖలు వెంటనే అభివృద్ధి పనులు పూర్తి చేయాలి" అని ఆయన చెప్పారు. జిల్లాలో పాఠశాలల పరిస్థితులపై చర్చించిన సందర్భంగా ఎంపీ రఘునందన్ విద్యారంగానికి ప్రాధాన్యతనిచ్చి, ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ప్రకటించారు. బడిలో టాయిలెట్లు, తాగునీరు, తరగతి గదులు, లైటింగ్ వంటి అంశాలలో తక్షణ పనులు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో బోధనా సిబ్బంది లోటును అధిగమించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా వివరించారు. దిశ సమావేశంలో పేదల గృహాల నిర్మాణం, స్మార్ట్ గ్రామాల ప్రణాళిక, పీఎంఏవై%-%గ్రామీణ పనుల పురోగతి, శానిటేషన్, పచ్చదనం, గ్రామాల్లో మినీ వాటర్ సప్లై స్కీమ్స్ వంటి అంశాలపై అధికారులు వివరాలు అందించారు. మెదక్ జిల్లా శివారు ప్రాంతాల్లో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి కోసం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు కలిసి పని చేయాలని నిర్ణయించారు. సమావేశంలో తాగునీటి మిషన్ పనులు, డిజిటల్ సేవా కేంద్రాలు, వెల్ఫేర్ హాస్టల్స్, పాక్షికంగా నిలిచిపోయిన పనుల పూర్తి వివరాలు, బడ్జెట్ కేటాయింపులు, కొత్త ప్రతిపాదనలు కూడా చర్చించబడ్డాయి. ఎంపీ రఘునందన్ ప్రతి శాఖ దృష్టికి వచ్చిన సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వెంటనే కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. సమావేశ ముగింపులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ "దిశ సమావేశాలు జిల్లాలోని అన్ని ప్రధాన పథకాల పురోగతిని అంచనా వేయడానికి, లోటుపాట్లు గుర్తించడానికి అత్యంత ఉపయోగకరమైన వేదిక. ఇక్కడ చర్చించిన ప్రతి అంశాన్ని సంబంధిత శాఖలు కచ్చితంగా అమలు చేస్తాయి" అన్నారు. కలెక్టర్, ఎంపీ పేర్కొన్న సూచనలను పాటించేందుకు సంబంధిత శాఖలు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నాయి. అభివృద్ధి పనుల్లో వేగం తీసుకురావడానికి ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటుచేయాలని కూడా నిర్ణయించారు. జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దిశ సమావేశం తీసుకున్న నిర్ణయాలు త్వరలోనే ఫలితాలు ఇస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు తమ శాఖల పనుల్లో నిర్లక్ష్యం చూపకుండా, పారదర్శకతతో ప్రజలకు సేవలు అందిస్తామని చెప్పారు.

# దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ కులదురహంకార హత్యను ఖండిస్తూ..









ఈనెల 20, 21 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా మండల కేంద్రాలలో నిరసనలు చేపట్టాలని ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర కమిటీ పిలుపు

ఆర్ వెంకట్ రాములు ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు

హత్య జరుగుతుందని తెలిసీ విచారణలో జాప్యం

కులాంతర వివాహ రక్షణ చట్టం తేవాల్సిందే..

బాధిత కుటుంబానికి 50 లక్షలు పరిహారం ఇవ్వాలి..

ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.

**అక్షర విజేత షాద్నగర్ :** కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయంగా ఒక దళితుడిని హత్య చేయడం వెనుక ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యం ప్రధాన పాత్ర పోషించాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు అన్నారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘము కార్యాలయంలో నిర్వహించిన మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు పార్టీలు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు సమావేశంలో ఆయన పాల్గొని ఎల్లంపల్లి గ్రామంలో ఎర్ర రాజశేఖర్ అనే దళితుడిని హత్య చేసిన నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయన బుధవారం నాడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా దహనం చేయడం ఘోరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసులు దృష్టిలో ఉందని కానీ బాధితుడి కుటుంబాన్నే టార్గెట్ చేసిన పోలీసులు వారిని బెదిరించడం, పెళ్లికి నిరాకరించడం జరిగిందని అన్నారు. వెంకటేష్(అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆసిఫాబాద్లో శ్రావణి హత్య కూడా జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గాని ఈ వ్యవహారంపై స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ సంఘటన నిరసిస్తూ ఈనెల 20 21న రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలకు పిలిపిస్తున్నట్టు ఆయన ప్రకటించారు అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు రాబోయే రోజుల్లో ఈ సంఘటనపై చేసే కార్యక్రమాల్లో మా ఆ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేయడంలోనే వెనుకాడమని స్పష్టం చేశారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలని వారి కుటుంబానికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అంజయ్య కార్యదర్శి కందుకూరి జగన్ ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ సిపిఎం డివిజన్ కార్యదర్శి కార్యదర్శి ఎన్ రాజు, ,బి సా సాయిబాబు, కొంగరి నర్సింలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ ,బేరి శ్రీనివాస్. మరియు ప్రజా సంఘాల కుల సంఘాల కళాకారులు నాయకులు శివ కుమార్ తదితరులు ఉన్నారు..

# గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ఉరి వేస్తున్న మోడీ ప్రభుత్వం....

కేవైసీ పేరుతో 27 లక్షల మంది కూలీలను తొలగించిన ప్రభుత్వం....

పేదల పొట్ట కొట్టే ప్రభుత్వ చర్యలను వెనక్కి తీసుకోవాలి .

ఉపాధి హామీ సిబ్బందికి రెగ్యులర్ గా వేతనాలు చెల్లించాలి.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కేవైసీ డిజిటలైజేషన్ పేరుతో 27 లక్షల మంది కూలీలను తొలగించడం గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడవటమేనని, ఉపాధి చట్టాన్ని కాపాడుకోవడానికి గ్రామాలలో ఉద్యమాన్ని చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ మౌలిక చట్టానికి కొర్రీలు పెడుతూ కూలీలకు 100 రోజులు పని పెట్టే బాధ్యతనుండి తప్పకుండా అన్నారు. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నేషనల్ మొబైల్ మోనిటర్ రింగ్ సిస్టం తీసుకొచ్చి ఆధార్ కార్డు ఉపాధి జాబ్ కార్డు బ్యాంకు ఎకౌంటు లింకు పేరుతో పేర్లు సరిగా లేవని 7.8 లక్షల జాబు కార్డులను తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బ్యాంకు లను క్లబ్ పేరుతో మూసివేశారని చెప్పారు. ఆధార్ కార్డులు కూడా చాలామందికి జనరేట్ కాలేదన్నారు . వచ్చిన కార్డులలో పేర్లు తప్పులు సరి చేసుకోవడానికి ఆధార్ సెంటర్లు అందుబాటులో లేకపోవడం వంటి వాటి గురించి ప్రభుత్వం మాట్లాడటం లేదనిలేదని అన్నారు. పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటోలు ఉదయం సాయంత్రం ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని నిబంధన తెచ్చింది కానీ ఆచరణలో అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు ఇంటర్నెట్ సౌకర్యమే లేదన్నారు. ఉపాధి సిబ్బందికి కంప్యూటర్ నెట్ సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఫలితంగా పనికి వచ్చినా కూలీలను ఆన్లైన్లో అప్లోడ్ చేయకపోవడం వలన కూలీలు పనికి రావడం లేదని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. చేసిన పనికి వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని చట్టం చెప్తుంటే సంవత్సరాల తరబడి వేతనాలను కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టిందని అన్నారు. వేతనాలు కూడా 30, 50 రూపాయల లోపు మాత్రమే పడుతున్నాయిని, దీని ఫలితంగా ఉపాధి పనికి పోతే వేతనాలు పడవు రావు అనే ఒక భద్రత భావం ప్రజల్లో పెరిగింది అన్నారు . పనులను పరిశీలన చేయడానికి డ్రోన్ యంత్రాలను ప్రభుత్వం తీసుకొచ్చిందని, డ్రోన్ సాయంతో ఫోటోలు తీస్తూనే మరొకవైపు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని చెప్పటం ఆందోళన కలిగించే అంశం అని చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాకపోవడంతో దొడ్డి దారిన బలహీనపరిచే కుట్ర చేస్తున్నదని, వ్యవసాయ పనులు లేని కాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు వందరోజుల పనిని ప్రభుత్వం కల్పించాలని నిబంధనను నీరు కార్చడం కోసమే దొడ్డిదారిన ప్రభుత్వం కొత్త నిబంధనలను ముందుకు తెస్తున్నదని ఆరోపించారు. పెద్ద ఎత్తున నిధుల కేటాయింపులో కోత విధించి గ్రామీణ పేదలు రైతాంగానికి ఉపయోగపడే పనులను ఎంపిక చేయకుండా ఎత్తివేసిందని అన్నారు. వ్యవసాయ పొలాల అభివృద్ధి పనులను వ్యక్తిగత ఆస్తుల అభివృద్ధికి ఉపయోగపడే పనులను తీసివేసిందని, అభివృద్ధి పేరుతో అనేక గ్రామాలను పట్టణాలలో కలిపి పనిని తీసివేసిందని అన్నారు. ఉపాధి హామీలు పనిచేస్తున్న సిబ్బందికి ప్రతి నెల రెగ్యులర్ గా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఉపాధి సిబ్బందికి చాలీచాలని వేతనాలు ఇస్తున్న ప్రభుత్వం ఇస్తున్న కొద్దిపాటి జీతాన్ని కూడా ప్రతి నెల ఇవ్వకపోవడంతో ఉపాధి హామీ లో పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలకు గురవుతూ మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ విషయాన్ని జోక్యం చేసుకొని పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ ఆలోచన నుండి ప్రభుత్వం వెనక్కి రావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్త ప్రతిఘటనను కేంద్ర ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, నల్ల మేకల అంజయ్య, గుంజ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధి జయంతి నివాళులు

### నివాళులు అర్పించిన ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** నేటి యువత ఇందిరాగాంధీ నీ ఆదర్శంగా తీసుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ జయంతి సూర్యాపేట జిల్లా కేంద్రంలోగల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధి తీవ్రవాదుల తూటాలకు బలై, దేశం కోసం తన ప్రాణాలను అర్పించారని తెలిపారు.పేదరిక నిర్మూలన కోసం గరిబి హటావో నినాదం తీసుకువచ్చారని, దేశంలో పంటల ఉత్పత్తి పెంచడం కోసం హరిత విప్లవం, ఉద్యోగాల కల్పన కోసం పరిశ్రమల స్థాపన, బ్యాంకుల జాతీయకరణ, భూసంస్కరణలు వంటి అనేక పథకాలు





తీసుకొచ్చారని అన్నారు. బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్తాన్ తో యుద్ధం చేసిన ధీర వనిత, ఉక్కుమహిళ ఇందిరాగాంధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, దండుమైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చింతమల్ల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, నాయకులు నాగుల వాసు, పందిరి మల్లేష్, కుందమల్ల శేఖర్,రావుల రాంబాబు,ఆలేటి మాణిక్యం, తన్వీర్, గండూరి రమేష్, సిరివెళ్ల శబరినాథ్, పంతంగి దశరథ, అన్నమయ్య రాము, బొజ్జ సంజయ్, ఉట్కూరు దివ్య, కనుకు వెంకన్న, సాజిద్, ఆయుబ్ ఖాన్, దైదా రవి తదితరులు పాల్గొన్నారు.

# కుల దురాహంకారంతో రాజశేఖర్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి...

### కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలి..

### కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి..

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఎర్ర రాజశేఖర్ ను కుల దురహంకారంతో హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, కులాంతర వివాహం చేసుకున్న జంటలకు రక్షణ కల్పించేందుకు చట్టం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ లో %శ్రీ% ఎర్ర రాజశేఖర్ కుల దురహంకార హత్యను ఖండిస్తూ ఈరోజు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్లో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ తమ్ముడు కులాంతర వివాహం చేసుకున్నందుకే అన్నను మాట్లాడదామని పిలిచి కిరాతకంగా హత్య చేశారని అన్నారు. అమానవీయంగా ఒక దళితుడిని హత్య చేయడం వెనుక ప్రభుత్వ వైఫల్యం,పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా ఉందన్నారు.దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి దారుణంగా పెట్రోలు పోసి దహనం చేయడం ఘోరమని అన్నారు. నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం





పోలీసులు దృష్టిలో ఉన్న కూడా బాధితుడి కుటుంబాన్నే టార్గెట్ చేసి వారినే బెదిరించడం, పెళ్లికి నిరాకరించడం జరిగిందని అన్నారు. అమ్మాయి తండ్రి అయిన వెంకటేష్ రాజశేఖర్ ఇంటికి వెళ్లి బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో జాప్యం చేయడం వల్లనే రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు.రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గాని ఈ వ్యవహారంపై స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిందితులను కఠినంగా శిక్షించకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడించడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని వారి కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ భార్య కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రత్యేకంగా కులాంతర వివాహిత రక్షణ చట్టం కోసం నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డి.దుర్గారావు ప్రజా సంఘాల జిల్లా నాయకులు వేల్పుల వెంకన్న జె.నరసింహా రావు,చినపంగి నరసయ్య కెవిపిఎస్ జిల్లా నాయకులు నాగార్జున,బాలే బాబు,ఎం.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం తో మాజీ ఈనాడు రిపోర్టర్ వెంకన్న మృతి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు



**అక్షర విజేత,వెంకటాపూర్ ( రామప్ప):-** వెంకటాపూర్ మండలం మాజీ ఈనాడు రిపోర్టర్ మోడెం వెంకన్న అనారోగ్యం తో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్ట్ యూనియన్ (ఐ. జే. యూ) ములుగు జిల్లా అధ్యక్షులు ఎండీ షఫీ హమ్మద్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ నాయకులు పలువురు బుధవారం వెంకటాపూర్ మండల కేంద్రానికి చేరుకొని వెంకన్న మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చటం తో పాటు వెంకన్న మృతి కి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అదేవిదంగా మరో జర్నలిస్ట్ యూనియన్ (హెచ్ -143) నాయకులు దూడబోయిన రాకేష్ యాదవ్, వేముల సతీష్ తో పాటు పలువురు జర్నలిస్ట్ నాయకులు సైతం వెంకన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అంతేకాకుండా వెంకటాపూర్ మండల జర్నలిస్టు లు సైతం వెంకన్న మృతి పట్ల సంతాపం తెలియజేయటం తో పాటు వెంకన్న అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# జాగృతి జనం బాటలో భాగస్వామ్యం కండి

**అక్షర విజేత, చేవెళ్ల :** జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జనం బాట పర్యటనకు రంగారెడ్డి జిల్లాలో ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ప్రజల్లోకి నేరుగా వెళ్లి వారి సమస్యలను అర్థం చేసుకోవడమే లక్ష్యంగా కవిత ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లాలోని కీలక నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. 20న శేరిలింగంపల్లి, మదల, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లలో 21న మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీ నగర్ నియోజకవర్గాల్లో పర్యటన నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తూ ఏర్పాట్లపై పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ సందర్భంగా జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్



కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ, జనం బాట ప్రజల వాస్తవకమైన జీవన పరిస్థితులను తెలుసుకునే వేదికగా మారిందన్నారు. గ్రామాలు, బస్తీలు తిరుగుతూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ కవిత ముందుకు వచ్చిన తీరు ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు. జనం బాట కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాగృతి, అవగాహన మరింత పెరుగుతోందని, ప్రజల స్పందన ఉత్సాహభరితంగా ఉందని తెలిపారు. ఈ పర్యటనతో జిల్లాలోని సమస్యలు స్పష్టంగా బయటపడతాయని, వాటి పరిష్కారానికి జాగృతి ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు.

# పెద్దలను గౌరవించడం మానవత్వానికి ప్రతీక

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** పెద్దలను గౌరవించడం మానవత్వానికి ప్రతీక అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల



సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం న్యూ అంబేద్కర్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వయోవృద్ధులు మన సంస్కృతి, కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలు. వారి అనుభవం, జ్ఞానం యువతకు దారి చూపే వెలుగు అని తెలిపారు. ఇటీవలి కుటుంబ నిర్మాణ మార్పులతో అనేక మంది పెద్దలు ఒంటరితనాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వయోజనుల కోసం అమలు చేస్తున్న ఎల్డర్ లైన్ 14567ఆరోగ్య శిబిరాలు, సీనియర్ సిటిజన్స్ హోమ్స్, డే కేర్ సెంటర్స్ వంటి పథకాలను అందిస్తుందని తెలిపారు. పెద్దలకు ప్రభుత్వ సేవలతో పాటు కుటుంబ ప్రేమ అత్యంత ముఖ్యమైనదని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం, సమాజం, కుటుంబం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అంకిత్, ట్రైనీ కలెక్టర్ కెరోలిన్, డీసీపీ బస్వా రెడ్డి,తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధి రామ్ మోహన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అంజయ్య, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాజేశ్వర్, జిల్లా రక్షణ,శిశు సంక్షేమ విభాగం నుండి డా. రవి తేజ,మహిళా,శిశు సంక్షేమ శాఖ పీడీ రసోలి, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి దరం గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన మిత్రుడి కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థిక చేయూత



**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప):-** వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో అక్టోబర్ నెలలో చనిపోయిన సయ్యద్ ఫయాజ్ కుటుంబానికి తనతో చదువుకున్న పదవ తరగతి 2003-04 శ్రీ అరవింద విద్యా మందిర్ ములుగు పాఠశాల మిత్రులు 80 మంది కలిసి ?.1,08,000/- రూపాయలు ఫయాజ్ కూతురు పేరుపై సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లో జమ చేయడం జరిగింది. మరియు ఫయాజ్ మిత్రుల అభ్యర్థన మేరకు వేదవ్యాస హై స్కూల్ కరస్పాండెంట్ పోశాల వీరమల్లు గారు ఇద్దరు పిల్లలకు ఈ విద్యా సంవత్సరం స్కూల్ ఫీజు మాఫీ చేయడం జరిగింది. మరియు పాలంపేట నుండి వెంకటాపూర్ పాఠశాలకు వెళ్ళుటకు వ్యాన్ ఫీజు మరొక మిత్రుడు దుగ్గిరెడ్డి సురేందర్ రెడ్డి ?.10,000/- రూపాయలు చెల్లించడం జరిగింది. పదవ తరగతి పూర్తయి 21 సంవత్సరాలు గడిచినప్పటికీ బాల్యమిత్రుడి అకాల మరణం తర్వాత వారి కుటుంబానికి ఆర్థిక చేయూత అందించినటువంటి మిత్ర బృందానికి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గతంలో కూడా మరొక మిత్రుడు భూక్య సునీల్ చనిపోయినప్పుడు వారి కుటుంబానికి ?.1,36,000/- ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, ముమ్ముందు రోజుల్లో కూడా మిత్రులకు వీలైనంత సహాయం చేయడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. మరియు ఎప్పుడు ఏ కార్యక్రమం చేపట్టిన నమ్మకంతో సహకరిస్తున్నటువంటి 2003-04 పదవ తరగతి బ్యాచ్ శ్రీ అరవింద విద్యా మందిర్ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిత్రులు మలిశెట్టి స్వాతి, సిరివెన్నెల, అన్నం మోహన్ కుమార్, దేవరాజ్, విక్రమ్ రాజ్, తిరుపతి, రాజన్న, రియాజ్ పాల్గొనడం జరిగింది...

# మల్టీపర్పస్ అగ్రికల్చరల్ స్ప్రింకలర్ మాషిన్

### ఆర్ శివ చరణ్,






**అక్షర విజేత,కంగ్టి :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ సదస్సులో ఆర్ శివ చరణ్,పదవ తరగతి విద్యార్థి తనా స్వంత నైపుణ్యంతో మల్టీపర్పస్ అగ్రికల్చరల్ స్ప్రింకలర్ మాషిన్ వ్యవసాయదారులకు ఉపయోగకరమైఏ విధంగా తయారు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసే రైతన్నలు తమ పంట పొలాల్లో మొక్కలకు నీరు అందించడానికి సులభమైన పద్ధతిలో నీరు అందించడానికి మొక్కకు కావలసిన మోతాదులు నిరంబించడానికి ఈ యంత్రం పనిచేస్తుందని అన్నారు. ఈ యంత్రాన్ని ఉపయోగించడంతో రైతులకు ఎటువంటి పైపులు,స్పిన్క్లర్లు, అవసరం లేదని అన్నారు.ఈ యంత్రంతో నీటిని ఆదా చేయడంతో పాటు,తక్కువ వ్యయంతో పంటను సంరక్షించుకోవచ్చని అన్నారు.ఈ యంత్రంతోనే పంటకు మందు స్ప్రే చేసుకోవచ్చు అని అన్నారు.ఈ పరికరం తయారు చేయడానికి 5000 రూపాయలు మాత్రమే పెట్టుబడి పెట్టడం జరిగిందని అన్నారు.ఈ యంత్రం మన పంట పొలాలకు మందు సంచులు, పంట పొలం నుంచి ధాన్యపు సంచులు, పశుగ్రాసము, తీసుకురావడానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

# రూ. 40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### ఉభయ జిల్లాల్లో 125 మందికి లబ్ధి.



**అక్షర విజేత ఖమ్మం:** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. తన సిఫారసుతో మంజూరైన 125 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. తద్వారా.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లబ్ధిదారులకు రూ.40లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని అన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ఇప్పటికే అనేకమందికి ఎల్ ఓ సి లు మంజూరు చేసామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ది కలిగేలా కృషి చేస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మానుకొండ రాధాకిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, పలువురు కార్పొరేటర్లు, ప్రజా సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా పెరిగిన పిచ్చి మొక్కలు







**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని జాతర్ల నుండి కొత్తగూడ వరకు వెళ్లే ప్రధాన రహదారిపై పిచ్చి మొక్కలు అధికంగా పెరిగి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ రహదారి పైగా అందుగూడ, చింతకర్ర, కొత్తగూడ వంటి గ్రామాల ప్రజలు ప్రతిరోజూ ప్రయాణం చేస్తున్నారు. కానీ రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో వాహనాలు సాఫీగా వెళ్లేందుకు ఆటంకం ఏర్పడుతోంది. రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారినట్టుగా స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు శుభ్రపరిచే చర్యలు చేపడలేదని తెలిపారు. వెంటనే రోడ్డుపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, ప్రయాణికులకు సురక్షిత మార్గం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# చెట్ల తిమ్మాయిపల్లి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం




**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి ఎం పి యుపిఎస్ పాఠశాలలో డాక్టర్ పి స్వప్నశ్రీ ఎస్ ఏ హిందీ విద్యార్థులకు తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా జరిగిన చిత్రలేఖనం పోటీలలో గెలిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. స్వప్న శ్రీ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచడానికి ప్రోత్సాహకాలు ప్రేరణదాయకంగా పనిచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రహదారి పనులు త్వరితగతిన పూర్తి


### బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య



**అక్షర విజేత, చేవెళ్ల :** బీజాపూర్-హైదరాబాద్ నేషనల్ హైవే నిర్మాణ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించిన చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య రహదారి నాణ్యత, పని వేగం, కాంట్రాక్టర్ల సమన్వయం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపి, పనుల్లో మరింత వేగం తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ. ఈ హైవే పూర్తికావడం వల్ల చేవెళ్ల, వికారాబాద్, తాండూర్, పరిగి పరిసర ప్రాంతాల అభివృద్ధికి పెద్ద ఊతం లభిస్తుంది. ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రహదారి పనులు త్వరితగతిన పూర్తి కావడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ పార్టీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





**అక్షర విజేత,బోథ్ :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని బాలన్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గెడం రవి ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ వారి ఇంటికెళ్ళి వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, ఉప అధ్యక్షుడు రాథోడ్ నందు, సీనియర్ నాయకులు జలై జాకు, పాక్స్ డైరెక్టర్ గవ్వల రాజు యాదవ్, నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ, ఆత్మ డైరెక్టర్లు పసుపు రమణ, కనిందే మాధవ్, నాయకులు జంగు బాపు, కళ్ళెం విఠల్, జాదవ్ గణేష్, సయ్యద్, సల్మాన్,సురేష్, దేవేందర్, సూర్యవంశీ పండురంగ్, రాథోడ్ రమేష్, రాం కిషన్, జెల్కే ముకుంద్, రాథోడ్ గోవింద్, ఆకుల సుభాష్, గంగాధర్, పండు,దేవేందర్, యండి సద్దాం, గజ్జెల అశోక్ తదితరులు ఉన్నారు.

# వడ్లమూడి రాహేళమ్మ (వీరమ్మ ) దశదిన కార్యక్రమం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్



**అక్షర విజేత ఖమ్మం:-** నెలకొండపల్లి మండలం కొనయిగూడెం అనంతనగర్ కి చెందిన వడ్లమూడి రాహేళమ్మ(వీరమ్మ) దశదిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నీవాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.పి. చారీ, కళ్లెం శేషి రెడ్డి, సుంకర భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి జనం బాటలో భాగస్వామ్యం కండి





**అక్షర విజేత, చేవెళ్ల :** జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జనం బాట పర్యటనకు రంగారెడ్డి జిల్లాలో ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ప్రజల్లోకి నేరుగా వెళ్లి వారి సమస్యలను అర్థం చేసుకోవడమే లక్ష్యంగా కవిత ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లాలోని కీలక నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. 20న శేరిలింగంపల్లి, మదల, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లలో 21న మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీ నగర్ నియోజకవర్గాల్లో పర్యటన నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తూ ఏర్పాట్లపై పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ సందర్భంగా జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ, జనం బాట ప్రజల వాస్తవకమైన జీవన పరిస్థితులను తెలుసుకునే వేదికగా మారిందన్నారు. గ్రామాలు, బస్తీలు తిరుగుతూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ కవిత ముందుకు వచ్చిన తీరు ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు. జనం బాట కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాగృతి, అవగాహన మరింత పెరుగుతోందని, ప్రజల స్పందన ఉత్సాహభరితంగా ఉందని తెలిపారు. ఈ పర్యటనతో జిల్లాలోని సమస్యలు స్పష్టంగా బయటపడతాయని, వాటి పరిష్కారానికి జాగృతి ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నగరంలోని కాంగ్రెస్ భవన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశ వేణు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పుల్లాంగ్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ ప్రధానిగా దేశంలో అనేక మార్పులు తెచ్చి అభివృద్ధి వైపు వెళ్లే విధంగా చేసిందని అన్నారు. ఆమె తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లనే ఈరోజు దేశం ప్రపంచ దేశాల స్థాయిన అగ్రగామిగా నిలుస్తుంది అని ఆయన అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా బ్యాంకులను జాతీయం చేయడం, హరిత విప్లవం, గరీబీ హటావో అని నినాదంతో ముందుకు వెళ్లిన నాయకురాలు అని తెలిపారు. పేదరికం నిర్మూలించాలని నెహ్రూ ఆశయం మేరకు ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకం తీసుకువచ్చి పేదరికం నిర్మూలన చేసే దిశగా అడుగులు వేసిందని అన్నారు. ఇందిరా గాంధీ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా సేవదళ్ అధ్యక్షులు సంతోష్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, సకినాల శివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రమోద్, శోభన్, అవిన్, మీనా, స్వప్న, రూపేష్ ముప్పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినిలకు రగ్గులు పంపిణీ



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** అమెరికాకు చెందిన?హెల్ప్ టు అదర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిజామాబాద్ నగరంలోని కోటగల్లి ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినిలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య మాట్లాడుతూ చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని హెల్ప్ టు అదర్స్ సంస్థ రగ్గులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. జిల్లాలో హెల్ప్ టు అదర్స్?లయన్స్ వంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇప్పటి వరకు 220 రగ్గులు అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థినిలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చిన్నప్పటినుంచి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధారాణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ బుస్స ఆంజనేయులు, కోశాధికారి కరిపె రవీందర్, హెల్ప్ టు అదర్స్ తెలంగాణ కో ఆర్డినేటర్ జిల్కర్ విజయానంద్, జిల్లా కో- ఆర్డినేటర్ చింతల గంగాదాస్, రమణ స్వామి, రెడ్ క్రాస్ పీఆర్వో రామకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు




**అక్షర విజేత ఎర్రుపాలెం :** భారతదేశ తొలి మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ108వ జయంతి వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కూడలి సమీపానగల కాంగ్రెస్ మండల కార్యాలయము నందు ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు,కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. భారతరత్న మహిళా ప్రధానిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శ ప్రధానిగా ఇందిరాగాంధీ నిలిచారని బండారు నరసింహారావు గుర్తు చేశారు,కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మీడియా ఇంచార్జి మల్లెల లక్ష్మణరావు,ప్రతాప్ రెడ్డి ,ఎస్ కే జానీ పాషా, జి బాబురావు,కంచర్ల వెంకట నరసయ్య,ఎస్.కె ఇస్మాయిల్,పంబి సాంబశివరావు,అప్పారావు, గుర్రాల పుల్లారెడ్డి,నాగు,రవి, శ్రీనివాసరావు డి అనిల్ కుమార్,నంద్రు జనార్ధన్, డి సుధాకర్,మేరీ చెన్నయ్య, బాణావత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# నోరు మెదుపని అవినీతి బి ఆర్ ఎస్ తిమింగలాలు

**బి ఆర్ ఎస్ లో తేలు కుట్టిన దొంగలు.**

**అవినీతి పరుల పేర్లను బయటపెట్టిన కల్వకుంట్ల కవిత.**

**పాత ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి పేరు మార్చుకోవడం సిగ్గుచేటు.**

**జి ఓ లు సరే మరి నిధులు ఎందుకు కేటాయించలేదు**

**వనపర్తి లో రెండేళ్ల అభివృద్ధి పనులపై శ్వేతా పత్రంకు మేము సిద్ధం.**

**అభివృద్ధి పనులపై శ్వేత పత్రంతో చర్చకు రండి.**

**బహిరంగ సవాలు విసిరిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** బి ఆర్ ఎస్ పార్టీలో పెద్దపెద్ద అవినీతి తిమింగలాలు ఉన్నాయని స్వయాన కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత పేర్లు బయటపెట్టిన ఇప్పటివరకు తేలు కుట్టిన దొంగల్లాగా ఏ ఒక్కరు కూడా నోరు మెదపలేదని అలాంటి అవినీతి తిమింగలాలు నేడు ప్రజల మధ్యన నీతులు వల్లించడం సిగ్గుచేటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారులిఉక్కు మహిళ, భారత దేశపు తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని ఆమె జయంతి సందర్భంగా మనందరం ఇందిరా గాంధీ గారి ఆశయ సాధనాల కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులకు నేడు కొందరు నాయకులు అక్కడక్కడ బొక్కలు పెట్టి తామే సాగునీరు అందించామని గొప్పలు చెప్పుకుంటూ వారి పేర్లను మార్చుకోవడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే ఎద్దేవ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు సముచిత స్థానం కల్పించి గౌరవించిన ఏకైక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రజాకవి గద్దర్, అందెశ్రీ లాంటి మహానుభావులకు ప్రభుత్వపరమైన గౌరవ మర్యాదలను అందిస్తూ వారి కీర్తిని నలు దిక్కుల చాటినా ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో కళాకారులను కష్టాలకు గురిచేసి కేవలం ఆట బొమ్మలుగా మార్చారని ఆయన అన్నారు.నాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి నిర్మించి ఇచ్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ దేనిని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కంటోన్మెంట్ ఎన్నికలైన జూబ్లీహిల్స్ ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపాని కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బుల్డోజర్ పాలన జరుగుతుందని ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని మొన్నటి ఎన్నికలు నిరూపించాయనీ ఎమ్మెల్యే తెలిపారులిబి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుందని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళల ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులు, సన్న బియ్యం , రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, విద్యార్థులకు 42 శాతం మెస్ చార్జీలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం లాంటి అనేక పథకాలు చేపట్టి నిరుపేదలకు అండదండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాడు ఈ నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పనిచేస్తారని చెప్పానని నేటికీ అదే తరహాలో పనిచేస్తున్నానని ఎక్కడైనా ఏదైనా లోపం ఉన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఏదైనా బంధు ప్రీతితో వేరే వాళ్లకు అవకాశం కలిపిస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారే తప్ప వారి వల్ల జరిగేదేమీ ఉండదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ పథకాల అమలులో అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని ఎక్కడైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ య్య, శంకర్ నాయక్, తిరుపతయ్య గౌడ్, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారులిబి

# మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధి జయంతి నివాళులు

**నివాళులు అర్పించిన ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** నేటి యువత ఇందిరాగాంధీ నీ ఆదర్శంగా తీసుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ జయంతి సూర్యాపేట జిల్లా కేంద్రంలోగల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధి తీవ్రవాదుల తూటాలకు బలై, దేశం కోసం తన ప్రాణాలను అర్పించారని తెలిపారు.పేదరిక నిర్మూలన కోసం గరిబి హటావో నినాదం తీసుకువచ్చారని, దేశంలో పంటల ఉత్పత్తి పెంచడం కోసం హరిత విప్లవం, ఉద్యోగాల కల్పన కోసం పరిశ్రమల స్థాపన, బ్యాంకుల జాతీయకరణ, భూసంస్కరణలు వంటి అనేక పథకాలు తీసుకొచ్చారని అన్నారు. బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్తాన్ తో యుద్ధం చేసిన ధీర వనిత, ఉక్కుమహిళ ఇందిరాగాంధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, దండుమైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చింతమల్ల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, నాయకులు నాగుల వాసు, పందిరి మల్లేష్, కుందమల్ల శేఖర్,రావుల రాంబాబు,ఆలేటి మాణిక్యం, తన్వీర్, గండూరి రమేష్, సిరివెళ్ల శబరినాథ్, పంతంగి దశరథ, అన్నమయ్య రాము, బొజ్జ సంజయ్, ఉట్కూరు దివ్య, కనుకు వెంకన్న, సాజిద్, ఆయుబ్ ఖాన్, దైదా రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వ పథకాలు శిశుమరణాల రేటును తగ్గిస్తున్నాయి









**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు శిశుమరణల రేటును తగ్గిస్తున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నేషనల్ నియోనేటలిజి ఫోరం తెలంగాణ , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ , భారతీయ పిల్లల వైద్యుల సంఘం, నిజామాబాద్ అబ్ స్టెట్రిక్ అండ్ గైనకాలజీ అసోసియేషన్ సంయుక్తంగా వీరి ఆధ్వర్యంలో నిర్వహించిన " పుట్టిన వెంటనే నవజాత శిశు భద్రత %-% అవగాహనా సదస్సు కార్యక్రమం" బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే "నవజాత శిశు సంరక్షణ వారోత్సవాల" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. ఐఎంఏ నిజామాబాద్, ఐఏపీ, ఎన్ఎన్ఎఫ్ టీఎస్ సంస్థలు ప్రజారోగ్య రంగంలో చేస్తున్న సేవలు అభినందనీయమైనవని అన్నారు. సమాజంలో శిశు ఆరోగ్యంపై అవగాహన పెంపు ప్రతి కుటుంబాన్ని రక్షించే బాధ్యత" అని పేర్కొన్నారు. నేషనల్ నియోనేటలిజి ఫోరం తెలంగాణ అధ్యక్షులు డా. కె. శ్రీశైలం మాట్లాడుతూ.. నవజాత శిశు మరణాలను తగ్గించడానికి ప్రసవ సమయం నుండి పాటించాల్సిన ముఖ్యమైన శిశు సంరక్షణ పద్ధతులను వివరించారు. పుట్టిన తొలి గంటలో శిశువుకు అవసరమైన ఆరు కీలక అంశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ, మఠం పవన్, ఎన్ఎన్ఎఫ్ టీఎస్ అధ్యక్షులు డా. కె. శ్రీశైలం, ఎన్ఎన్ఎఫ్ టీఎస్ ఈసీ మెంబర్ డా. లింగారెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు డా. విశాల్ ఆకుల, ఐఎంఏ నేషనల్ యాక్షన్ కమిటీ చైర్మన్ డా. ఈ.రవీంద్ర రెడ్డి, ఏఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు డా. టీ. జీవన్‌రావు, డా. అరవింద్ రెడ్డి, డా. ఎం.డి. రషీద్ అలీ, డా. నవీన్ మాలు, ఐఏపీ నిజామాబాద్ అధ్యక్షులు డా. సూర్యారావు, ప్రధాన కార్యదర్శి డా. సీహెచ్. శ్రీకాంత్, డా. అజ్జ శ్రీనివాస్, డా. నేతి బాలేశ్, డా. దీపక్ రాథోడ్, డా. పద్మజ, డా. సవిత రాణి, ఎన్ఓజీఏ అధ్యక్షురాలు డా. మల్లేశ్వరి, కార్యదర్శి డా. శైలజ, ఐఎంఏ వైద్యులు డా. అరవింద్ రెడ్డి, డా. వినోద్ కుమార్ గుప్త, డా. పద్మజా, డా. వెంకట్, డా. శ్రీధర్, డా. అయ్యప్ప చంద్రశేఖర్, డా. మౌనిక, డా.హిమజ, డా. చంద్రశేఖర్, డా. నవీన్ మల్లు, డా. సవితా రాణి, డా. రామ్మోహన్, డా. అరుణ్ గుప్త, ప్రైవేట్ ఆసుపత్రుల ఎన్ఐసీయూ సిబ్బంది, ప్రగతి హాస్పిటల్, "అలా సరోజినమ్మ కాలేజ్ అఫ్ నర్సింగ్" విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిఖోఖో పోటీలో ద్వితీయ బహుమతి సాధించిన భీమవరం పాఠశాల బాలికలు



**అక్షర విజేత ఎర్రుపాలెం :** మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో కూడా తమచత్తాన్ని చాటి జిల్లా స్థాయి లెవెల్ లో సీనియర్ బాలికల విభాగం నుంచి ఖో ఖో పోటీలలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థినిలను భీమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఎర్రుపాలెం మండలం వివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమవరం విద్యార్థులు ఈనెల 18వ తేదీన ఖమ్మం జిల్లా కల్లూరు మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయిఖోఖో పోటీలలో ద్వితీయ బహుమతిని కైవాసం చేసుకున్నారు. ఈ పోటీలలో మొత్తం 22 మండలాల నుంచి 264మంది క్రీడాకారుల పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా భీమవరం పాఠశాల నుంచి ఆరుగురు క్రీడాకారు లైన శీలం తేజశ్రీ, వేమిరెడ్డి అక్షయ,గండు రాధిక,కాశీ బోయిన ఉమా నందిని,కిష్టి పాటిఓంకారి,య శ్విని,యరమల కావ్య పాల్గొని కీలకపాత్ర వహించారు.క్రీడల్లో మెలకువలు నేర్పి వారి ఆసక్తికి అనుగుణంగా తరిఫీర్ఫీదిచ్చి బహుమతులు సాధించుటలో కీలకపాత్ర వహించిన వ్యాయామ ఉపాధ్యాయులు నరాల సాంబశివరెడ్డి కృషి ఎంతో ఉందని వారి శిక్షణలో బహుమతుల పరంపరలు కొనసాగుతున్నాయని ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ అభినందించారు.మండల స్థాయిలో మా విద్యార్థులు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుని జిల్లా స్థాయిలో కూడా ద్వితీయ బహుమతిని సాధించడంలో సఫలీకృతులయ్యారని వారి దృఢ సంకల్పం పట్టుదలతోనే కప్పు సాధించగలిగారని బుధవారం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సహోపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ జర్నలిస్టుల ఛలో కలెక్టరేట్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కోసం..



**అక్షర విజేత షాద్నగర్ :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలం చెల్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తోందనీ.. ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రెన్యూవల్ చేస్తూ స్టిక్కరింగ్ పద్ధతి కొనసాగిస్తూ వస్తున్న తీరుపై రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమానికి సంసిద్ధులయ్యారు. ఇందులో భాగంగా షాద్ నగర్ డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తరలి వెళ్లారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ), షాద్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జే రాఘవేందర్ గౌడ్, నరేష్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తదితరులు ఆధ్వర్యంలో డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలి వెళ్లారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలం చెల్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తోందనీ.. ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రెన్యూవల్ చేస్తూ స్టిక్కరింగ్ పద్ధతి కొనసాగిస్తూ వస్తున్నందున వృత్తిలో నుంచి వెళ్లిపోయిన వారికి అక్రిడిటేషన్ కొనసాగుతున్నదనీ ఫిల్డ్ లో ఉండి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారికి కొత్తగా అక్రిడిటేషన్ ఇచ్చే పరిస్థితి లేదనీ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల పక్షాన ఆలోచన చేసి త్వరితగతిన స్టిక్కరింగ్ పద్ధతికి స్వస్తి చెప్పి.. కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలనీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు , జిల్లా కార్యదర్శి జిల్లా కార్యవర్గ డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రయివేటు విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు జర్నలిస్టుల కోటాలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలనీ డీఈవో ఇచ్చే లెటర్ ను విద్యాసంస్థల యాజమాన్యాలు కొన్ని పరిగణలోకి తీసుకోవడం లేదనీ దీనిపై ప్రత్యేక చొరవ తీసుకుని అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని జర్నలిస్టులు ముట్టడించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ జర్నలిస్టులు జర్నలిస్టులు ఆంజనేయులు గౌడ్, శ్రీశైలం, సలీం, మన్సూర్ అలీ ఖాన్, నరసింహారెడ్డి, ఖాజా సోహెల్, రాకేష్, షకీల్, నరేష్, మన్సూర్ అలీ, కృష్ణ, జగన్, నరేందర్, శ్రీనివాస్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహ రహిత జిల్లాగా ప్రకటించేందుకు కావాల్సిన వ్యూహం





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా %-% బాల్యవివాహ నిర్మూలన, జిల్లా శిశు సంరక్షణ సమితి సమావేశం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా శిశు సంరక్షణ సమితి (డిసిపిఎస్) బాల్య వివాహ ముక్త భారత్ సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి (డబ్ల్యూసిడి అండ్ ఎస్సీ) అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా ప్రకటించేందుకు కావాల్సిన వ్యూహం, అన్ని శాఖల సమన్వయం, గ్రామస్థాయి వరకు బాలల రక్షణ పటిష్టం చేయడం వంటి అంశాలపై చర్చ జరిగింది. సమావేశంలో ఈ క్రింది ముఖ్యాంశాలు చర్చించారు. డిసిపిఎస్ నిర్మాణం, జేజే చట్టం %-%2015 నిబంధనలు, డిసిపియు విధులు, గ్రామ/మండల స్థాయి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల బలోపేతం చేయటం, బాల్యవివాహాల నివారణలో పోలీస్, రెవెన్యూ, ఐసిడిఎస్, డిఆర్డిఏ, ఆరోగ్య, విద్య, కార్మిక, సామాజిక సంక్షేమ శాఖలు తమ తమ బాధ్యతలను చురుకుగా నిర్వర్తించాల్సిన అవసరం. జిల్లా స్థాయిలో చైల్డ్ మ్యారేజ్ హాట్‌స్పాట్ మ్యాప్, హై-రిస్క్ కుటుంబాల గుర్తింపు, రియల్‌టైమ్ స్పందన వ్యవస్థ, స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించేందుకు నిర్ణయం. రక్షణ, పునరావాసం, విద్యలో తిరిగి చేర్పు, స్పాన్సర్‌షిప్, ఫాస్టర్ కేర్, కౌన్సెలింగ్, నైపుణ్య శిక్షణలు వంటి సేవలను మరింత బలోపేతం చేసే దిశగా సూచనలు. పోలీస్ శాఖ ద్వారా పిసిఎంఏ, పోక్సో, ఐపీసీ 370%-%373 చట్టాల కింద కఠిన చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ అధికారులు (సీఎం పీవో ఎస్) ద్వారా నిషేధ ఉత్తర్వులు, ఆధార్/పుట్టిన తేదీ ధృవీకరణ వంటి చర్యలను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు, ఆశలు, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు, ఎస్ హెచ్ జి ఎస్, మహిళా సమాఖ్యలు, ఎన్జీవోలు, చైల్డ్‌లైన్ (1098) వంటి సంఘాలు గ్రామస్థాయిలో పర్యవేక్షణ బలపరచాలని, సఖి, భరోసా, సి డబ్ల్యూ సి, జెజెబి, లీడ్ బ్యాంక్, వికలాంగుల శాఖ, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖ వంటి అన్ని సదస్సుల్లో బాల్యవివాహ నిరోధం, బాలల హక్కుల రక్షణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ విలేజ్, మండల్" కార్యక్రమాన్ని అమలు చేసే ప్రతిపాదనపై చర్చించారు. బాల్యవివాహ రహిత జిల్లాగా రంగారెడ్డి జిల్లాను సాధించేందుకు అన్ని శాఖలు సమగ్రంగా పని చేసి, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, గ్రామస్థాయి కమిటీల నెలసరి సమీక్షలు, హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్స్, హై రిస్క్ కుటుంబాల నిరంతర పర్యవేక్షణ లాంటివి కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, డిఆర్డిఎ, ఐసిడిఎస్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ఆరోగ్య, విద్య, కార్మిక, మహిళా సమాఖ్య, సఖి, భరోసా, చైల్డ్‌లైన్, ఎన్జీవోలు, మండల/గ్రామ శిశు రక్షణ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాల సహకారంతో మహిళలు ఉద్యోగ సాధనలో విజయం సాధించాలి







## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు

## కార్యదర్శి బాలమ్మ

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** గ్రంధాలయాల సహకారంతో మహిళలు ఉద్యోగ సాధనలో విజయం సాధించాలని అందుకు పట్టుదలతో కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పాఠకులు గ్రంధాలయ ఆవరణలో ముగ్గురు వేశారు. మహిళల విద్య, మహిళా సాధికారికత మహిళల హక్కులను ప్రతిబింబించే విధంగా ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి మాత మరియు ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కార్యదర్శి బాలమ్మ మాట్లాడుతూ నేడు ప్రభుత్వం పురుషులతో సమానంగా మహిళలకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని కాబట్టి మహిళలు తాము ఎంచుకున్న రంగంలో ఎదగాలని వారు ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు మాట్లాడుతూ గ్రంథాలయం ఉద్యోగ నియామక పరిక్షలు వ్రాసే వారికి చదువుకోవడానికి ఉపయోగపడుతుందని, తాము రోజుకు 12 గంటలు గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతూ, ఉద్యోగ సాధన కోసం ప్రయత్నం చేస్తున్నామని ఈ విధంగా అనేక వసతులు కల్పిస్తున్న గ్రంథాలయ చైర్మన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ చేసిన గ్రంథాలయ ఉద్యోగులు ఎల్లమ్మ అటెండర్, లలితాదేవి లైబ్రేరియన్, వీరస్వామి లైబ్రేరియన్ లను ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గురు పారిశుధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం నిర్వహించిన కుర్చీ ఆటలో గ్రంధాలయ పాఠకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి క్లబ్



సభ్యులు అడ్వకేట్ రమాదేవి, ఆండాళ్, ప్రమీల, లైబ్రేరియన్ లు శ్యాంసుందర్ రెడ్డి విజయభాస్కర్, రంగారావు, సృజన, ఉపాధ్యాయురాలు సుమతి పుష్పలీల రోజా రమణి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**అక్షర విజేత :తుర్కపల్లి :** వివిధ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్... గ్రామంలోఇప్పటి వరకు మంజూరీ అయిన ఇండ్ల నిర్మాణాలు అవి ఏ ఏ దశలలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.. నిర్మాణ పూర్తి అయి ఉన్న ఇంటిని పరిశీలించారు. ఇప్పటి వరకు 3 బిల్లుకు వచ్చాయా అని లబ్ధిదారులని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులు ఎప్పటి లోగా పూర్తి చేస్తారు అని అడిగారు. త్వరగా పూర్తి చేస్తే మిగిలిన లక్ష రూపాయలు కూడా మీ అకౌంట్ లలో వెంటనే జమ అవుతాయని తెలిపారు. మీదే ఆలస్యం వెంటనే పూర్తి చేసి గృహప్రవేశం చేయాలి అని లబ్ధిదారున్ని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టీజేయూ కార్యలయంలో రిపోర్టర్ ఎర్రం రమేష్ జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్





**అక్షర విజేత,కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయూ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో పబ్లిక్ న్యూస్ కమలాపూర్ మండల్ రిపోర్టర్ ఎర్రం రమేష్ జన్మదిన వేడుకలు టీజేయు సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమలాపూర్ టీజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ మాట్లాడుతూ పబ్లిక్ న్యూస్ కమలాపూర్ మండల రిపోర్టర్ ఎర్రం రమేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని విలేకరి గా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని అయన అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి టీజేయు సభ్యులు ఎర్రం రమేష్ ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పబ్లిక్ న్యూస్ రిపోర్టర్ ఎర్రం రమేష్ మాట్లాడుతూ నాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులందరికి మరియు పబ్లిక్ న్యూస్ పాఠకులకు మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జూపాక విక్రం మండల సహాయ కార్యదర్శి పుల్ల సందీప్, సభ్యులు ఎర్రం రంజిత్ , కుమ్మరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా కంటి వైద్య శిబిరం



**అక్షర విజేత నర్సింహులపేట :** మానవుడికి సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే ఆర్యోక్తి కలదు, అందుకు అనుకూలంగా దృష్టి లోపాలను సవరించుటకుగాను అడ్వాన్స్ ఇండియా ఏలూరు వారి సౌజన్యంతో నర్సింహులపేట మండల కేంద్రంలోని దైవ స్వరూపి ప్రార్థనా మందిరం పాస్టర్ బండపల్లి సామ్యేలు ఆధ్వర్యంలో (20-11-2025) గురువారం రోజు మెగా కంటి వైద్య శిబిరం నర్సింహులపేట పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడుతుంది, కావున మండలంలోని దృష్టిలోపం కలిగిన వారు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని దృష్టిలోపాలను సరి చేసుకోవాలని కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. జాన్ మోజెస్, అసిస్టెంట్ డాక్టర్ ఎం. దీప్తి తెలిపారు.

# విద్యార్థి దశలోనే అధ్యత్మిక చింతన పెంచుకోవాలి

## డాక్టర్ గిరిధర్







**అక్షరవిజేత,పాపన్నపేట :** దైవం పై భారం ఉంచి మనం శ్రమించక పోతే ఉన్నతమైన ఫలితాలు సాధించడం జరగదని డాక్టర్ గిరిధర్ అన్నారు. బుధవారం మల్లంపేట రామాలయంలో కార్తీక వనభోజనాలు జరిగాయి. వన భోజనాలు వృక్షాల రక్షణను వాటి పరి రక్షణను కాపాడుతాయని అనంత రాజు పంతులు కార్తీక మాస విశిష్టత పాటించవలసిన అంశాలు తెలియ జేశారు. స్మార్ట్ అనాలసిస్ లక్ష్య సాధనకు తప్పనిసరి గా కృషి చేయాలని ఇంపాక్ట్ ట్రైనర్ నరసింహారెడ్డి తెలిపారు. తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి పొందే మార్గాలు ప్రణీత్ రెడ్డి తెలియచేశారు. ఉపాధి అవకాశాలు పొందే మార్గాలు టీ.దేవదాస్ తెలియజేసారు. ఎన్ ఎస్ ఎస్ క్యాంపు ఆధ్వర్యంలో మల్లంపేట గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎన్ ఎస్ ఎస్ శిబిరం కార్యక్రమాలన్నీ ప్రోగ్రాం అధికారి జలకంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగాయి.

# మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

## టౌన్ ప్లానింగ్ విభాగంలో సోదాలు





**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ డీఎస్పీ శేఖర్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. ఇటీవల కార్పొరేషన్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులపై అనేక ఆరోపణలు రావడంతో బుధవారం ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టడం కలకలం రేపాయి. కొంత మంది నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు మామూళ్ళు తీసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. భవన నిర్మాణ సమయంలో సైతం భారీ ఎత్తున డబ్బులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వ్యక్తం కావడంతో ఏసీబీ అధికారులు టౌన్ ప్లానింగ్ విభాగంలో సోదాలు జరుపడం కలకలం రేపింది.

# జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీగా బండి నరేష్ నియామకం



**అక్షర విజేత గజ్వేల్ :** దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సిద్దిపేట జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీగా జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి చెందిన బండి నరేష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చెంద్రం, యువజన విద్యార్థి విభాగం ఐకాస రాష్ట్ర ఇంచార్జ్ వనం రమేష్, రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరిలు తెలిపారు. బుధవారం సిద్దిపేట లో బండి నరేష్ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చంద్రం మాట్లాడుతూ సంఘ%శీ% కార్యక్రమాలను అనుసరించి గ్రామాల్లో మండలాల్లో కమిటీలు వేస్తూ సంఘంను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. దళితుల అభివృద్ధికి కృషి చేయాలని, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. దళిత హక్కుల సాధనతో ముందుకు పోతామని తెలిపారు.

# డేర్ కళాశాలలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత ఖమ్మం :** దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో "నషా ముక్త భారత్ %-% కుశాల్ భారత్" కార్యక్రమం భాగంగా డ్రగ్స్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న నషా ముక్త భారత్ అభియాన్ పూర్తిగా ఐదు సంవత్సరాలను పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా, కళాశాల విద్యార్థులందరితో డ్రగ్స్‌కు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ ప్రతిజ్ఞలో విద్యార్థులు "మేము ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ వాడకానికి లోను కాకుండా, మా చుట్టుపక్కల ఉన్న వారిని కూడా ఈ దుష్ప్రభావాల నుంచి దూరంగా ఉంచడానికి కట్టుబడి ఉంటాము" అని సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్, నమడ్ యూ కోఆర్డినేటర్ కె. మానస, సిడిపిఓ కమల ప్రియ, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ బి. అరుణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ చైతన్య, కళాశాల ఏవో ఆచార్య చిరంజీవి పాల్గొని విద్యార్థులకు మార్గదర్శక సూచనలు అందించారు. అతిథులు మాట్లాడుతూ, యూత్ భవిష్యత్ భారతదేశానికి వెన్నెముక అని, డ్రగ్ ఫ్రీ క్యాంపస్ మాత్రమే కాకుండా డ్రగ్ ఫ్రీ సొసైటీ నిర్మాణంలో ప్రతి విద్యార్థి చైతన్యవంతుడిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలపై విద్యాకరమైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వాణీనికేతన్ హైస్కూల్లో మాక్ పోలింగ్



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని వాణీనికేతన్ హై స్కూల్లో మాక్ పోలింగ్ జరిగింది. భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న విధులు, ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో మాక్ పోలింగ్ ఏర్పాటు చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థుల నుండి హెడ్ గర్ల్, హెడ్ బాయ్ ల కోసం జరిగిన ఎన్నికలలో విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులుగా 10వ తరగతి విద్యార్థులైన అలీనా,రేష్మ,వైష్ణవి, జీవిక, 9వ తరగతి విద్యార్థిని రక్షితలు వ్యవహరించారు. హెడ్ గర్ల్ గా ఎలుక వైష్ణవి, హెడ్ బాయ్ గా అంతగిరి చరణ్ తేజ లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, రేణుక, కళ్యాణి, శామీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, సునీత, స్వాతి లతోపాటు, విద్యార్థులు పాల్గొన్నారు

# స్వర్గీయ ఇందిరా గాంధీ చిరస్మరణీయురాలు

## టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి




**అక్షర విజేత గజ్వేల్ :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలు అని టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా బుదవారం గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి,ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఉక్కు మహిళ భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ గరీభి హటావో అనే నినాదంతో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజా రంజక పరిపాలన అందించిన స్వర్ణయ ఇందిరాగాంధీ అడుగుజాడల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్లకు లోపు ఉచిత కరెంటు 500 రూపాయలకు సిలిండర్,రేషన్ షాప్ లో సన్న బియ్యం ఇస్తూ రైతులకు సన్న వడ్లకు బోనస్ అందజేస్తూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గోపాల్ రావు ఆత్మ కమిటీ డైరెక్టర్లు భవాని తిరుపతి,సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, శాంతం స్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కృపానందం, మాజీ కోఆప్షన్ నెంబర్ గంగిశెట్టి రాజు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలింగారి రాజు గౌడ్ , మాజీ ఎంపిటిసి పంజాల రాజు గౌడ్, గజ్వేల్ టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మిదే నరేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిల్లు రెడ్డి, వేణుగోపాల్,నాయిని శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్,కొండ రవి,మామిడి మహేష్, మైనార్టీ నాయకులు జమీర్, గిరిమల్లె రాజు,మాజీ వార్డ్ మెంబర్ రమేష్ గౌడ్ ,మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్ కు రైతులు సహకరించాలి

## భూమిని కోల్పోతున్న బాధిత రైతులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటాం

## జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర విజేత గజ్వేల్ :** రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న బాధిత రైతులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని, భూ సేకరణకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి తెలిపారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న మర్కుక్ వర్గల్ మండలాల రైతులతో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి జిల్లాలో అవసరమైన భూ సేకరణ చేయాల్సి ఉందని అన్నారు. ప్రజావసరాల కోసం భూమిని త్యాగం చేస్తున్న మీకు ప్రభుత్వ తరపున దక్కాల్సిన నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామని భూమిని త్వరగా అందించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత భూమిని కోల్పోనున్న సంబంధిత గ్రామాల రైతులు వారికి చెల్లించాల్సిన నష్టపరిహారంపై జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది

# బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలుగా కొరివి ధనలక్ష్మి

ధనలక్ష్మి కష్టానికి తగ్గ ఫలితం లభించింది

అభినందించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు షర్మిలా సంపత్.





**అక్షర విజేత ఖమ్మం:–** 'జాతీయ బీసీ సంక్షేమ సంఘం' జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలుగా ఖమ్మం నగరానికి చెందిన కొరివి ధనలక్ష్మి ఎన్నికైయ్యారు. ఈ విషయాన్ని ఆ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు షర్మిలా సంపత్ బుధవారం ప్రకటించారు. కొరివి ధనలక్ష్మి 1997 నుండే మహిళలను చైతన్యం చేస్తూ.. వారికి కుట్టు మిషన్ శిక్షణ, కుట్లు, అల్లికలు, బ్యూటీషన్ నేర్పించి మహిళలను ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు తన వంతు పాత్ర పోషించారు. స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమకారురాలుగా, తెలంగాణ టైలర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలుగా, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా పనిచేసి ఎందరో మహిళలకు కొరివి ధనలక్ష్మి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కొరివి ధనలక్ష్మి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ ను పటిష్టంగా అమలు చేసినప్పుడే మహిళల ఎదుగుదలకు రిజర్వేషన్ కారణమవుతుందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకోవడంతో తనపై మరింత భారం పెరిగిందని గుర్తు చేశారు. తనను ఎన్నిక చేసినందుకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు షర్మిల సంపత్ లకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని తెలంగాణ టైలర్స్ యూనియన్ ఖమ్మం మామిళ్ళగూడెంకు చెందిన మహిళలు కొరివి ధనలక్ష్మిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

# వాకర్స్ లకు టీషర్టుల పంపిణీ





**అక్షర విజేత,వెంకటాపూర్(రామప్ప):–** మండల కేంద్రంలోని ఉదయ నడక కార్యక్రమంలో పాల్గొంటూ ఆరోగ్య అవగాహనను పెంపొందిస్తున్న వాకర్స్ లకు ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కొట్టి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేకంగా ముద్రించిన టీషర్టులను ఎస్సై చల్లా రాజు చేతుల మీదుగా వారికి అందజేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై చల్లా రాజు మాట్లాడుతూ.. నిత్యం నడక ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, యువత తమ రోజువారీ జీవితంలో వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతిరోజు కొంతసేపు వాకింగ్ చేస్తే శరీరం చురుకుగా మనసు ప్రశాంతంగా ఉంటుందని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇదే సులభమైన మార్గమని అన్నారు. అనంతరం మామిడిశెట్టి కోటి మాట్లాడుతూ.. నేటి జీవనశైలిలో వ్యాయామం చేసే అలవాటు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు కనీసం అరగంట పాటు వాకింగ్ చేయాలని అన్నారు. వాకర్స్ గ్రూప్‌కు చెందిన సభ్యులు అందించిన ప్రోత్సాహానికి సంతోషం వ్యక్తం చేస్తూ, టీషర్టుల పంపిణీ తమపై ఉన్న నమ్మకానికి గుర్తిగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ టీమ్ బానోత్ యోగి, అజ్మీర రమేష్, మంద రమేష్, వడ్డేపల్లి నగేష్, రెడ్డి శ్రీధర్, ఆకుల సుమన్, పల్నాటి కోటి, మామిడిశెట్టి ధర్మతేజ, పసునూటి నవీన్ లు పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:–** ఏటూరునాగారం మండలంలోని దొడ్ల గ్రామంలో ఉండబడిన సారలమ్మను, మల్యాలలో సమ్మక్క ను కొండాయి గ్రామంలో గోవిందరాజులను, నాగులమ్మ వన దేవతలను బుధవారం దర్శించుకోనీ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గత మినీ జాతరలో మంత్రి సీతక్క దేవుడి గుడికి వెళ్ళుటకు సి సి రోడ్, గుడి నిర్మాణం, గుడి కాంపౌండ్ వాల్ ,గుడి లోపల ఫ్లోరింగ్, టైల్స్ వేయించడం జరిగింది.అదేవిధంగా భక్తుల సౌకర్యం కోసం వాటర్ సదుపాయం ఏర్పాటు చేశారు.మరుగుదొడ్ల నిర్మాణం కూడా చేపట్టడం జరిగింది.మేడారం జాతర పనులు ఏ ఆటంకం లేకుండా జరగాలని దేవతలను మొక్కుకున్నారు. భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా నాయకులు డబ్బకట్ల సత్యనారాయణ,గంపల శివకుమార్, ఉప సర్పంచ్ మహేష్ సర్దార్,ఠాగూర్,తిప్పనాపెల్లి రవీందర్, కమలక్క ,తాటి పార్వతీర్, కౌసల్యా సుదర్శన్,మహేష్,నాగార్జున్, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వ తోడ్పాటు











రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రితుమ్మల నాగేశ్వర రావు.

రఘునాథపాలెం మండల కేంద్రంలో చిల్డ్రన్ హెూమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం:–** ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం రఘునాథపాలెం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న బాల సదనం భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

**ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

గరీబీ హటావో నినాదంతో పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. సామాన్యులు, శ్రమ జీవులకు మేలు చేస్తూ ఇందిరా గాంధీ పరిపాలన పద్ధతుల్లో అనేక సంస్కరణలు అమలు చేశారని, ఇందిరమ్మ పాలన అంటే పేద ప్రజల పాలన అనే కీర్తి సంపాదించుకున్నారని మంత్రి తెలిపారు. ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికి మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు పుట్టింటి నుంచి అందించే సారె లాగా భావిస్తూ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల్లోని వారికి ప్రత్యేకంగా గుర్తింపు లభించే విధంగా మహిళలకు ఇష్టమైన డిజైన్ తో కూడిన చీరను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని లక్ష్యంతో నీలం రంగు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ ప్లాంట్ వంటి అనేక రంగాలలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. సిరిసిల్లలోని చేనేత కార్మికులు తయారు చేసిన ఇందిరమ్మ చీరలను నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు మొదటి విడత గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కులగణన సర్వే ప్రకారం వచ్చిన సమాచారంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ చేయాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు పాఠశాల ఏక రూప దుస్తులు కుట్టే బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే లక్షా 27 వేల మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి, కోటి 27 లక్షల రూపాయల ఆదాయం పొందారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 5.8 మెగా వాట్ల సామర్థ్యంతో 2 సోలార్ విద్యుత్ ప్లాంట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మహిళా సంఘాలచే 35 కోట్లు ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసుకున్నామని అన్నారు. ప్రతి ఒక మహిళకు తప్పని సరిగా చీర అందుతుందని ఎటువంటి కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ**

వడ్డి లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, షీ రాక్స్ సెంటర్, స్ట్రీ టీ స్టాల్స్, మహిళా మార్ట్ ఏర్పాటు వంటి అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పుట్టింటి చీర అందినట్లుగా ప్రభుత్వం నుంచి అందే ఇందిరమ్మ చీరను పరిగణించాలని అన్నారు. అనంతరం మంత్రి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. 54 కోట్ల 13 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణాల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కార్పొరేటర్లు, డీఆర్డీఓ సన్యాసయ్య, డి.డబ్ల్యు.ఓ. రాంగోపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఇ ఇ లు పుష్పలత, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా కొనసాగుతున్న కొండాయి బ్రిడ్జి నిర్మాణం పనులు

కొండాయి బ్రిడ్జి నిర్మాణ%శీ% పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:– మండలంలోనీ కొండాయి గ్రామంలో 16 కోట్ల నిధులతో చేపడుతున్న పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని,నాణ్యత ప్రమాణాలు పాటించి చేపడుతున్నారని,బ్రిడ్జి నిర్మాణం అతి త్వరలో పూర్తయి ప్రజల సమస్యలు తీరనున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంత్రివర్యులు ధన సరి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఏటూరునాగారం మండలం, కొండాయి బ్రిడ్జి నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ.కొండాయి బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్ వతో మాట్లాడి త్వరగా పనులు పూర్తి చేయవలసిందిగా కోరినారు. అదేవిధంగా బ్రిడ్జి పనులు డే అండ్ నైట్ నడుస్తున్నాయని, కాంట్రాక్టర్ కూడా బ్రిడ్జి పనులను నాణ్యతతో చేస్తున్నారని,ఎండాకాలం వరకు పనులన్ని పూర్తి అవుతాయాని అన్నారు.అదేవిధంగా మేడారం జాతరకు చిన్నబోయినపల్లి టూ మేడారం వరకు భక్తులు వెళ్ళుటకు కొండాయి వాగు పై 50 లక్షల రూపాయలతో రోడ్ల నిర్మాణం కొరకు మంత్రి సీతక్క మంజూరు చేయించారు టెండర్ కూడా పూర్తయిందని రెండు రోజులలో రోడ్డు పనులు చేస్తారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంత్ర సీతక్క అధికారులతో ఇప్పటికప్పుడు విచారణ చేపడుతున్నారు. అతిత్వరలో శాశ్వతంగా కొండాయి ప్రజల సమస్యలు తీరనున్నాయని ఉన్నాయి.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా నాయకులు డబ్బకట్ల సత్యనారాయణ,గంపల శివకుమార్, ఉప సర్పంచ్ మహేష్ సర్దార్, ఠాగూర్,తిప్పనాపెల్లి రవీందర్,కమలక్క ,తాటి పార్వతీర్, కౌసల్యా సుదర్శన్,మహేష్,నాగార్జున్, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28 న చలో సూర్యాపేట కల్లు గీత కార్మికుల రణభేరి ని జయప్రదం చేయండి

ఇంటికో గౌడ్ ఊరికో వాహనం తో కదిలి రావాలి.

జిల్లా కేంద్రం లో రణభేరి పోస్టర్ ఆవిష్కరణ

జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్. జిల్లా సీనియర్ నాయకులు కక్కెర్ల అశోక్ గౌడ్





**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:–** కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న ఉద్యమాల గడ్డ సూర్యాపేటలో జరుగు కల్లుగీత పోరు కేక రణభేరి బహిరంగ సభను ములుగు జిల్లాలోని అన్ని సొసైటీల నుండి ఇంటికి గౌడ్ ఊరికో వాహనంతో కదలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు కక్కర్ల అశోక్ గౌడ్ గీత కార్మికులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయ ఆవరణలో కల్లుగీత పోరు కేక చలో సూర్యాపేట బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం గడ్డం శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పులి నర్స య్య గౌడ్ కక్కర్ల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంక్షేమానికి 5000 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని తాటి చెట్ల నుండి పడిన బాధితులపెండింగ్ లో ఉన్న 13 కోట్ల రూపాయలు తక్షణమే బాధిత కుటుంబాలకు ఇవ్వాలని అలాగే కార్పొరేషన్ చెక్కులు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛను 4000 రూపాయలు ఇవ్వాలని ప్రతి కల్లుగీత కార్మికునికి సేఫ్టీ మొక్కులు అందించాలని ఏజెన్సీ ఏరియాలో గత 25 సంవత్సరాలుగా రద్దు కాబడిన సొసైటీలను తక్షణమే పునరుద్ధరణ చేసి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని 560 జీవో ప్రకారం తాటి ఈత చెట్ల పెంపకానికి పది ఎకరాల భూమి కొనివ్వాలని ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కల్లుగీత కమిటీ హాల్ నిర్మాణం చేయాలని జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు జరుగు సూర్యాపేట రణభేరి బహిరంగ సభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున గీతా కార్మికు కదిరి రావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్య గౌడ్ రంగు సత్యనారాయణ గౌడ్ , తాడ్వాయి మండల అధ్యక్ష కార్యదర్శులు గండు సదయ్య గౌడ్ తిర్రి సంపత్ గౌడ్ గోవిందరావుపేట మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్ ఎనగంటి బాలయ్య గౌడ్ తదితరులు 10 మంది గీత కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలి





ఇవ్వకపోతే ఉద్యమాలు ఆగవు.

ఏ ఐ టి యు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్.

**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయం ముందు ఏ ఐ టి యు సీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ మరియు ఔట్ సోర్సింగ్ యూనియన్ జిల్లా అధ్యక్ష్యకార్యదర్శులు మెరుగు చిరంజీవి, మంతెన కాంతారావు ల ఆధ్వర్యంలో 2వ రోజు నిరసన ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఏ ఐ టి యు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ పాల్గొన్నారు. సిర్ర దేవేందర్ మాట్లాడుతూ, నిన్న ఈ రోజు రెండు రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా, మున్సిపల్ కార్మికులు నిరసన ధర్నా చేపట్టడం జరిగిందన్నరు. ఈ ధర్నా ముఖ్య ఉద్దేశం మున్సిపల్ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా, గుర్తించి సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలన్నారు. అలాగే దురదృష్టవశత్తు కార్మికులు చనిపోతే వారి కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేసీయ ఇచ్చి మట్టి ఖర్చులకు 30 వేల రూపాయలు ఇచ్చే విదంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు చర్యలు తీసుకొని పెండింగ్ లో ఉన్న 3 డిడి లు వెంటనే విడుదల చేసి 15% ఐ ఆర్ ను వర్తింప చేసి, కార్మికులకు గాం షూస్, కొబ్బరి నూనె, చిలీపర్ చెప్పులు, గ్లావ్ జులు, బెల్లం, పల్లి పట్టిలు, ఇతరాత్ర స్థానిక సమస్యలను ఈ నెల 25 తారీకు లోపు పరిష్కరించాలన్నారు. లేని పక్షం లో యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాద్ లోని సి డీ యం ఏ ఆఫీస్ ముట్టడి చేపట్టబోతున్నమ్మన్నారు. ఐనా సమస్యలు పరిష్కారం, కాకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి వెనకడామని కేద్ర, రాష్ట్ర ప్రభుత్వలను హేచ్చరించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ సలహా దారుడు గాజంగుల చంద్రశేఖర్, డిప్యుటీ ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి, కోశాధికారి శంకర్, సురేష్, యూనియన్ జిల్లా నాయకులు, లక్ష్మి, అశోక్, ఉషాన్న, శ్రీను, శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ కల్పనలో దూసుకుపోతున్న

## ఎలక్ట్రానిక్స్ వచ్చే మూడేండ్లలో కోటి ఉద్యోగాలు



ఉద్యోగ కల్పనలో ఎలక్ట్రానిక్స్ రంగం దూసుకుపోతున్నది. వచ్చే మూడేండ్లలో ఈ రంగంలో 1.2 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని టీమ్‌లీజ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వీరిలో 30 లక్షల మంది ప్రత్యక్షంగాను, మరో 90 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొంది. ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నవారిలో 10 లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ ప్రొఫెషనల్స్, 2 లక్షల మంది కృత్రిమ మేధస్సు, మెషిన్‌లెర్నింగ్, డాటా సైన్సెస్, నాన్-టెక్నికల్ విభాగానికి చెందిన 90 లక్షల మందికి ఉపాధి లభించనున్నది.

**ఇంకా చదవల్సిన వార్తలు**

**రిలయన్స్ చేతికి కార్కినోస్**

దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థయైన ఆర్‌ఎస్‌బీవీఎల్ ..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవలను మరింత విస్తరించడంలో భాగంగా కార్కినోస్‌ను కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ రూ.375 కోట్లు. జూలై 24, 2020లో ప్రారంభమైన కార్కినోస్..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవల్లో భాగంగా రోగ నిర్ధారణ, నిర్వహణ, అలాగే క్యాన్సర్‌ను ముందుగా గుర్తించే టెక్నాలజీ సేవలను అందిస్తున్నది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను సంస్థ టర్నోవర్ రూ.22 కోట్లుగా ఉన్నది. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా 60 ఆసుపత్రులతో ఒప్పందం కుదుర్చుకొని వైద్య సేవలు అందిస్తున్నది.

### ఫండ్లలో మహిళా ఇన్వెస్టర్ల జోరు

## ఏడాదిలో రెండున్నర రెట్లు పెరిగిన సంఖ్య



దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో మహిళా పెట్టుబడిదారులు భారీగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరంలో చిన్న, మధ్యస్థాయి నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారని, గడిచిన ఏడాదికాలంలో వీరి సంఖ్య రెండున్నర రెట్లు పెరిగినట్లు ఆన్‌లైన్ బ్రోకరేజ్ సంస్థ గ్రోవ్ తెలిపింది. మహిళల్లో ఆర్థిక స్వావలంభన పెరుగుతున్నదని, ముఖ్యంగా పట్టణ, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలతోపాటు చిన్న స్థాయి నగరాల్లో సైతం 140 శాతం పెరిగిందని, దీంతో వీరు ఈక్విటీ మార్కెట్లతోపాటు ఎంఎఫ్ మార్కెట్లలో విరివిగా పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించింది. మిగతా రంగాలకు దూరంగా ఉంటున్న మహిళలు..ఈక్విటీ, ఫండ్లలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు, ఈ ఏడాది కోటి మందికి పైకి చేరుకున్నారని గ్రోవ్ కో-ఫౌండర్, సీఈవో లలిత్ కేశ్రా తెలిపారు. గడిచిన ఏడాదికాలంలో మెట్రో, టైర్-1,2,3 నగరాల్లో ఫండ్లలో పెట్టుబడులు పెట్టే మహిళలు 100 శాతం చొప్పున పెరిగారు. నగరాల వారీగా చూస్తే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పూణె, లక్నో, అహ్మదాబాద్, జైపూర్ వంటి మెట్రో నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేశారు. అలాగే పురుషుల కంటే సిప్‌లలో మహిళలు అత్యధికంగా పెట్టుబడులు పెట్టడం విశేషం. ఈ ఏడాది మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఏయూఎం రూ.17 లక్షల కోట్ల మేర పెరిగిందని ఆంఫీ తెలిపింది. డిసెంబర్ 2023లో రూ.50.79 లక్షల కోట్లుగా ఉన్న ఫండ్ ఆస్తుల విలువ ప్రస్తుతం రూ.68 లక్షల కోట్లకు చేరుకున్నది. అలాగే గత నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లో కొత్తగా 42.76 లక్షల మంది చేరారు. అలాగే గడిచిన నాలుగేండ్లుగా ప్రతియేటా 3 కోట్ల డీమ్యాట్ ఖాతాలు ప్రారంభిస్తున్నారు.

## మూడేండ్లలో 1.2 కోట్ల ఎలక్ట్రానిక్స్ కొలువులు తేల్చేసిన టీం లీజ్



వచ్చే మూడేండ్లలో (2027 నాటికి) దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో 1.2 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని ఓ అధ్యయనం తెలిపింది. అందులో 30 లక్షలు ప్రత్యక్షంగా, 90 లక్షల ఉద్యోగాలు పరోక్షంగా లభిస్తాయని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. ప్రత్యక్ష ఉద్యోగ నియామకాల్లో సుమారు పది లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ సర్టిఫైడ్ నిపుణులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాల్లో నైపుణ్యం కలిగిన వారు రెండు లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. నాన్ టెక్నికల్ ఉద్యోగాల్లో 90 లక్షల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పాటునిస్తుందని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తులను తయారు చేయాలని ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేదించాలని వచ్చే ఐదేండ్లలో ఎలక్ట్రానిక్స్ రంగం ఐదు రెట్లు తప్పనిసరిగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. తద్వారా 400 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తుల తయారీకి గల గ్యాప్ భర్తీ అవుతుందని అంచనా వేసింది. ప్రస్తుతం 101 బిలియన్ డాలర్ల విలువ గల మొబైల్ ఫోన్లు 43 శాతం, 12 శాతం చొప్పున కన్స్యూమర్, ఇండస్ట్రీయల్ ఎలక్ట్రానిక్స్, 11 శాతం ఎలక్ట్రానిక్ కాంపొనెంట్స్ తయారు చేస్తోంది ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ. వీటితోపాటు 8 శాతం ఆటో ఎలక్ట్రానిక్స్, మూడు శాతం ఎల్ఈడీ లైటింగ్, ఒక శాతం వేరబుల్స్ అండ్ ఇయరబుల్స్, ఒకశాతం పీసీబీఏస్ తయారు చేయాల్సి ఉంటుంది. త్వరితగతిన భారత్ ఎలక్ట్రానిక్ రంగం గ్లోబల్ ఎలక్ట్రానిక్ హబ్ గా అవతరిస్తోంది. గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ లో భారత్ వాటా 3.3 శాతం కాగా, విదేశాలకు 2022-23లో భారత్ వాణిజ్య ఎగుమతుల్లో 5.3 శాతం ఎలక్ట్రానిక్ ఉత్పత్తులేనని టీం లీజ్ డిగ్రీ అప్రెంటిస్ షిప్ చీఫ్ స్ట్రాటర్జీ ఆఫీసర్ సుమిత్ కుమార్ తెలిపారు.

### జనవరి 6న భారత్ మార్కెట్లో రెడ్‌మీ

## 14సీ 5జీ ఆవిష్కరణ ఇవీ స్పెషిఫికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రెడ్‌మీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌ను భారత్ తోపాటు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించేందుకు ముహూర్తం ఖరారు చేసింది. 2025 జనవరి ఆరో తేదీన భారత్ మార్కెట్లో ఆవిష్కరిస్తారు. రెడ్‌మీ 14 ఆర్ 5జీ ఫోన్‌ను పోలి ఉండే రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌లో లార్జ్, సెంటర్డ్ సర్క్యులర్ రేర్ కెమెరా మాడ్యూల్ ఉంటుంది. ఏఐ బ్యాక్డ్ 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా సెన్సర్ తోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ ఉంటాయి. రెడ్‌మీ కంపెనీ వెబ్‌సైట్‌తోపాటు అమెజాన్‌లో ఈ ఫోన్ లభ్యం అవుతుంది. రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ బ్లాక్, బ్లూ, పర్పుల్ కలర్ ఆప్షన్లలో లభిస్తుందని భావిస్తున్నారు. సెక్యూరిటీ కోసం ఫింగర్ ప్రింట్ సెన్సర్ కూడా ఉంటుంది. 6.88 అంగుళాల ఎల్‌సీడీ ప్యానెల్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ప్రాసెసర్ తో వస్తుంది. 18 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హైపర్ ఓఎస్ పై పని చేస్తుంది. 50-మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. ఈ ఫోన్ రూ.12 వేల లోపు ధరకే లభిస్తుందని భావిస్తున్నారు. ఇంకా రెడ్‌మీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ ధర వివరాలు వెల్లడించలేదు

## ప్రభుత్వ స్థలం కోసం ప్రజా యుద్ధం

భూ కబ్జా యత్నం: ప్రజల అడ్డుకట్ట

గ్రామ పెద్దలపై ప్రజల తిరుగుబాటు

పీహెచ్‌సీ స్థలం రక్షణ



**అక్షర విజేత షాబాద్:** అక్రమ నిర్మాణాలపై చందనవెల్లి ఫైర్ షాబాద్ మండలం, చందనవెల్లి గ్రామంలోని అత్యంత కీలకమైన, బహుళ లక్ష్యాల కోసం ఉపయోగపడే ప్రభుత్వ స్థలాన్ని (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా) కబ్జా చేయాలనే బరితెగించిన ప్రయత్నం స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామ ప్రజల సంక్షేమాన్ని పణంగా పెట్టి, కొందరు అధికార దర్పాన్ని ప్రదర్శిస్తున్న గ్రామ పెద్దలు, ఈ స్థలాన్ని అడ్డగోలుగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే దురుద్దేశంతో, నిబంధనలకు విరుద్ధంగా పర్యావరణ హత్యాకాండకు పాల్పడుతూ, భారీ చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేశారు. ఈ భూ మాఫియా ప్రయత్నాన్ని గుర్తించిన చందనవెల్లి గ్రామస్థులు ఏమాత్రం భయపడకుండా, నిప్పుకణికల్లా ఏకమై, తక్షణమే తిరగబడి, ఆక్రమణదారుల దుశ్చర్యలను సమూలంగా అడ్డుకున్నారు. ప్రజాశక్తి ముందు అక్రమార్కుల ప్లాన్ పటాపంచలైంది. ఈ కీలకమైన భూమిని భవిష్యత్తులో అనివార్యమైన ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ, గ్రామ పంచాయతీ పనులు, లేదా ఇతర సామాజిక అవసరాల కోసమే వినియోగించాలని ప్రజలు గర్జించారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు నిద్ర లేచి, నిస్సిగ్గుగా కబ్జా ప్రయత్నం చేసిన వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతారాహిత్యంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని చందనవెల్లి ప్రజలు ఉగ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

## మండల బాలల పరిరక్షణ సమితి ఏర్పాటు





**అక్షర విజేత,ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ డెవలప్మెంట్ కార్యాలయంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్, డిహెచ్ఈడబ్ల్యూ ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ అధ్యక్షతన మండల బాలల పరిరక్షణ సమితి ఏర్పాటు చేసి, దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ, బాల్యవివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ ఈ కమిటీలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కన్వీనర్ గా, తహసిల్దార్ సెక్రటరీగా ఉంటూ ఎంఈఓ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏపీఓ ఏపీఎం మండల సమైక్య ప్రెసిడెంట్ కిషోర్ బాలికలు గ్రామ పెద్దలు, యువకులు, పాత్రికేయులు, సభ్యులుగా ఉంటారని తెలియజేశారు. వారు మాట్లాడుతూ, బాలల హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలని వారి హక్కులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే, 1098 నెంబర్ను సంప్రదించాలని తెలిపారు ఈ నెంబర్ కి కాల్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలు అభివృద్ధి చెందితేనే సమాజం దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమన్న, హెల్త్ డిపార్ట్మెంట్ సూర్య ప్రకాష్, అంగన్వాడీ టీచర్స్, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకు పోరాటం: బీసీ సమితి

42% రిజర్వేషన్ల కోసం దీక్ష

ఓట్ల రాజకీయంపై బీసీల ఆగ్రహం

బీసీ రిజర్వేషన్ల పోరాటం 39వ రోజు




**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష బుధవారం 39వ రోజుకి చేరి ఉద్యమం మరింత తీవ్రతరమైంది. నిరాహార దీక్ష స్థలం ప్రజలతో కిక్కిరిసిపోయి, నినాదాలతో మార్మోగింది. సమితి ప్రధాన నాయకులు రాపోల్ నర్సింహ, రమేశ్ యాదవ్ మాట్లాడుతూదేశాన్ని నిర్మించిన ప్రధాన శక్తి బీసీలు అయినప్పటికీ, వారిని అధికార దుర్వినియోగం ద్వారా రాజకీయంగా అణచివేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారు అని మండిపడ్డారు. బీసీలను కేవలం ఓట్ల కోసం మాత్రమే ఉపయోగించుకుంటూ, హక్కులు ఇవ్వకుండా దోపిడీ చేస్తున్న రాజకీయ నేతల తీరుపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో బీసీలకు తప్పనిసరిగా అమలు కావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయకపోవడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని వారు వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లను తగ్గించే లేదా తొలగించే యత్నాలు బీసీల స్వాభిమానాన్ని అవమానపరచడమేనని ధ్వజమెత్తారు. “ఇది ఒక సాధారణ ఉద్యమం కాదు%ొ% ఇది బీసీల ఆత్మగౌరవ పోరాటం. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో సముచిత స్థానం దక్కేంతవరకూ ఈ పోరాటం ఆగదు” అని నేతలు స్పష్టంచేశారు. అన్ని పార్టీలకు చెందిన బీసీలు విభేదాలు పక్కన పెట్టి ఈ చారిత్రక ఉద్యమంలో భుజానికిభుజం కలిపి నిలబడాలని వారు పిలుపునిచ్చారు. హక్కులు లభించే వరకు నిరసనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

కొండాయి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల పర్యటన

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు రఘు



**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:-** గత వరదల కారణంగా ప్రాణ నష్టం,ఆస్తినష్టం జరిగిన విషయం తెలిసినదే దాన్ని దృష్టిలో పెట్టుకొని మంత్రివర్యులు సీతక్క కలెక్టర్ ఊరును షిఫ్ట్ చేద్దామనుకుంటే గవర్నమెంట్ కు సంబంధించిన,దొడ్ల గ్రామంలో ఉండడంతో దొడ్ల గ్రామస్తులు అంగీకరించడం లేదు గానుక కొండాయి గ్రామస్తులు అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తే ఇక్కడే నిర్మాణం చేపట్టుకుంటామని తెలియజేసినారు.ఈ విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని చెప్పినారు.అదేవిధంగా 50 లక్షల రూపాయలతో జంపన్న వాగు పై రోడ్డును నిర్మాణం త్వరలో చేపడతానని అన్నారు.కొండాయి గ్రామానికి గ్రామస్తులకు కష్టకాలంలో ఉన్నప్పుడు మంత్రి సీతక్క ఎనలేని సేవ చేసినారని తెలియజేసినారు.అలాంటిది మీరు కష్టకాలంలో ఉంటే సీతక్క చూసుకుంటా ఉండదని మీకు తప్పకుండా న్యాయం చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా నాయకులు డబ్బకట్ల సత్యనారాయణ,గంపల శివకుమార్, ఉప సర్పంచ్ మహేష్ సర్దార్,ఠాగూర్,తిప్పనాపెల్లి రవీందర్, కమలక్క ,తాటి పార్వతీర్, కౌసల్యా సుదర్శన్,మహేష్,నాగార్జున్, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరమైన రిజర్వేషన్లు వద్దు చట్టపదమైన రిజర్వేషన్ కావాలి...





**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** దేవరకొండ నియోజకవర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చందంపేట మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి బీసీ సంక్షేమ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సామాజికవేత్త. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందుకు మేనిఫెస్టోలో పెట్టినటువంటి 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా కాకుండా చట్టబద్ధంగా వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తే బీసీలకు న్యాయం కలుగ దని చట్టపర మైనటువంటి రిజర్వేషన్లకు కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దన్న తీసుకొని అఖిలపక్ష పార్టీల తోటి కేంద్రంలో ఉన్నటువంటి ప్రధానమంత్రి మోడీ వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించే దిశలో ముందుకెళ్లి నైన్త్ షెడ్యూల్లో చేర్చి శాశ్వత పరిష్కారం చూపాలని, అభివృద్ధి నిధుల పేరిట, బీసీలపై ఆలోచన లేకుండా మోసం చేయడం ఎన్నికలు జరపడం సమంజసం కాదని అన్నారు. లేనియెడల బీసీలు మీకు దూరమయ్యేటటువంటి అవకాశం ఉంటుందని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని వర్గాలతో కలిసి ప్రభుత్వాన్ని స్తంభింపజేసి రిజర్వేషన్ సాధించుకునే దిశలో కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి యాదయ్య, కుంభం బాలచంద్ర గౌడ్, చిత్రియాల చిన్న రామచంద్రం ఏడుకొండ వెంకట్ నారాయణ, రెడ్డి శంకర్, రెడ్డి ఆంజనేయులు,, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి కాశయ్య,, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు గుద్దేటి నాగయ్య, కునమోని రామాంజనేయులు నేలపట్ల శేఖర్, బోడ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిదేవిపేటలో వృద్ధుల సంక్షేమ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు




**అక్షర విజేత, వెంకటాపూర్ (రామప్ప):-** గౌరవ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో వెంకటాపూర్ మండలం లక్ష్మిదేవిపేట గ్రామ పంచాయతీ ఆవరణలో తల్లిదండ్రులు మరియు వృద్ధుల సంక్షేమం కోసం తెచ్చిన”తల్లీదండ్రుల మరియు వృద్ధుల భరణ -పోషణ చట్టం 2007”గురించి వివరించుటకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ,ఈ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశ్యం కుటుంబ సభ్యుల నుండి భరణం మరియు పోషణ లేని వృద్ధులు మరియు తల్లీ దండ్రులకు న్యాయ పరంగా రక్షణ కల్పించడమని, వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, కుటుంబ వ్యవస్థ బలపడడానికి, వృద్ధులు గౌరవ ప్రధమైన జీవితం గడపడానికి ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లడుతూ,ఉచిత న్యాయ సహాయం పొందేవారు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ. నాగరాజు, కారోబార్ లక్ష్మణ్, వృద్ధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహంకాళి దేవాలయ ట్రస్ట్ బోర్డు కోసం దరఖాస్తుల ఆహ్వానం




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయ ట్రస్ట్ బోర్డు నియామకాల కోసం ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు దేవాలయం ఈఓ గుత్తా మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంబంధంగా దేవాదాయ శాఖ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు చెప్పారు. ఈఓ వివరాల ప్రకారం, నవంబర్ 19 నుంచి డిసెంబర్ 8 వరకు అభ్యర్థులు దరఖాస్తులను సమర్పించవచ్చు. అర్హతలు, నియమాలు, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు దేవాలయంలో లభ్యం అవుతాయని తెలిపారు. దేవాలయ ట్రస్ట్ బోర్డులో సేవ చేయడానికి ఆసక్తి ఉన్నవారు సూచించిన గడువులోపు దరఖాస్తులు చేయాలని ఈఓ మనోహర్ రెడ్డి సూచించారు.

# సింధూ జలాల ఒప్పందం ఒక చర్చ



పహల్గాంలో టెర్రరిస్టులు ఏప్రిల్ 22న దాడి జరిపి 26 మంది టూరిస్టుల ప్రాణాలు తీసి పలువురిని గాయపరిచిన మరునాడు, భారత ప్రభుత్వం 65 ఏండ్ల నాటి సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించింది. పాకిస్థాన్‌తో 1960లో జరిగిన ఆ ఒప్పందం మేరకు నదీజలాలు ఆ దేశంలోకి ప్రవహించకుండా ఆపటం తన ఉద్దేశమని వివరించింది. ఇటువంటి పరిణామం ఇది మొదటిసారి కాదు, పాకిస్థాన్ మద్దతు గల టెర్రరిస్టులు 2016లో ఉడీ సెక్టార్‌లో 18 మంది భారత సైనికులను బలి తీసుకున్నప్పుడు కూడా ప్రధాని మోదీ ఇదే సింధూ ఒప్పందాన్ని దృష్టిలో ఉంచుకుంటూ, 'రక్తం, నీళ్లు కలిసి ఒకేసారి ప్రవహించజాలవ'ని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం ఉద్దేశంలో, (అ) సింధూ ఒప్పందం దేశానికి అనుకూలమైనది కాదు, (ఆ) టెర్రరిస్టులకు మద్దతునిచ్చే పాకిస్థాన్ ధూర్త ప్రవర్తనను అరికట్టేందుకు సింధూ జలాలను పాకిస్థాన్‌కు ఆపివేయవచ్చు, (ఇ) ఒప్పందాన్ని సస్పెండ్ చేసి నీటిని నిలిపినట్టయితే పాకిస్థాన్‌కు తీవ్రమైన నష్టాలు కలిగి, టెర్రరిజానికి మద్దతు మానివేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. పాకిస్థాన్ ప్రోత్సాహంతో సాగే టెర్రరిజాన్ని ఆపేందుకు ఇండియా తను చేయగలిగిందంతా చేయాలి. అయితే, ఈ సమస్యను ఎదుర్కొనేందుకు సింధూ ఒప్పందం నుంచి ఉపసంహరణ తగినంత ప్రభావం చూపగల పద్ధతేనా? సింధూ ఒప్పందంలోని ప్రధానాంశాలు ఏమిటో ముందుగా చూద్దాం. 1960లో ఒప్పందానికి ముందు 1947 నుంచి సుదీర్ఘమైన చర్చలు జరిగాయి. భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోకుండా, దేశ ప్రయోజనాల పరిరక్షణకు గట్టి చర్చలు జరపకుండా, షరతులు విధించకుండా పాకిస్థాన్‌కు ఏదీ ఉదారంగా ఇవ్వలేదు. నదికి భారతదేశం ఎగువ ప్రాంతంలో ఉన్నందున, పలు నిబంధనల రూపంలో దాదాపు తాను కోరుకున్నదంతా సాధించుకోగలిగింది. నదీజలాల పంపిణీ కాకుండా సింధూ ఉప నదులను రెండు దేశాలు పంచుకోవాలన్నది ఇండియా వైఖరి. అందుకు పాకిస్థాన్‌ను ఒప్పించటానికి ముందు పలు చర్చోపచర్చలు, తాత్కాలిక ఒప్పందాలు జరిగాయి. అంతిమంగా సంతకాలు జరిగింది నదీజలాల పంపిణీపై కాదని, సింధూ ఉప నదుల పంపిణీ గురించి అన్నది గుర్తుంచుకోవాలి. తన వైపు నుంచి పాకిస్థాన్ మరొక వైఖరితో వ్యవహరించింది. పలువురు అంతర్జాతీయ నిపుణులను తన పక్షాన నియోగించి, జలాల పంపిణీ నదీ గర్భాలవారీగా జరగాలన్నది. అంతిమంగా, భారతదేశం 1954లో చేసిన ప్రతిపాదనలు ఖరారయ్యాయి. 1960 నాటి ఒప్పందానికి ప్రాతిపదిక అయ్యాయి. అందుకు పాకిస్థాన్ నాలుగేండ్ల తర్వాత ఆమోదం తెలిపింది. అప్పుడు టెన్నెస్సీ వ్యాలీ చైర్మన్‌గా ఉండిన అమెరికన్ నిపుణుడు డేవిడ్ లిలియెంథాల్ ద్వారా ప్రపంచ బ్యాంకుకు ప్రమేయం ఏర్పడింది. ఆ విధంగా సింధూ ఒప్పందానికి దీర్ఘమైన చరిత్ర ఉన్నది. అది ఏ విధంగా చూసినా ఉత్తమమైనదే. దీనంతటికి ప్రపంచ బ్యాంకు మధ్య వర్తిత్వం వహించి, ఒప్పంద పాఠం తయారీలో పాల్గొని, సంతకం చేసి, దాని అమలు విషయమై పాకిస్థాన్‌కు హామీ కూడా ఇచ్చింది. ఒప్పందంపై 1960 సెప్టెంబర్ 19న కరాచీలో నాటి భారత ప్రధాని పండిట్ నెహ్రూ, పాకిస్థాన్ సైనిక పాలకుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఆ ఒప్పందపు పీఠిక ఈ విధంగా ఉంది. 'సింధూ నదీ వ్యవస్థ నుంచి వీలైనంత ఎక్కువ ప్రయోజనాలను సంతృప్తికరమైన రీతిలో పొందాలనే కోరిక రెండు దేశాలకూ ఒకేరీతిన ఉన్నందున, సుహృద్భావపూర్వకంగా, జల వినియోగం కోసం రెండు దేశాలకూ గల హక్కులను, బాధ్యతలను గుర్తిస్తూ ఈ ఒప్పందం జరుగుతున్నది. నిజానికి సింధూ ఒప్పందాన్ని ఆ కాలంలో నదీజలాల వివాదాలకు సంబంధించి ఒక చెప్పుకోదగ్గ ఉదాహరణగా భావించారు. వాస్తవంగా కూడా అది పలు పరీక్షలను తట్టుకొని నిలిచింది. మొత్తం 85 పేజీల నిడివి గల ఆ పత్రంలో 12 ఆర్టికల్స్, అవిగాక అనుబంధాలు, ఇతర వివరణలున్నాయి. పేర్కొనకుండా మిగిలింది ఏమీ లేదు. వీటిలోని 8వ ఆర్టికల్ ప్రకారం 'శాశ్వత సింధూ కమిషన్' (పర్మినెంట్ ఇండస్ కమిషన్) ఏర్పాటవుతుంది. దాని పాత్ర ఒప్పందం అమలయ్యేట్టు చూడటం. ఆర్టికల్ 9 ప్రకారం, రెండు దేశాల మధ్య వివాదాల పరిష్కారం జరగాలి. వివాదం తీవ్రమైన పక్షంలో కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌ను ఏర్పాటుచేయాలి. ఇండస్ కమిషన్ సమావేశాలు 2022 మే వరకు మొత్తం 118 సార్లు జరిగాయి. తర్వాత సమావేశాల నిర్వహణకు భారతదేశం అంగీకరించకపోవటంతో నిలిచిపోయాయి. ముందుగా సింధూ నది స్వరూపం గురించి రెండు మాటలు చెప్పుకోవాలంటే, దానికి అయిదు ఉప నదులున్నాయి. సట్లెజ్, బియాస్, రావి, జీలం, చినాబ్‌లతో పాటు ప్రధాన నదిని కలిపితే అది సింధూ నదీ వ్యవస్థ అవుతుంది. బ్రిటిష్ పాలన ముగిసి 1947లో దేశ విభజన జరిగే సమయానికి పంట కాలువల వ్యవస్థ ఎక్కువగా పశ్చిమ పంజాబ్‌లో అభివృద్ధి చెందింది. ఆ ప్రాంతం పాకిస్థాన్‌కు వెళ్లింది. ఆ విధంగా పాకిస్థాన్ పంట భూములు పూర్తిగా భారతదేశం నుంచి లభించే నీటిపై ఆధారపడ్డాయి. పైన ప్రస్తావించిన అమెరికన్ నిపుణుడు డేవిడ్ లిలియెంథాల్ ఈ పరిస్థితి గురించి 1951లోనే ఊహించి రాస్తూ 'పాకిస్థాన్ భూములను, ప్రజలను సజీవంగా ఉంచటానికి బదులు సర్వనాశనం చేయాలంటే భారతదేశం నీటి సరఫరాను శాశ్వతంగా ఆపివేసినందువల్ల జరిగే నష్టం ఏ సైన్యం, ఏ బాంబులు, ఏ ఫిరంగులు కూడా చేయలేవు' అన్నాడు. ఒప్పందంలో ప్రపంచబ్యాంకు పాత్ర వహించటానికి ముఖ్య కారకుడయ్యాడు. నీటి పంపిణీ నిరాటంకంగా సాగేందుకు అన్ని నదుల నుంచి కూడా నీటిని రెండు దేశాలకూ సరఫరా చేయాలని సూచించాడు. అది సమస్య తలెత్తకుండా పరిష్కారమైతే కావచ్చుగాని, అప్పటి ఇప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అందులో చాలా చిక్కులున్నాయి. అందువల్ల, ఆర్టికల్ 2, ఆర్టికల్ 3ని అనుసరించి, తూర్పు ఉప నదులైన సట్లెజ్, బియాస్, రావి ఉప నదులను భారతదేశానికి, పశ్చిమ ఉప నదులైన జీలం, చీనాబ్‌లతో పాటు సింధూ నదిని పాకిస్థాన్‌కు కేటాయించారు. అయితే, భారతదేశానికి అదనంగా కొన్ని లభించాయి. పశ్చిమ నదుల నుంచి మంచినీరు, గృహావసరాల నీరు, అప్పటికే సాగులో గల భూములకు నీరు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కోసం నీటిని నిల్వ చేసే సదుపాయం (పాకిస్థాన్ నీటి ప్రవాహాన్ని భంగపరచకుండా) అందులో ఉన్నాయి. పోతే, రెండు దేశాలు ఇంకా ఏమి చేయవచ్చు, ఏమి చేయరాదనే వివరాలు ఒప్పందంలో ఉన్నాయి. వాస్తవ దృష్టితో చెప్పాలంటే ఒప్పందం ఎవరికీ అనుకూలం గాని, ప్రతికూలం గాని కాదు. మొత్తం మీద మంచి ఒప్పందమే గాక ఇరువురి ప్రయోజనాలకు సంతృప్తికరంగానే ఉపయోగపడిందని చెప్పాలి. వివాదాలు: పాకిస్థాన్ నదికి దిగువ దేశం అయినందున ఎక్కువ ఫిర్యాదులు వారినుంచే వచ్చాయి. భారతదేశం జలాశయాలను, జలవిద్యుత్తు కేంద్రాలను నిర్మించ ప్రయత్నించినప్పుడల్లా వారు ఫిర్యాదు చేశారు. ఆ కారణంగా పథకాలు ఆలస్యం కావటం, నిర్మాణ వ్యయం పెరగటం, భారతదేశంలో అసహనం తలెత్తటం వంటివి జరిగాయి. అయితే, అటువంటి వివాదాల పరిష్కారానికి ఒప్పందంలో వివరమైన పద్ధతులున్నాయి. ఉదాహరణకు చీనాబ్ నదిపై బాగ్లీహార్ వద్ద ఆనకట్ట నిర్మించటాన్ని పాకిస్థాన్ ఆక్షేపించింది. చీనాబ్ నది పాకిస్థాన్ వాటాలోనిది. ఆ ఫిర్యాదుపై 2005లో స్విట్జర్లాండ్‌కు చెందిన తటస్థ నిపుణుడు రేమండ్ లేఫిట్ ఇచ్చిన నివేదికలో సమస్య సామరస్యపూర్వకంగా పరిష్కారమైంది. ఒప్పందంలో నిర్దేశించినట్లు, ఏ వివాదంలోనైనా తటస్థ నిపుణుడి నివేదికే అంతిమ నిర్ణయమవుతుంది. రెండు దేశాలు అందుకు కట్టుబడవలసి ఉంటుంది. ఒప్పందం నుంచి భారతదేశం ఉపసంహరించుకోగలదా?: ఉప సంహరణకు గాని, ఒప్పందం రద్దుకు గాని సింధూ నదీ ఒప్పందంలో స్పష్టమైన నిబంధనలేవీ లేవు. అయితే, ఒక ఒప్పందం నుంచి, అంగీకార ఏర్పాట్ల నుంచి నిష్క్రమించే హక్కు సాధారణంగా ఏ దేశానికైనా ఎప్పుడైనా ఉంటుంది. ప్రస్తుతం ఒప్పందం నుంచి ఉపసంహరించుకోనున్నట్టు భారత ప్రభుత్వం ఇప్పటికే పాకిస్థాన్‌కు తెలియజేసింది. ప్రస్తుత పరిస్థితిలో భారత ప్రభుత్వం ఒకవేళ ఆ మేరకు తుది నిర్ణయం తీసుకున్నట్టయితే, ఒప్పందంలోని అనుబంధం-జి లోగల ఆర్టికల్ 9 (5) ప్రకారం ఆర్బిట్రేషన్ కోర్టు నియామకానికి పాకిస్థాన్ కోరగలదని భావించవచ్చు. ఈ విచారణ తగినంత కాలం సాగుతుంది. ఆ విచారణలో పాల్గొనేందుకు ఇండియా సుముఖత చూపకపోయినా, ఒప్పందానికి హామీదారు అయిన ప్రపంచబ్యాంకు, పాకిస్థాన్ అభ్యర్థన మేరకు కోర్టును ఏర్పాటుచేయవలసి ఉంటుంది. ఇదంతా ఎట్లా జరగాలనే క్రమం ఒప్పందంలో ఉంది. తుది తీర్పునకు ముందు మధ్యంతర తీర్పు ఇవ్వగల అవకాశం కూడా ఉంది. తమ ప్రయోజనాల పరిరక్షణకు ఆ విధంగా మధ్యంతర తీర్పు ఇవ్వవలసిందిగా కోర్టును మొదటనే కోరే హక్కు ఇరుపక్షాలలో ఎవరికైనా ఉంటుంది. పాకిస్థాన్ ఆ విధంగా కోరగల అవకాశం ఉంది. అందుకు కోర్టు నిరాకరించటం తేలిక కాదు. అటువంటి మధ్యంతర తీర్పు ఇండియాకు అనుకూలం కాకపోవచ్చు. అయితే ఆ తీర్పును భారతదేశం కోరుకుంటే ఉపేక్షించి వదిలివేయవచ్చుగాని, దాని ప్రభావాలు, పర్యవసానాలు ఉంటాయి.

ముగింపు: సింధూ ఒప్పందంలో లోపాలు ఎంతమాత్రం లేవని అనలేం. కానీ, అప్పటి పరిస్థితుల్లో ఇంజినీరింగ్ రీత్యా ఉత్తమమైన ఆలోచనలు, పద్ధతులలో రూపొందించిన ఒక మంచి ఒప్పందమది. ఆ ఒప్పందం నుంచి వైదొలగి, నీటిని నిలిపివేసి, టెర్రరిజానికి మద్దతునివ్వకుండా పాకిస్థాన్‌ను ఒత్తిడి చేయటం ప్రస్తుత భౌగోళిక-రాజకీయ పరిస్థితుల్లో సాధ్యం కాకపోవచ్చు. అలాంటి వైఖరి వల్ల భారతదేశం ఇతరత్రా చాలా కోల్పోగల అవకాశం ఉంది. అదేవిధంగా, ఒప్పందం నుంచి వైదొలగగలమని తర చూ హెచ్చరించటం, ఒక చుక్క కూడా పోనివ్వమన్న జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ తరహా హెచ్చరికలు చివరికి ఆ పని చేయకపోవటం కూ డా దేశ ప్రతిష్ఠను, విశ్వసనీయతను అంతర్జాతీయంగా నష్టపరుస్తుంది. మరొకవైపు అంతర్గతం గా దేశంలోనూ ఆ ప్రభావం ఉంటుంది. ఉదాహరణకు, దేశంలోని నదులకు ఎగువన గల రాష్ట్రాలు జల ట్రిబ్యునల్ అవార్డులకు కట్టుబడి ఉండదలచుకోనట్టయితే, తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా వ్యవహరించవచ్చు.

# దివాలాకోరు మాటలు



తెలంగాణ వెనుకబడిన ప్రాంతమనేవారు ఉమ్మడి ఏపీ రోజుల్లో. అయితే, తెలంగాణ వెనుకబడిన కాదు వెనుకవేయబడిన ప్రాంతమనేది తెలిసిందే. తెలంగాణ మొదటినుంచీ సంపన్న రాష్ట్రమనేది చరిత్రలో నమోదైన నిఖార్సయిన నిజం. కాకపోతే ఇక్కడి ఆమ్దానీ అక్కడ ఖర్చుచేయడం వల్ల తెలంగాణ నీరసించిపోయేది. నిధులు, నీళ్లు, నియామకాల్లో అన్యాయం జరుగుతున్నదని బరిగీసి కొట్లాడింది అందుకే. స్వరాష్ట్రం తెచ్చుకొని దేశం మెచ్చేటట్టు అభివృద్ధి పరచుకున్నదీ మనకు ఆ శక్తి ఉండటం వల్లనే. కేసీఆర్ దీక్షాదక్షతల ఫలితంగా మన జీఎస్డీపీ 2014-2024 మధ్య దశాబ్దకాలంలో 196 శాతం పెరిగింది. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశ జీడీపీ పెరుగుదల 134 శాతం ఉండటం గమనార్హం. ఈ దశాబ్దకాలంలోనే తలసరి ఆదాయం 2014-15లో రూ.1,24.104 నుంచి 2023-24లో రూ.3,47,299కి అంటే రెట్టింపు పైగా పెరిగింది. జాతీయ సగటు రూ.2.2 లక్షలతో పోలిస్తే ఇది ఒకటిన్నర రెట్లు ఎక్కువ. వ్యూహాత్మక పెట్టుబడులు, సంస్కరణల ఫలితంగా తెలంగాణ అంగ లు వేసిందని ఆర్థికవేత్తలు కొనియాడారు. పుస్తకాలూ రాశారు. తెలంగాణ ప్రగతి దేశానికే ఓ మోడల్‌గా నిలిచింది. సంపన్న తెలంగాణను మరింత సుసంపన్నంగా నిలబెట్టింది కేసీఆర్. అవార్డులు, రివార్డులు సాధించి పెట్టింది కేసీఆర్. పైగా ఇవన్నీ సాధించింది కేంద్రం సరైన సహకారం అందించని పరిస్థితుల్లో అనేది మరువరాదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేయలేదని కాదు, చేసింది. చేసిన అప్పులను సద్వినియోగం చేసింది. ప్రాజెక్టులు కట్టింది, వ్యవసాయాన్ని విస్తరించింది. గ్రామీణ, ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చింది. పరిశ్రమలను ప్రోత్సహించింది. ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వృద్ధిరేటు (17.93 శాతం) జాతీయ వృద్ధిరేటు (8.09 శాతం) కంటే రెట్టింపు స్థాయిలో ఉండటం బీఆర్ఎస్ ఆర్థిక విధానాలకు ఓ కితాబుగా చెప్పాలి. సంపద పెంచడం, పది మందికీ పంచ డం అనే సూత్రాన్ని నమ్మిన కేసీఆర్ తెలంగాణకు మహోజ్వల శకాన్ని సాధించిపెట్టారు. ఇది ఎవరూ కాదనలేని సత్యం. ఇందుకు కేంద్రం ఇష్టమున్నా, లేకున్నా ఇవ్వక తప్పిన అవార్డులే సాక్ష్యం. కానీ, ఇప్పుడంతా తారుమారైంది. తిట్లు, ఒట్లతో తికమక పెట్టి, హామీలు, గ్యారెంటీలంటూ గారడీ చేసి అధికారంలోకి వచ్చినవాళ్లు తమ చేతకానితనంతో రాష్ట్రాన్ని ఏడాదిన్నర కాలంలో నానాటికీ తీసికట్టు చేయించారు. ఖాళీ ఖజానా చేతికిచ్చి పోయారన్నారు. బడ్జెట్‌కు ముందు ప్రచురించే ఆర్థిక పత్రంలో వారే అంతా సజావుగా ఉందని రాసుకున్నారు. బీఆర్ఎస్ అప్పులు చేసిందని, అలా చేయడం తప్పన్నట్టుగా మాట్లాడారు. తర్వాత వాళ్లే లక్షన్నర కోట్లకు పైగా అప్పులు తెచ్చా రు. వేరేవాళ్లు చేస్తే తప్పు, వాళ్లు చేస్తే ఒప్పు అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. ఆర్థికాన్ని నడపలేని అసమర్థ పాలకుడు ఇప్పుడు బజారున పడి బీద అరుపులతో ఊదరగొడుతున్నాడు. సంపద పెంచే కిటుకు తెలియక అప్పులు పుట్టడం లేదని శోకాలు పెడుతున్నాడు. ఏం చెయ్యాలో మీరే చెప్పండని చేతులు ఎత్తేస్తున్నాడు. కాంగ్రెస్ కుటుంబపాలన వారసత్వాన్ని కొనసాగిస్తూ కుంభకోణాలకు తెరతీస్తున్నాడు. మరోవైపు దివాలా కోరు మాటలతో రాష్ట్రం పరువు తీస్తున్నాడు. అడ్డగోలు హామీలు ఇచ్చినప్పుడు తెలియదా? పేరుపేరునా దేవుళ్ల మీద ఒట్లు వేసినప్పుడు తెలియదా? ఈ వాలకం చూస్తుంటే ఎగవేతలకు, కోతలకు తెగబడేందుకు సిద్ధమవుతున్నదా సర్కారు? అనే సందేహాలు కలుగకమానవు

# అడ్డగోలు ఉచితాల అనుభవమి




మంత్రితో చెక్ పెట్టేందుకు బంటును ఓ గడి ముందుకు జరపడం చదరంగంలో వ్యూహమే. ఇది చదరంగంలోనే కాదు, ఎక్కడైనా వ్యూహమే. బొక్కసం ఖాళీ, అప్పులూ పుట్టడం లేదు, అసలు ఆదాయ వనరులే లేవని రాజు చెప్తే.. అసలు ఉచితాలనేవే దండుగ, వాటిగురించి ఆలోచించుకోవాలని ఒక మంత్రి అనడం కూడా బహుశా చెక్ పెట్టడానికి ముందు బంటును కదిపే వ్యూహమే. ఎవరు, ఎందుకు అనేది పక్కనపెడితే ఒక ఎత్తుగడ రేవంత్ రెడ్డిదైతే మరో కదలిక తుమ్మలది. ఇదిఉచితాలను రద్దు చేయాలనే ఆలోచనకు ముందు జరుగుతున్న నాటకీయ పరిణామమే అయితే ఒకరకంగా మంచిది, మరోరకంగా చెడ్డది. చేపలు పట్టడం నేర్పాలి కానీ, ఉచితంగా చేపలు ఇవ్వకూడదని భావించే సామాజికవేత్తలకు మంచిది. ఆ ఉచితాలతోనే జీవితాలను ఈడుస్తున్న బడుగులకు చెడ్డది. ఈ ఎత్తుగడ దేనికి చెక్ పెట్టడానికి? ఇస్తున్న ఉచితాలకు కోత పెట్టడానికా? ఇస్తామని చెప్పిన అనేకానేక హామీలను ఇవ్వలేం అని చెప్పడానికా? అర్థం చేసుకోవాల్సిన తలనొప్పి ప్రజలదే. కొంచెం లోతుగా ఆలోచిస్తే%% ఖజానా, ఆస్తి, అప్పుల పట్టీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల ముందు తెలియ దా? ఎవరు గెలిచినా ఎదురవబోతున్నది ఇదే దుస్థితి అని అప్పుడు అవగాహనకు రాలేదా? వచ్చినా తులం బంగారం, స్కూటీలు, పింఛ న్ల పెంపు, రైతుబంధు పెంపు, గృహిణులకు నెల బత్తెం ఇంకా చాలా తాయిలాలను ప్రకటించారా? అవి ఇవ్వలేమని చెప్పడానికి ఈ రాజు ప్రకటనా, మంత్రి వ్యాఖ్యానం ఉపోద్ఘాతాలా? అప్పుల బాధ వల్లనో, ప్రభుత్వం నడపలేకపోవడం వల్లనో ఇంకే ఇతర కారణం వల్లనో నిజంగా ఉచితాలను రద్దు చేయగల దమ్ము ప్రభుత్వాలకుంటే అది గొప్ప విషయమే. ఉచితాలనే ప్రభుత్వాలు స్వారీ చేస్తున్న నరమాం సం మరిగిన పులి లాంటివి. ప్రభుత్వాలు దిగి తే పులి స్వాహా చేస్తది. దిగకుంటే పులికి ఆహా రం దొరకదు. అప్పుడది తన మీదున్న వ్యక్తిని కిందికి తోసి మరీ తినేస్తుంది. ఈ ఆత్మబలికి ఏ ప్రభుత్వమూ సిద్ధంగా ఉండదు. ఈ ప్రహేళిక పరిష్కారానికి ఎవరో ఒకరు ధైర్యం చెయ్యడమే మార్గం. ఉచితాల పులిని వదిలించుకొని నష్టం చేసే పథకాలు కాక ప్రజలకు కావాల్సిన ఉపాధి, చౌకగా సరుకులు, ఉత్తమ విద్య, వైద్యం అందిస్తామనే నమ్మకాన్ని కలిగించే ప్రభుత్వాలు కావాలి. అది సాధ్యమా? ఈ ఉచితాల వల్ల రాష్ట్ర ఆర్థికవ్యవస్థ కుప్పకూలి ఉచితాలు కాదు గదా, అసలు ఏమీ ఇవ్వలేని దరిద్రానికి దిగజారేంత వరకూ ప్రభుత్వాలు మిన్నకుండి, ఆ తర్వాత వాటంతటవే దుక్నం కట్టేసుకునే పరిస్థితి దాపురిస్తుందేమో. అదోరకం పరిష్కారమా? ఇప్పుడు ఆ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వం నిలబడిందా? నిజమే అయితే ఆ స్థితికి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిజంగా మొండి ధైర్యం చేయగలదా? చేయడానికి సిద్ధపడుతున్నదా? అనుమానించాల్సిన పరిస్థితే మరి. ప్రభుత్వం నడపడం కేవలం గుంపు మేస్త్రి పనే అని చప్పరించేసిన మన రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం నడపడం ఆషామాషీ కాదన్న కేసీఆర్ అనే రెండు నిలువెత్తు ఉదాహరణలు ప్రజల ముందున్నా యి. అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల వలె పరుగులు తీయాలి. కానీ, అభివృద్ధితో ఓట్లు రాలవని భారతీయ పరిస్థితులు చెప్తున్నాయి. అందుకే, ఉచితాల మీదనే రాష్ట్రాలు దృష్టి పెడుతున్నాయి. ఉచిత పథకాలనేవి దీర్ఘకాలిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూపొందాలి. ప్రాజెక్టులు కట్టాలి. తాగునీరు పుష్కలంగా అందించే ఆలోచన చెయ్యాలి. రోడ్లు వెయ్యాలి. విద్యుత్తు సరఫరా పరిధిని పెంచాలి. రేపటి ఆదాయానికి ఇవ్వాల్టి ఉచితాలు కూడా కొంత దోహదపడాలి. అలా కాకుండా కేవలం పప్పుబెల్లాల పందేరంలా మన ఉచిత పథకాలున్నాయనేది నిజం. రాష్ట్రం ఏదైనా కావచ్చు. ఆరోగ్య శ్రీ ఆలోచన మంచిదే కానీ దాన్ని కార్పొరేట్ ఆస్పత్రులు కడుపారా భోంచేశాయి. ఫీజు రీ యింబర్స్‌మెంట్ పథకం ప్రైవేట్ కళాశాలకు పండుగే అయింది. ఇక రైతు భరో సా, చేయూత, దీవెన, ఆసరా, తోఫా కానుక, ఇంటింటికి రకరకాల పింఛన్లు వంటి తాయిలాలన్నీ ఫలితం ఇవ్వని వ్యయాలే కదా? ఏదో ఒక రాష్ట్ర ప్రభుత్వమో, ఏకంగా కేంద్ర ప్రభుత్వమో ఒక శుభోదయాన ఉచితాలన్నీ రద్దని ప్రకటించిందనుకుందాం. ఎవరెవరి ప్రతిస్పందనలెలా ఉంటాయి? ఇది పాలన చేతగాని ప్రభుత్వం అంటుంది ప్రతిపక్షం. ఇది ప్రజా వ్యతిరేక నిర్ణయం అంటాయి వామపక్షాలు. సంక్షేమం లేని పాలన ఆత్మలేని దేహం అం టారు ప్రతిపక్షానుకూల మేధావులు. అంద రూ కలిసి ఏకంగా ధర్నాలకు, రాస్తారోకోలకు, బంద్‌లకూ దిగిపోతారు. ఆ ప్రభుత్వాన్ని కూల్చేంతవరకూ ఉద్యమాలు ఆగవు. ఉచితా లు అనుచితాలని వీళ్లందరికీ తెలుసు. తాము అధికారంలోకి వచ్చినా ఉచితాల భారాన్ని మోయలేమనీ వీరికి తెలుసు. అయినా ఈ ఓట్ల రాజకీయ ప్రతిస్పందన మామూలే. కనుక ఏ ప్రభుత్వమూ ఉచితాల రద్దు ఆలోచన చెయ్యదు. అసలు అటువంటి ఆలోచన చెయ్యవచ్చునే సంకేతాలు కూడా ఇవ్వవు. మరిప్పుడు తెలంగాణలో వస్తున్న సంకేతాలను ప్రజలైనా, మేధావులైనా ఎలా అర్థం చేసుకోవాలి. ఏ ప్రభుత్వమైనా ప్రస్తుత ఆదాయంలో ఉద్యోగుల జీతాలు పోను మిగిలిన సొమ్ములో 35 శాతాన్ని ఇటువంటి ఉచితాల మీదనే ఖర్చు చేస్తుంది. ఇక అభివృద్ధికి నిధులెక్కడినుంచి వస్తాయి. ఈ వ్యవహారం లోటుకుదారితీస్తుంది. ప్రజలు అనవసర వ్యయాలకు అలవాటుపడతారు. ధరలు పెరుగుతాయి. దాంతో డిమాండ్ సప్లయి మధ్య దూరం పెరుగుతుంది. ద్రవ్యోల్బణం ఏర్పడి ఆర్థికవ్యవస్థను కుప్పకూలుస్తుంది. ఏ ప్రభుత్వమైనా ప్రస్తుత ఆదాయంలో ఉద్యోగుల జీతాలు పోను మిగిలిన సొమ్ములో 35 శాతాన్ని ఇటువంటి ఉచితాల మీదనే ఖర్చు చేస్తుంది. ఇక అభివృద్ధికి నిధులెక్కడి నుంచి వస్తాయి. ఈ వ్యవహారం లోటుకు దారితీస్తుంది. ప్రజలు అనవసర వ్యయాలకు అలవాటుపడతారు. ధరలు పెరుగుతాయి. దాంతో డిమాండ్, సైప్లె మధ్య దూరం పెరుగుతుంది. ద్రవ్యోల్బణం ఏర్పడి ఆర్థికవ్యవస్థను కుప్ప కూలుస్తుంది. వెనిజులా, శ్రీలంక మన కండ్లముందున్న సాక్ష్యాలు. ఉచితాలు పెరిగితే ఎవరైనా అప్పుల మార్గానికి మళ్లడం తప్ప మరో పరిష్కారం లేదు. ఆ రకంగా ప్రతి రాష్ట్రం ఒక వెనిజులా ఒక శ్రీలంక కావడానికి ఎంతో సమయం పట్టదన్నదీ నిజం. మరి మనమేం కాబోతున్నాం. తెలంగాణలో ఏం జరుగబోతున్నది. వ్యూహాలు, ఎత్తుగడలు సర్వసాధారణం. మంత్రిని బంటు చంపొచ్చు గాక, అంతమాత్రాన గెలిచినట్టు కాదు. రాజును చెక్‌మేట్ చేసినప్పుడే ఆట ముగిసినట్టు. ఇప్పటికైతే స్టేల్‌మేట్ అయినట్టే అనిపిస్తున్నది. ఏ ఎత్తుగడలో ఏం జరిగినా తమకే నష్టమని స్పష్టంగా తెలిసిన అమాయక ప్రజాపావులన్నీ డబ్బాలోంచి బిక్కుబిక్కుమంటూ

# మిగిలేది చివరి గింజే



బుచ్చిబాబు 'చివరికి మిగిలేది..' అన్నట్టుగా, రేవంత్ సర్కార్ వ్యవహరిస్తున్న తీరు మాత్రం మిగిలేది 'చివరి గింజే' అని తేలుస్తున్నది. చివరిగింజ వరకు కొంటాం.. ఆఖరి గింజను కొన్న తర్వాతే అన్నీ ముగిసినట్టు ప్రకటిస్తామని ప్రభుత్వ పెద్దలంతా ఆర్భాటం చేస్తున్నారే గానీ, మార్కెట్‌కు వచ్చిన ధాన్యానికి దిక్కు లేదు. వడ్ల కుప్ప దగ్గర పడిగాపులు కాస్తున్న రైతన్నను పట్టించుకున్న నాథుడే లేడు. అకాల వర్షాలు పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుతో ఆ చివరి గింజే మిగిలుతుందేమో అన్న అనుమానం వస్తున్నది. ఆరుగాలం పడ్డ కష్టమంతా కండ్లముందే కొట్టుకుపోతుంటే., పెండ్లాం పిల్లల గోస వరద రూపంలో కొట్టుకుపోతుంటే ఏడ్వటానికి కన్నీళ్లు లేని దుస్థితి. వడ్లు మడికట్టు దాటి, రోడ్డెక్కితే చాలు కొని తరలించేందుకు అన్నీ సమకూర్చుకున్నామని సర్కార్ పెద్దలు వరి కోతలకు ముందే విపరీతంగా మాటలతో కోటలు కట్టేశారు. అయితే ప్రభుత్వం మాటల్లో ఎంతటి ఆర్భాటం కనిపించిందో, ఆచరణలో మాత్రం అడుగు పడింది లేదు. ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా కుప్పలు తెప్పలుగా, వరదలో కొట్టుకుపోతున్న గింజలే తెలియజేస్తున్నాయి. మార్కెట్‌కో, కొనుగోలు కేంద్రానికో తరలిన ధాన్యం మాయిశ్చర్ రావడం లేదనో, మరేదో సరికాదనో.. కొనేటోళ్లంతా కుప్పను తొక్కుకుంటూ వెళ్తుంటే ఎవరిని ఏమనాలో తోచక, అలమటిస్తున్న కర్షకుడి తీరు దయనీయం. వానకాలం కోతలు, యాసంగి నార్లు పోసేయాళ్ల కాంగ్రెస్ సర్కార్ అన్నదాతకు ధాన్యం కొనుగోలు విషయం, సాగుకు చేయూతనిచ్చే ముచ్చట్లు మస్తు చెప్పింది. ఎంతైనా పండించండి, సన్నాలకు 500 బోనస్ ఇస్తాం.. అని ఆశ పెట్టి మరీ వరి సాగుకు ప్రేరేపించారు. వడ్ల గింజ కూడా తరుగు పోవద్దని, అన్నదాత ఆనందంగా ఇంటికి చేరాలని సీఎం అండ్ టీం పబ్లిసిటీ, సాగుకు యంత్రాంగం కల్పించిన ప్రేరణతో యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా భారీగా నాట్లు పడ్డాయి. దొడ్డు వడ్లు, సన్నాలు కలుపుకొని సుమారు 1.21 కోట్ల టన్నుల దిగుబడి లక్ష్యమని ప్రభుత్వం అంచనాలు కూడా వేసుకున్నది. స్వయంగా సర్కార్ పెద్దలే హామీలిస్తుంటే తమకొచ్చిన ఇబ్బంది ఏమిటని రైతులంతా నాట్లేశారు. భారీగా దిగుబడి సాధించారు. ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తుంటే సౌకర్యాలు కల్పించడంలో మాత్రం ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. వచ్చే దిగుబడిలో ప్రైవేట్ వ్యాపారులు, మిల్లర్లు కలిపి సుమారు 50 లక్షల టన్నుల వరకు కొనుగోలు చేస్తే మిగిలిన ఆ 70 లక్షల టన్నుల వరకు కేంద్రాల ద్వారా సేకరిస్తామని అధికారులూ అంచనాలు కట్టారు. ఏప్రిల్ నెల నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇస్తున్న సర్కార్ ధాన్యమంతా తామే ఉంచుకొని దొడ్డు బియ్యాన్ని మాత్రమే కేంద్రానికి ఇస్తామని భీష్మించుకున్నది. 35 లక్షల టన్నుల బియ్యం అంటే సుమారు 50 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయిస్తామని ఎఫ్‌సీఐ ప్రకటించినా ఆ మిగిలిన 70 లక్షల టన్నుల ధాన్యం కొనే దిక్కులేని దౌర్భాగ్యం. రోజూ కురుస్తున్న వర్షాలకు ఆరబోసిన ధాన్యం వరదపాలవుతుండగా, కంటిమీద కునుకు లేని అన్నదాత కొట్టుకుపోతున్న గింజలను దోసిళ్లతో ఆపుకొనే ప్రయత్నంలో విఫలమైపోతున్నాడు. అటు ప్రకృతి పగ, ఇటు కాంగ్రెస్ సర్కార్ దగా ముందు నిలువునా నీరవుతున్నాడు. లెక్క తప్పితే మొదటికే మోసం అనే మాట మరిచినట్టుగా కనిపిస్తున్నది సర్కార్. రాష్ట్రవ్యాప్తంగా వరి సాగు ఎంత? దిగుబడి రాకడెంతా.? సమకూర్చాల్సిన అవసరాలేంటి., యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలేమిటనేది చూసుకోలేదు. అకాల వర్షాలకు అన్నదాత ఆగం కాకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్లలో ఒక విజన్‌తో ముందుకెళ్లాల్సిన తరుణంలో అలసత్వం వహిస్తున్నది. కొట్టుకుపోగా మిగిలిన చివరి గింజలు కొంటాం అన్న చందంగా వ్యవహరిస్తున్నది.

# ఆపరేషన్ 'సిందూర్'




పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన ముష్కరుల స్థావరాలపై భారత రక్షణ దళాలు అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్రదాడిలో పాకిస్థాన్ గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న శిక్షణా స్థావరాలు బూడిద కుప్పలుగా మారాయి. లక్ష్యాలను ఛేదించడంలో, శత్రు స్థావరాలను నేలమట్టం చేయడంలో మన దళాల పాటవానికి సిందూ ర్ నిలువుటద్దం పడుతున్నది. ఒకటి కాదు, రెండు కాదు ఏక కాలంలో తొమ్మిది స్థావరాలపై ఇండియా గురిపెట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ భూభాగం, ఆక్రమిత కశ్మీర్‌లోని అనేక ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమైనట్టు వార్తలు వెలువడుతున్నాయి. రక్షణ నిబంధనల రీత్యా పూర్తి సమాచారం ఇంకా బయటికి రానప్పటికీ ఉగ్రవాద మూలాలను తెగటార్చే లక్ష్యంతో ఇవి జరిగాయనేది అధికారిక సమాచారం. భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూ భాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలు లక్ష్యంగా భారత్ క్షిపణుల వర్షం కురిపించింది. మొత్తం 24 ప్రకంపనలు సంభవించినట్టు పాక్ అధికారికంగా వెల్లడించింది. అంతేకాకుండా తొలి వార్తల్లో 26 మంది మరణించినట్టు ప్రకటించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు జైషే మహమ్మద్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ స్పందన 'తేలు కుట్టిన దొంగ' తరహాలో ఉన్నది. ఆత్మరక్షణ కోసం స్పందించే హక్కు తనకున్నదని, తగిన సమయంలో దానిని ఉపయోగిస్తామని చెప్పడం మేకపోతు గాంభీర్యం తప్ప మరోటి కాదు. ఈ దాడులను ఒకరకంగా పాకిస్థాన్ తనంతట తానుగా ఆహ్వానించిందని చెప్పవచ్చు. మతోన్మాద ఉగ్రమూకలను పెంచి పోషించి, భారత్‌పై పాక్ మొదలుపెట్టిన పరోక్ష యుద్ధం చివరి ఘట్టానికి చేరుకున్నది. తప్పుచేసిన వారు శిక్ష అనుభవించక తప్పని సమయం వచ్చింది. భారత్ రక్తమోడుతుంటే రాక్షసానందం పొందిన పొరుగు నాయకత్వం పరిహారం చెల్లించుకునే రోజు రానే వచ్చింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషించినందుకు పాక్ అంతర్జాతీయంగానూ ఏకాకి అయింది. పాకిస్థాన్ విజ్ఞప్తి మేరకు రెండు రోజుల కిందట జరిగిన ఐక్యరాజ్య భద్రతా మండలి సమావేశం ఎలాంటి తీర్మానం చేయకుండానే ముగిసిపోవడం దీన్నే సూచిస్తున్నది. పైగా కశ్మీర్ సమస్యను లేవనెత్తేందుకు పాక్ జరిపిన ప్రయత్నాలు పేలవంగా తేలిపోవడమూ పొరుగు దేశ వైఫల్యాన్ని సూచిస్తున్నది. ఉగ్రవాదపు విషపు మొక్కను తన పెరడులో పెంచిపోషించిన పాక్ ప్రపంచం ముందు దోషిగా నిలబడింది. పహల్గాంలో రీతిలో అమాయకులను చంపి న దుర్మార్గులు పాక్‌లోని తమ సూత్రధారులతో ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ జరిపినట్టు రుజువులు దొరికాయని భారత విదేశాంగశాఖ తాజాగా ధృవీకరించింది. భారత్ జరిపిన దాడులకు ఇంతకన్నా బలమైన హేతువు ఏం కావాలి?

# హైబీపీ ఉంటే ఈ లక్షణాలను లైట్ తీసుకోవద్దు గుండెపోటుకు సంకేతం కావచ్చు



అధిక రక్తపోటు ఉన్న రోగులలో గుండెపోటు ప్రమాదం ఇతరుల కంటే ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తపోటు మీ వయస్సు కంటే ఎక్కువగా ఉంటే, గుండెపోటు ఈ ప్రారంభ సంకేతాలను చిన్నవిగా పరిగణించే పొరపాటు చేయకండి.. ఎందుకంటే.. ఇవి ప్రాణాంతకంగా మారవచ్చు.. కావున ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.. పపంచవ్యాప్తంగా వణికిస్తోన్న సైలెంట్ కిల్లర్ డిసీజ్.. హైపర్ టెన్షన్.. అదే హైబీపీ (అధిక రక్తపోటు).. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కోట్లాది మంది ఈ హైపర్‌టెన్షన్ సమస్యతో బాధపడుతున్నారు. తలనొప్పి, ఆకస్మిక తలతిరుగుడు, ఊపిరి ఆడకపోవడం లేదా ఛాతీ నొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నట్లయితే.. మీరు అధిక రక్తపోటు రోగి అయి ఉండవచ్చు. అయితే, ఈ లక్షణం వేరే వ్యాధి వల్ల కూడా రావచ్చు.. కావున వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. దీనితో పాటు, మీరు ఇంట్లోనే బిపి కొలిచే యంత్రంతో మీ బీపీ (రక్తపోటు) ని కూడా తనిఖీ చేసుకోవచ్చు. సిస్టోలిక్ పీడనం 180 కంటే ఎక్కువగా ఉన్నప్పుడు లేదా డయాస్టొలిక్ పీడనం 110 లేదా అంతకంటే ఎక్కువకు చేరుకున్నప్పుడు.. హైబిపి నుండి గుండెపోటు వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల పెద్దల రక్తపోటు 120/80%ఎఎ ఎన్హ% కంటే తక్కువగా ఉండాలి. మీ రక్తపోటు 130/80 %ఎఎ ఎన్హ% అయితే, జాగ్రత్తగా ఉండండి. ముఖ్యంగా ఈ లక్షణాలు కనిపించిన వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

### అధిక రక్తపోటు గుండెకు ఎందుకు ప్రమాదకరం?..

బిపి అనేది శరీరంలోని అన్ని భాగాలను చేరుకోవడానికి రక్తం ఉపయోగించే ఒక రకమైన పీడనానికి సంబంధించినది. అటువంటి పరిస్థితిలో, అధిక రక్తపోటు కారణంగా, గుండెకు తగినంత విశ్రాంతి లభించదు. దీని కారణంగా హృదయ స్పందన పెరగడం ప్రారంభమవుతుంది.. ధమనులు బలహీనపడటం వలన, గుండెపోటు, స్ట్రోక్, గుండె వైఫల్యం వంటి ప్రాణాంతక పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉంది.

### బిపి రోగులలో గుండెపోటు లక్షణాలు ఇవే..

ఛాతీ నొప్పి ఛాతీలో భారం %-% బిగుతుగా ఉండటం: గుండెపోటుకు ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి అత్యంత సాధారణ లక్షణం. సాధారణంగా ఈ నొప్పి ఛాతీ మధ్యలో లేదా ఎడమ వైపున అనుభూతి చెందుతుంది. ఈ నొప్పి ఛాతీలో భారంగా.. బిగుతుగా అనిపించవచ్చు.

### గుండెపోటు నొప్పి ఎక్కడ వస్తుంది?

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం.. మీ చేతులు, మెడ, దవడ, కడుపులో నొప్పి లేదా అసౌకర్యం అనిపిస్తే, అది గుండెపోటుకు హెచ్చరిక సంకేతం కావచ్చు..

### ఈ విషయాలను కూడా గుర్తుంచుకోండి.

ఛాతీ నొప్పి ఉన్నా లేకపోయినా, శ్వాస ఆడకపోవడం అనేది గుండెపై ఒత్తిడికి సంకేతం కావచ్చు. దీనితో పాటు, వికారం, తలతిరుగుతున్న భావన కూడా గుండెపోటు లక్షణాలే.. కావున ఇలాంటి లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలని.. వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు..

సమ్మర్ లో సాక్సుల నుంచి వచ్చే దర్వాసనతో ఇబ్బంది పడుతున్నారా

వేసవిలో అధిక చెమట కారణంగా సాక్స్ నుంచి దుర్వాసన రావడం చాలా మందికి సాధారణ సమస్య. అయితే కొన్ని సరళమైన మార్గాలు పాటిస్తే ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. కాటన్ సాక్స్ వాడడం, టాల్కమ్ పౌడర్ ఉపయోగించడం, సాక్స్‌ను శుభ్రంగా ఉతికి ఆరబెట్టడం వంటివి మంచి పరిష్కారాలు. వేసవిలో అధిక చెమట వల్ల సాక్స్ నుంచి దుర్వాసన రావడం సాధారణం. దీన్ని నివారించేందుకు కాటన్ లేదా ఉన్నితో చేసిన సాక్స్ వాడాలి. ప్రతి సారి వాడిన తర్వాత సాక్స్ బాగా ఉతికి ఆరబెట్టాలి. లావెండర్ లేదా టీ ట్రీ ఆయిల్ జోడించి ఉతికితే మంచి వాసన వస్తుంది. అలాగే పాదాలను శుభ్రంగా ఉంచటం, టాల్కమ్ పౌడర్ వాడటం కూడా ముఖ్యం. వేసవిలో పిల్లలు సెలవుల వల్ల సాక్స్ అవసరం తక్కువగా ఉంటుంది. కానీ ఆఫీస్‌కు వెళ్లే వారు రోజంతా సాక్స్ ధరిస్తారు. ఎక్కువసేపు సాక్స్ వాడటం ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకే అవకాశం దొరికినప్పుడు బూట్లు తీసి కాసేపు విశ్రాంతి తీసుకోవాలి. వేసవిలో తల నుండి కాళ్లవరకు చెమట ఎక్కువగా వస్తుంది. దీని ప్రభావంతో సాక్స్ తడిగా మారి దుర్వాసన వస్తుంది. ఈ పరిస్థితిలో బహిరంగ ప్రదేశాల్లో బూట్లు తీయడం ఇబ్బందిగా అనిపించొచ్చు. సాక్స్ ఉతుకుతుంటే వాటిలో కొన్ని చుక్కల లావెండర్ లేదా టీ ట్రీ ఆయిల్ వేసుకోవచ్చు. వీటి వాసన బాగుంటుంది. యాంటీ బాక్టీరియా లక్షణాలతో పాదాలకు రక్షణ కలుగుతుంది. సాక్స్ కొంటే కాటన్ లేదా ఉన్నితో చేసినవి కొనాలి. ఇవి గాలి ప్రవాహాన్ని అనుమతిస్తాయి. చెమటను పీల్చుకోవడానికి ఉపయోగపడతాయి. వేసవి కాలంలో ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఏ సీజన్ అయినా.. ఒకసారి వాడిన సాక్స్ తిరిగి వాడకూడదు. పాదాలకు ఎక్కువ చెమట పట్టే వారు రోజుకు రెండు జతల సాక్స్ వాడవచ్చు. ఇలా చేస్తే బాక్టీరియా పెరగకుండా ఉంటుంది. ఉతికిన సాక్స్ తడి ఉండకుండా పూర్తిగా ఆరబెట్టాలి. తడి సాక్స్ వల్ల దుర్వాసనతో పాటు చర్మ సమస్యలు వస్తాయి. అందువల్ల వాటిని పూర్తిగా ఆరనిచ్చే వరకు వాడకూడదు. సాక్స్ వేసే ముందు పాదాలను బాగా వాష్ చేసుకొని ఆరనివ్వాలి. ఆపై టాల్కమ్ పౌడర్ వాడాలి. ఇది చెమట తగ్గించడంలో సహాయపడుతుంది. చెమట వాసన నియంత్రించేందుకు పెర్ఫ్యూమ్ వాడొచ్చు. సాక్స్‌పై కొంత పెర్ఫ్యూమ్ స్ప్రే చేస్తే మంచి వాసన వస్తుంది. దుర్వాసన తగ్గుతుంది. ఇలాంటి చిట్కాలను పాటిస్తే వేసవిలో సాక్స్ దుర్వాసనను సులభంగా నియంత్రించవచ్చు.

# నాన్ వెజ్ తినని వారికి అద్భుత వరం ఈ పండు ఏడాదికొక్కసారి తింటే క్యాన్సర్ జన్మలో రాదు



బంగారు రంగులో సువాసనలు వెదజల్లే పనస తొనలను ఎవరు ఇష్టపడరు చెప్పండి.. నిజానికిది సీజనల్ పండు. అందుకే డిమాండ్ కూడా కొంచెం ఎక్కువే. ఇది రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయని, మాంసానికి ప్రత్యామ్నాయంగా తినవచ్చని వైద్యులు సైతం చెబుతున్నారు., పనస పండులో ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంటా ఉంటాయి. అందుకే వీటిని విరివిగా వినియోగిస్తారు. అనేక రకాల ఆహారాలలో కూడా ఉపయోగిస్తుంటారు. దీని వాసన ఆహార రుచిని రెట్టింపు చేస్తుంది. దీన్ని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..

### జాక్‌ఫ్రూట్ ఎందుకు తినాలి?

ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, ఎలక్ట్రోలైట్లు, ఐరన్, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది ఇతర పండ్ల కంటే ఎక్కువ పోషకాలను కలిగి ఉంటుంది. పనస పండులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి డయాబెటిస్ వంటి వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. పనస పండు పోషకాలతో పాటు పొటాషియం, ఫైబర్‌ను అధికంగా కలిగి ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడుతుంది. పనస పండులో ఫైబర్, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దాని విత్తనాలలోని ఈ సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. పనస పండులో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. పనసకాయను మితంగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. పనస పండు అధిక రక్తపోటును నియంత్రించడమే కాకుండా, గుండె సంబంధిత ఇతర ఆరోగ్య సమస్యలను కూడా నివారిస్తుంది. ఈ పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పనస పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, అజీర్ణం, మలబద్ధకం సమస్యలను క్రమంగా తొలగిస్తుంది. ఈ పండులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలో కనిపించే ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తాయి. అంతేకాకుండా శరీరంలో క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించడంలోనూ సహాయపడతాయి.

**గమనిక**: ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# లైట్ తీసుకున్నారో ప్రాణాలే పోతాయ్ 5 ప్రమాదకరమైన కాలేయ వ్యాధులు ఇవే



కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. జీర్ణక్రియ, నిర్విషీకరణ, జీవక్రియలో ప్రధానమైన కాలేయం అనారోగ్యానికి గురైనప్పుడు లేదా దెబ్బతిన్నప్పుడు, ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమవుతుంది.. అనేక కొత్త వ్యాధులు అభివృద్ధి చెందడం ప్రారంభమవుతుంది.. ఇది జీవితానికి ముప్పు కలిగిస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కూడా కావొచ్చు.. మనం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే, మనం కాలేయ ఆరోగ్యాన్ని అన్ని విధాలుగా జాగ్రత్తగా చూసుకోవాలి. అయితే.. ప్రమాదకరమైన 5 కాలేయ వ్యాధులు ఏమిటి..? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి..

### అత్యంత ప్రమాదకరమైన కాలేయ (లివర్) వ్యాధులు ఇవే..

**లివర్ సిర్రోసిస్:**

సిర్రోసిస్ అంటే కాలేయ కణజాలంపై విస్తృతమైన మచ్చలు ఏర్పడటం.. దీర్ఘకాలిక మద్యపానం లేదా హెపటైటిస్ వంటి పరిస్థితుల వల్ల కలిగే దీర్ఘకాలిక నష్టం దీనికి కారణం.. ఆరోగ్యకరమైన కణాల స్థానంలో మచ్చ కణజాలం రావడంతో, కాలేయ పనితీరు తగ్గుతుంది.. దీని వలన అలసట, వాపు, కామెర్లు.. అంతర్గత రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దాని అధునాతన దశలలో.. సిర్రోసిస్ కాలేయ వైఫల్యం లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది.

**హెపటైటిస్ బి, సి:**

హెపటైటిస్ బి, సి ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు కాలేయం వాపునకు కారణమవుతాయి.. వెంటనే చికిత్స చేయకపోతే దీర్ఘకాలిక రూపంలోకి వెళ్ళవచ్చు. దీర్ఘకాలిక హెపటైటిస్ బి లేదా సి కాలేయాన్ని సంవత్సరాల తరబడి నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది.. ఇది సిరోసిస్ లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఈ రెండు వైరస్‌లు తల్లి నుండి బిడ్డకు సోకిన రక్తం ద్వారా, అసురక్షిత లైంగిక సంబంధం ద్వారా లేదా ప్రసవ సమయంలో వ్యాపిస్తాయి.

**నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ :**

నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. క్లుప్తంగా చెప్పాలంటే ఆల్కహాల్ తీసుకోకుండా కాలేయంలో అదనపు కొవ్వు పేరుకుపోయినప్పుడు సంభవిస్తుంది. దీనికి కారణాలు ఊబకాయం, మధుమేహం, సరైన ఆహారం లేకపోవడం. నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్ (%చీూూా౨%) అని పిలువబడే దాని తీవ్రమైన రూపంలో.. ఇది సిరోసిస్, కాలేయ వైఫల్యానికి దారితీస్తుంది.

**లివర్ క్యాన్సర్:**

ఈ వ్యాధిని హెపాటోసెల్యులర్ కార్సినోమా అని కూడా అంటారు. హెపటైటిస్ లేదా సిర్రోసిస్ వంటి దీర్ఘకాలిక కాలేయ వ్యాధి ఉన్నవారిలో ఇది తరచుగా అభివృద్ధి చెందుతుంది. కాలేయ క్యాన్సర్ దూకుడుగా ఉంటుంది.. ఆలస్యంగా నిర్ధారణ అయితే, ఆ వ్యక్తి జీవించడం కష్టమవుతుంది. దీని లక్షణాలలో కడుపు నొప్పి, బరువు తగ్గడం, కామెర్లు ఉండవచ్చు.

**తీవ్రమైన కాలేయ వైఫల్యం:**

తీవ్రమైన కాలేయ వైఫల్యం.. ఈ పరిస్థితి చాలా అరుదు.. కానీ ఇది ఎవరికైనా జరిగితే, పరిస్థితి తీవ్రంగా మారుతుంది. దీని ఫలితంగా కాలేయ పనితీరు వేగంగా కోల్పోతుంది. ఇది తరచుగా కొన్ని రోజుల్లోనే కనిపిస్తుంది. ఇది మందుల అధిక మోతాదు (పారాసెటమాల్ వంటివి), వైరల్ ఇన్ఫెక్షన్లు లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధుల వల్ల కావచ్చు. మీరు మీ ప్రాణాలను కాపాడుకోవాలనుకుంటే, వెంటనే చికిత్స చేయించుకోవాలి. కాలేయానికి సంబంధించి మీరు ఏదైనా సమస్యతో బాధపడుతుంటే.. వెంటనే వైద్యులను సంప్రదించాలి.. వారు పరీక్షలను సిఫారసు చేసి.. దానికి తగినట్లు వైద్యం అందిస్తారు.

# నాలుగే నాలుగు వారాలు టీకి దూరంగా ఉండి చూడండి శరీరంలో జరిగే మార్పులు ఊహించలేరు



వీటికి దూరంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు హాయిగా నిద్రపోవచ్చని, అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారు ఎక్కువగా నిద్రపోయినట్లు, అలాగే తొందరగా పడుకున్నట్లు పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. అంతేకాదు.. మనదేశంలో దాదాపు ప్రతి ఒక్కరూ చాయ్ ప్రియులే అని చెప్పాలి. ఎందుకంటే..దాదాపు అందరూ పొద్దున నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు టీ లాగించేస్తూనే ఉంటారు. ఉదయం నిద్రలేవగానే కప్పు కాఫీ, లేదా టీ కడుపులో పడకపోతే, బండికి ముందుకు సాగని పరిస్థితి చాలా మందికి ఉంటుంది. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి.. బద్ధకాన్ని వదిలించుకోవడానికి చాలా మంది టీ తాగుతుంటారు. తలనొప్పిని తగ్గించుకోవడానికి కూడా చాలా మంది చాయ్ తాగుతుంటారు. ఏ ఇద్దరు స్నేహితులు కలిసినా కూడా ముందుగా కలిసేది టీ తోనే..అలాంటి టీ తో లాభాలు సరే.. నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక నెల రోజుల పాటు కాఫీ, టీలను పూర్తిగా తాగడం మానేయడం వల్ల మన శరీరంలో ఊహించని మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం నెలరోజులు టీ తాగకపోతే నిద్ర నాణ్యత పెరుగుతుంది. టీ, కాఫీ అలవాటు మానేసిన వారిలో ముఖ్యంగా ఒక నెల రోజుల పాటు టీ, కాఫీలను తాగడం మానేస్తే నిద్రలేమి సమస్య ఉన్నవారికి మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. . వీటికి దూరంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు హాయిగా నిద్రపోవచ్చని, అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారు ఎక్కువగా నిద్రపోయినట్లు, అలాగే తొందరగా పడుకున్నట్లు పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. అంతేకాదు.. ఒక నెల రోజుల పాటు కాఫీ, టీలను తాగకపోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని చెప్పారు. నెల పాటు టీ తీసుకోకపోవడం ద్వారా రక్తపోటు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, షుగర్ లెవల్స్ కూడా అదుపులో ఉంటాయని చెప్పారు. టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారిలో గతంకంటే చురుకుగా, హైడ్రేటెడ్‌గా ఉంటారు. టీ అధికంగా తీసుకోవడం వల్ల గ్యాస్, అజీర్ణం సమస్యలు వెంటాడుతున్నాయి. నెల పాటు టీ తాగకపోతే దంతాల పసుపు సమస్య ఉండదు

# రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది నిపుణులు ఏం చెబుతున్నారంటే



కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..! నిపుణులు ఏం చెబుతున్నారంటే. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా

### రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..! నిపుణులు ఏం చెబుతున్నారంటే..

వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com